www.andhrajyothy.com viziayanagaram


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

విజయనగరం

16

మంగళవారం 1 ఆగస్టు 2017





రద్దీగా విజయనగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

'ఆఖరు' రద్దీ

● కిటకిటలాడిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

● పాత రేట్లతో రిజిస్ట్రేషన్లకు సోమవారంతో గడువు పూర్తి

భూముల ధరలు ఆగస్టు ఒకటి నుంచి పెరగనుండడంతో పాత రేట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సోమవారం భూముల క్రయవిక్రయదారులు ఎగబడ్డారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. ప్రతి కార్యాలయంలోనూ వందలాదిగా జనం కనిపించారు. రాత్రి 10గంటల వరకు రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారు వేచి ఉండటం కన్పించింది. అర్ధరాత్రి 12వరకు జరిగే రిజిస్ట్రేషన్లన్నీ జూలై 31 గానే పరిగణించే అవకాశం ఉండడంతో ఆ సమయం వరకు జనం నిరీక్షించారు. సిబ్బంది కూడా విధులు నిర్వహించారు.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

14లో

అమ్మ ఆస్పత్రిలో.. బిడ్డ మరుభూమిలో!

● బిడ్డకు కిడ్నీ దానమిచ్చిన తల్లి ● కన్నుమూసిన కుమారుడు... ● కడసారి చూపులకు నోచుకోని మాతృమూర్తి

నవమాసాలు మోసి...మగబిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి...కుమారుని చూసి మురిసిపోయింది. పుట్టు మూగ...చెవిటి వాడైన చిన్నారి దుస్థితికి తల్లడిల్లకుండా... అతనిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి...అక్షర జ్ఞానాన్ని అందించింది. వైకల్యాన్ని అధిగమించి.. తన కాళ్లపై తాను నిలబడేలా తీర్చిదిద్దింది. జీవితంలో ఎదురయ్యే ప్రతి పరీక్షలోనూ తల్లీబిడ్డలు విజయం సాధిస్తుంటే..విధికి కన్నుకుట్టిందేమో. ఈసారి మరింత కఠిన పరీక్ష పెట్టింది. చెట్టంత ఎదిగిన కుమారుని కిడ్నీలు పాడయ్యాయని తెలిసి ఆ తల్లి తల్లడిల్లిపోయింది...తాను ఉండగా బిడ్డకు ఏమీ కాకూడదనే తపనతో తన కిడ్నీని దానం చేసి బిడ్డను బతికించుకోవాలని ఆరాట పడింది. అనుకున్నట్టే ఓ కిడ్నీని బిడ్డకు ఇచ్చింది. కానీ ఆ తల్లి శ్రమ ఫలించలేదు. ఈసారి విధే గెలిచింది. అధిక రక్తస్రావమై ఆ బిడ్డ కన్నుమూశాడు. ఈ విషయం తెలియని ఆ మాతృమూర్తి...తన బిడ్డ బతికే ఉన్నాడనే ఆనందంతో...బాధను పంటి బిగువున భరిస్తోంది. బాబు తన కళ్ల ముందే తిరుగుతుంటే చూడాలని తపిస్తోంది. కొడుకు ఇక లేడని... ఆమె కలలు నిజం కావనే విషయాన్ని ఎలా చెప్పాలో తెలియక... కడసారి చూపులకు సైతం నోచుకోని ఆమె దుస్థితిని తలచుకొని భర్త, కుటుంబ సభ్యులు పడుతున్న ఆవేదన ప్రతి ఒక్కరినీ కంట తడి పెట్టిస్తోంది. ఇదీ ఎస్.కోట మండలం ఉసిరి గ్రామానికి చెందిన కుప్పిలి సాయిశ్రీహర్ష తల్లి శ్రీలక్ష్మి గుండెకోత.

(ఎస్.కోట రూరల్)

3లో



మృతిచెందిన శ్రీహర్ష



విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న తల్లి శ్రీలక్ష్మి



సర్వే చేస్తున్న బృందం(ఫైల్)

లెక్కల చిక్కులు

● 32,049 మంది పిల్లల వివరాలకు వెదుకులాట

● బడి బయట ఉన్నట్లు ప్రజాసాధికారత సర్వేలో వెల్లడి

● నిర్ధారణ కోసం ఆరా తీస్తున్న సీఆర్‌పీలు

● ఈ నెల 5లోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశం

(కలెక్టరేట్)

జిల్లాలో 32,049 మంది పిల్లలు ఏం చేస్తున్నట్టు ? చదువుతున్నారా? లేదా ? అనేది అధికారులకు తెలియకపోవడం ఇప్పుడు అందరి మనసులనూ తొలుస్తున్న ప్రశ్న. వారంతా బడి బయట ఉన్నట్లు ప్రజాసాధికారత సర్వేలో వెల్లడైంది. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి.. ఒక్క పిల్లాడు కూడా బడి బయట ఉండటానికి వీలు లేదని చెప్పే ఎస్ఎస్ఏ అధికారులు స్మార్ట్ సర్వే వివరాలతో షాక్ తిన్నారు. బడి బయట ఉన్న వారి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఇంటింటా తిరుగుతూ ఏ విద్యార్థి ఎక్కడ చదువుతున్నాడు? - మిగతా 14లో



ప్రత్యామ్నాయం చూడండి

అవసరాన్ని బట్టి ఖరీఫ్ ప్రణాళికలో మార్పులు

వ్యవసాయాధికారులకు కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశాలు

14లో



2లో

వరద లెక్క.. ఇక పక్కా

నాగావళి వరద ప్రవాహం లెక్కింపునకు గేజ్‌స్టేషన్

ఆశలు ఆవిరై..!

అగ్రిగోల్డ్ బాధితుడు మృతి

తురకనాయుడువలసలో విషాదం

(జియ్యమ్మవలస)

అందికొచ్చిన పిల్లలకు ఆసరాగా ఉంటుందని అగ్రిగోల్డ్‌లో రూ. 10 లక్షలు డిపాజిట్ చేశాడు. ఈలోగా ఆ కంపెనీ ప్రతి నిధులు కోట్ల రూపాయలతో ముఖం చాటేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకోవడంతో తన డబ్బులకు ఢోకా లేదని అనుకున్నాడు. కానీ డబ్బు వస్తుందనే ధీమా నానాటికీ చెదిరి దిగులు చెందుతూ మానసికంగా కుంగిపోయాడు. చివరకు అదే బాధతో సోమవారం మృతిచెందాడు. జియ్యమ్మవలస మండలం తురకనాయుడువలస గ్రామానికి చెందిన కోరాడ ఈశ్వరరావు(43) విషాదాంతమిదీ..



మృతిచెందిన ఈశ్వరరావు(ఫైల్)

తురకనాయుడువలస గ్రామంలో కోరాడ ఈశ్వరరావు (43), భార్య శ్రీదేవి, కుమార్తెలు - మిగతా 14లో



వరద లెక్క.. ఇక పక్కా!

నాగావళి వరద ప్రవాహం లెక్కింపునకు గేజ్‌స్టేషన్

రాయగడలో ఏర్పాటుకు తోటపల్లి అధికారుల ప్రతిపాదన

సీడబ్ల్యూసీకి లేఖ రాసిన ఎస్‌ఈ తిరుమలరావు

(విజయనగరం, ఆంధ్రజ్యోతి)

ఒడిశా రాష్ట్రంలో పుట్టి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మీదుగా మొత్తం 261 కిలోమీటర్లు ప్రవహించే నాగావళి నది ఎప్పుడు ఏ రూపం సంతరించు కుంటుందో ఎవరికీ అర్థం కాదు. ఒడిశా కలహండి జిల్లాలో పుట్టి రాయగడ మీదుగా విజయనగరం జిల్లాలోకి ప్రవహించే ఈ నది ఏటా వర్షాకాలంలో ఉగ్రరూ పం ధరిస్తుంది. రాష్ట్రంలో వర్షాలు లేని సమయంలో నూ ఒడిశాలో తరచుగా వరదలు, తుఫాన్లకు ఎగువ నుంచి నాగావళికి వరదనీరు భారీగా ప్రవహిస్తుంటుంది. విజయనగరం జిల్లాలోకి ప్రవేశించేసరికే నది భారీ వరద ప్రవాహంతో భీకరంగా మారుతుంది. ఇంత వరద నీరుపారే నదిలో అసలు ఎన్ని క్యూసెక్కుల ప్రవాహం దిగువకు వచ్చిపడుతుందో తెలుసుకునే శాస్త్రీయ విధానం ఇంతవరకు లేదు. నాగావళికి వరద ప్రవాహం వస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు తల్లడిల్లిపోతుంటాయి. ఎక్కడ ఇళ్లు, పొలాలు ముంపునకు గురవుతాయో తెలియని పరిస్థితి. ఏటా తోటపల్లి ప్రాజెక్టు వద్ద పరిస్థితి మరింత ప్రమాద కరంగా మారుతోంది. అసలు ఎంత వరద నీరు ప్రాజెక్టులోకి వస్తుందో తెలియక దిగువకు నీరు విడిచిపెట్టాలా?లేదా? అనే సందేహం వెన్నాడు తుంది. ఈ క్రమంలో అనేకసార్లు లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు రాగా... కొన్నిసార్లు వరదను అంచనా వేయక ప్రాజెక్టుకే ముప్పు వాటిల్లే పరిస్థితి. సరిగ్గా ఈనెల 16న అదే జరిగింది. ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు నదిలో ఆ రోజు రాత్రి 8 గంటల సమయంలో ఒక్కసారిగా 1.30 లక్షల క్యుసెక్కుల ఇన్‌ఫ్లో పెరిగింది. ఇది తోటపల్లి ప్రాజెక్టు వద్దకు వచ్చేవరకు ఎంతనేది తెలియలేదు. దీంతో అప్పటికప్పుడు రిజర్వాయరులో ఇన్‌ఫ్లో ఎంతైతే వచ్చిందో అదే స్థాయిలో దిగువకు వదిలే శారు. అదృష్టంకొద్దీ ఆరోజు సాయంత్రం రాయగడ సమీపంలోని కూనేరు వద్దకు పార్వతీపురం ఆర్డీవో వెళ్లడంతో స్థానికుల ద్వారా ఫ్లాష్‌ఫ్లడ్ నదిలోకి వస్తుందని తెలుసుకున్నారు. దీంతో తక్షణ సమాచారం తోటపల్లి అధికారులకు చెప్పడంతో చాలావరకు అప్రమత్తమై ప్రాజెక్టు నీటిని దిగువకు వదిలేశారు. ఆ సమాచారం గనుక ఆరోజు ఆర్డీవో నుంచి రాకపోయి ఉంటే తోటపల్లికి వచ్చే వరద లక్షల క్యూసెక్కుల్లో ఉంటుందని ఊహించక ప్రాజెక్టులో ఉన్న పాత నీరు కిందకు విడిచి పెట్టకుండా వదిలేసేవారు. అదే జరిగితే ఏకంగా ప్రాజెక్టు గట్లపై నుంచి వరద నీరు ప్రవ హించడమే కాకుండా వియజనగరం జిల్లాలో 20 గ్రామాలు, వేలాది ఎకరాలు నీట మునిగేవి. ఈ నేపథ్యంలో నాగావళి నది వరద ప్రవాహాన్ని లెక్కించే గేజ్‌స్టేషన్ లేకపోవడం వల్ల ఎంతటి పెనుముప్పు పొంచి ఉందో తోటపల్లి అధికారులు అర్థం చేసుకున్నారు.

రాయగడలో కొత్త గేజ్ స్టేషన్‌కు ప్రతిపాదన

నాగావళిపై వరద ప్రవాహం పసిగట్టే గేజ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తోటపల్లి ప్రాజెక్టు ఎస్‌ఈ రాష్ట్ర ప్రభుత్వంతో ఇటీవల మాట్లాడారు. దీనికి రూ.10లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సీడబ్ల్యూసీకి లేఖ రాయాల ని తోటపల్లి అధికారులు నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమను ఇటీవల కోరారు. మంత్రి ఆదేశాల తో గురువారం రాత్రి ఎస్‌ఈ డోల తిరుమలరావు సీడబ్ల్యూసీకి లేఖ రాశారు.

నాగావళి నదిపై గేజ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఇప్పటికే వంశధారపై రెండు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ లేఖను మంత్రి ఉమాకు కూడా పంపించారు. నదులపై ప్రతి 50 కిలోమీటర్లకు ఒక గేజ్‌స్టేషన్ ఉండాలనే నిబంధనల ప్రకారం రాష్ట్రం కోసం కొత్త స్టేషన్ రాయగడలో ఏర్పాటు చేయాలని లేఖలో ప్రతిపాదించారు. అక్క డ నదిపై ఉన్న రైల్వే బ్రిడ్జిని ఆనుకుని నిర్మించాలని సూచించారు. రాయగడలో వరద ప్రవాహం ఎంత అనేది గేజ్ స్టేషన్ ద్వారా తెలిస్తే ఈలోపు తోటపల్లి ప్రాజెక్టులో నీరు ఎంత ఉంచాలి? ఎంత విడిచి పెట్టాలి? అనేది సులువుగా అర్థం చేసుకోవచ్చు. తద్వారా వరద ముప్పును అధిగమించవచ్చు.

● వచ్చే ఏడాది వేసవిలోనే...

గేజ్ స్టేషన్ కొత్తగా ఏర్పాటు చేయాలంటే కనీసం రూ.5 లక్షలు ఖర్చవుతుంది. నిర్వహణ, ఇతర అవస రాలకు మొత్తం రూ.10లక్షల వరకు వెచ్చించాలి. వర్షాకాలంలో ఇక్కడ వరద అంచనాకు నిరంతర పర్యవేక్షణకు ఒక గది, గేజ్ పోస్టు, డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేయాలి. అటు సాంకేతికంగా, ఇటు సంప్ర దాయపద్ధతిలోనూ ఈ లెక్క ఉండాలి. నది పక్కన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి ఈ స్టేషన్ నడిపిం చాలి. వరద ప్రవాహం లెక్కల నమోదుకు ప్రత్యే కంగా గేజ్ రీడర్ సిబ్బందిని నియమించాలి. ఒకవేళ సోలార్ ప్యానల్స్ పనిచేయకపోయినా సంప్ర దాయ పద్ధతిలో ఏర్పాటుచేసే వరద ప్రవాహం లెక్కింపు మీటర్ ద్వారా కూడా సమాచారం తెలుసుకోవచ్చు. ఈ గేజ్‌స్టేషన్ ఏర్పాటుకు మనవైపు నుంచి ఎంత ఒత్తిడి చేసినా వచ్చే ఏడాది వేసవిలోనే ఇది నెరవేరే అవకాశం కనిపిస్తోంది. రాయగడలో నాగావళిపై ఈ స్టేషన్ ఏర్పాటు చేయాలంటే ముందు నదిలో నీరు ఎండిపోవాలి. అప్పుడు మాత్రమే గేజ్ పోస్టులు, రీడింగ్ కొలతలు వేయడానికి వీలవుతుంది.

గాజులరేగలో ఈఎస్ఐ ఆసుపత్రి

● 100 పడకలతో ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం

● ఐదెకరాల స్థలం కేటాయింపు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

విజయనగరం మున్సిపాలిటీ పరిధిలోని గాజులరేగలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సోమవారం జీవో విడుదల చేసింది. స్థానికంగా ఈఎస్ఐ ఆసుపత్రి లేని కారణంగా కార్మికులు విశాఖ జిల్లాకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు. దాని నుంచి విముక్తి కలిగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు గాజులరేగ ప్రాంతంలో ఐదెకరాల స్థలం కేటాయించింది. ఎకరాపై రూ.35 లక్షలు చొప్పున ఆ శాఖ ప్రభుత్వానికి లీజు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం 100 పడ కల ఆసుపత్రి కావటంతో భారీ వ్యయంతో నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. పూర్త యితే జిల్లాలోని వేలాది మంది కార్మికులకు వైద్యం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తూ జీవో విడుదల చేయటంతో స్థల సమస్య పరిష్కరమైనట్లే. ఇక భవన నిర్మాణాలు, ప్రహరీ వంటి పనుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది.





క్వినోవా సాగు.. లాభాలు బాగు..

సాగుకు అనుకూలంగా కురుపాం మండలం



ఏపుగా పెరిగిన క్వినోవా పంట (ఫైల్)

(కురుపాం రూరల్)

ఎన్నో పోషక విలువలు కలిగిన క్వినోవా బియ్యానికి ఉన్నత వర్గాల వారు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు. ప్రాసెస్ చేసిన ఈ బియ్యం కిలో రూ.600లు చొప్పున మార్కెట్లో లభ్యమవుతు న్నాయి. వరి, గోధుమ పంటలకు ప్రత్యామ్నా యంగా క్వినోవా బియ్యం వినియోగిస్తున్నారు. తక్కువ కార్బో హైడ్రేట్లు, ఎక్కువ ప్రోటీన్లు ఉన్న కారణంగా లావు పెరగ కుండా, గుండె జబ్బులు రాకుండా ఇది నిరోధిస్తుంది. ఈ కారణంగా వీటికి గిరాకీ ఎక్కువ. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లాలోని అరకు, పాడేరు, రంపచోడవరం ప్రాంతాల్లో వీటిని సాగు చేస్తున్నారు. 90 రోజుల్లోనే రైతులకు ప్రోత్సాహకర మైన ఆదాయం లభిస్తుంది. అయితే ఈ క్వినోవా సాగు ఏ వాతావరణానికి సరిపడుతుందోనన్న ప్రయోగాలు చురుగ్గా సాగుతున్నాయి. గత ఏడాది కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల్లోని ఐదు గిరిజన గ్రామాల్లోని 82 మంది రైతులు ఒక్కో రైతు 10 సెంట్లు చొప్పున ప్రయో గాత్మకంగా సాగు చేపట్టారు. బొబ్బిలికి చెందిన కొసర్లపూడి శ్రీనివాసరావు అనే శాస్త్రవేత్త అమెరికాలో స్థిరపడి క్వినోవాపై పరిశోధనలు చేశారు. పార్వతీపురం పార్లమెంటు మాజీ సభ్యుడు వైరిచర్ల ప్రదీప్‌కుమార్‌దేవ్ కుమారుడు వీరేష్ చంద్రదేవ్ (బాబా) స్థానిక ప్రాంతంలోని సాగును ప్రోత్సహిం చారు. రైతులకు ఉచితంగా విత్తనాలు, సాగు ఖర్చులు ఇచ్చారు. ప్రముఖ సామాజిక కార్యకర్త క్రొవ్విడి సన్యాశిరాజు రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలిచ్చారు. పంట చేతికి వచ్చే సమయంలో హుద్‌హుద్ తుఫాన్ రావడంతో పక్వానికి వచ్చిన పంట చేతికందకుండా పోయింది. దీంతో రైతులు మళ్లీ సాగు వైపు దృష్టి మరల్చ లేదు. అయి తే విశాఖపట్నంలోని వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి మంచి దిగుబడులు వస్తుండటం, రైతులకు మూడు నెలల్లోనే ఆదాయం చేతికి రావడంతో ఆ ప్రాంతంలో మళ్ళీ సాగుకు రైతులు సమాయత్తమ వుతున్నారు. స్థానిక రైతులకు క్వినోవా సాగుపై పూర్తిస్థాయి పట్టు ఉండటంతో మళ్లీ కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల్లో సాగును పునః ప్రారంభించాలంటూ రైతులు కోరుతున్నారు. ఈ పంట మళ్లీ సాగులోకి వస్తే రైతులకు లక్షలాది రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

ఎంతో ఆదాయం వస్తుంది



నారు మడి తయారీ, ఉడుపు, బోదెలు వేయడం, కలుపు తీయడం వంటి యాజమాన్య పద్ధతులలో పూర్తి సేం ద్రీయ ఎరువుతో క్వినోవా సాగు చేశా ను. చేను మంచి ఏపుగా, గుత్తులు బాగా కాసింది. ప్రకృతి వైపరీత్యం కారణంగా పంట ను కోల్పోయాం. సాగులో అనుభవం ఉంది. మళ్లీ సాగును ప్రోత్సహిస్తే దూసుకుపోతాం.

ఆరిక ఆనంద్, బట్టిగూడ, క్వినోవా సాగు చేసిన రైతు

మళ్లీ సాగు చేపట్టమంటున్నారు..



హుద్‌హుద్ తుఫాన్ వల్ల అప్పట్లో సాగుకు అంతరాయం ఏర్పడింది. మళ్లీ కొన్ని కారణా ల వల్ల సాగును చేపట్ట లేక పోయాం. ప్రస్తుతం చాలా మంది రైతులు సాగుకు సిద్ధపడుతున్నారు. పునః ప్రారంభానికి ప్రయత్నిస్తున్నాం.

క్రొవ్విడి సన్యాశిరాజు, సామాజిక కార్యకర్త, కురుపాం

వేతన సవరణకు అనుమతించండి

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగ ఫోరం కన్వీనర్ వెంకటరావు



రింగురోడ్డు :బీఎస్ఎన్ఎల్ ను ఆర్థిక స్థోమ త నిబంధన నుంచి మినహాయించి, లాభాలు వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ లతో సమానంగా పదిహేను శాతం ఫిట్‌మెంట్‌ను, బెనిఫిట్స్‌ను ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి వేతన సవరణ చేయాలి. బీఎస్ఎన్‌లకు వ్యూహాత్మక, సామాజిక ఆర్థికపరమైన ప్రాధాన్యం ఉన్నందున 14వ ఫైనాన్స్ కమీషన్ బీఎస్ఎన్ఎల్‌ను ప్రాధాన్యం గల ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తిం చింది. ఈ నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్‌ను కోలుకునేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇందులో భాగంగానే ఉద్యోగుల కు వేతన సవ రణ చేయాలి. కాని వేతన సవరణ చేయకుండా ఉద్యోగులకు నీరసం వచ్చేలా చేసి సంస్థను మరింత దెబ్బ తీయాల ని ప్రభుత్వం ప్రయ త్నిస్తోంది. ఇదే సందర్భంలో నష్టాల్లో ఉన్న ప్రైవేటు టెలికాం కంపెనీలను ఉద్ధరించడానికి రాయితీలు ఇచ్చే పనికి పూనేకుంటున్న ప్ర భుత్వం తక్షణం ఆ ప్రయత్నం మానుకోవాలి. బీఎస్ఎన్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు 15 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్స్‌తో ఉద్యోగుల వేత న సవరణకు తక్షణమే అనుమతించాలి.



చంపావతి నదిలో పడి వ్యక్తి మృతి


నదినుంచి వెలికితీసిన షేక్ ఇషాక్ మృతదేహం

గజపతినగరం రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న గృహ సముదాయంలో నివాసం ఉంటున్న షేక్ ఇషాక్ (50) చంపావతి నదిలో పడి మృతి చెందాడు. మృతుడు ఇషాక్ భార్యతో కలిసి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట తోపుడు బండితో కూరగాయల వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. అయితే, ఆదివారం రాత్రి ఇంటినుంచి బయటకు వెళ్లిన ఇషాక్ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి తమ బంధువుల ఇళ్లు, పట్టణంలో పలుచోట్ల వెతికినా ఫలితం కానరాలేదు. సోమవారం ఉదయం చంపావతి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లుగా స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వెళ్లి మృత దేహన్ని బయటకు తీశారు.మృతుడు షేక్ ఇషాక్‌గా కుటుంబ సభ్యులు గుర్తించారు. ఎస్ఐ పి.వరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

జామి/ విజయనగరం క్రైం: జామిమండలం భీమసింగి రైల్వే గేటు సమీపంలో సోమవారం ఉదయం రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతదేహాన్ని గుర్తించి గ్యాంగ్‌మేన్లు గుర్తించి సమాచారమందించారు. జీఆర్‌పీఎఫ్ హెచ్‌సీ రమేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 35 ఏళ్లు ఉంటాయి. వంగపండు రంగు చొక్కా. నీలం జీన్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. ఉదయం ఏదైనా పాసింజర్ రైలునుంచి జారిపడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.మృతదేహన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంనకు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9490617089 సమాచారం అందించాలని కోరారు.

అమ్మ ఆసుపత్రిలో..బిడ్డ మరుభూమిలో!

● బిడ్డకు కిడ్నీ దానమిచ్చిన తల్లి ● కన్నుమూసిన కుమారుడు... ● కడసారి చూపులకు నోచుకోని మాతృమూర్తి



మృతుని ఇంటి వద్ద టీడీపీ నేతలు, తల్లిదండ్రులతో కుమారుడు (ఫైల్)
(ఇన్‌సెట్లో) మృతుడు శ్రీహర్ష

శృంగవరపుకోట రూరల్: ఎదిగివచ్చిన కొడుకు కిడ్నీ వ్యాధితో చావుబతుకుల మధ్య ఉన్నాడు. రక్షించుకునేందుకు ఆ మాతృమూర్తి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కిడ్నీ దానం చేసింది. కానీ, ఆపరేషన్ వికటించి ఆ కుమారుడు మృతి చెందాడు. తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని మిగిల్చాడు. ఆ యువకుడు కన్నవారి రుణం తీర్చుకోకుండానే వెళ్లిపోవడంతో కుటుంబం, బంధువులు శోక సముద్రంలో మునిగిపోయారు ఈ ఉదంతం మండలంలోని ఉసిరి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలివి.. ఉసిరి గ్రామానికి చెందిన కుప్పిలి రవిప్రకాష్, శ్రీలక్ష్మి దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరిలో కుమారుడు శ్రీ సాయి హర్ష (22) పుట్టుకతోనే మూగ, చెవిటితనంతో బాధపడుతున్నాడు. అయినా, ఎంతో అల్లారుముద్దుగా పెంచిపెద్దచేశారు. శ్రీహర్ష కూడా వారినమ్మకాన్ని వమ్ముచేయకుండా తనకున్న లోపాలను అధిగమించి ఇంటర్, ఐటీఐ పూర్తిచేశాడు. చిన్నతనంనుంచి తనకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసిన శ్రీహర్ష తన కాళ్లపై తాను నిలబడేందుకు హైదరాబాద్ వెళ్లి చిన్న ఉద్యోగం సంపాదించాడు.

అక్కడ ఇక్కడ మూడునెలలు ఉద్యోగం చేశాక జ్వరం వచ్చింది. మందులు వాడినా తగ్గలేదు. దీంతో ఇంటికి వచ్చేశాడు. ఇదే సమయంలో కుమారుడిని కుటుంబ సభ్యులు విశాఖలోని ఓ ఆసుపత్రిలో చూపించగా కిడ్నీలు పాడైపోయాయన్న నిజాన్ని చెప్పారు. తండ్రి రవిప్రకాష్ సిమెంట్ దుకాణంలో గుమస్తా పని. అయినా తన స్థోమతకు మించి అందివచ్చిన వరకు అప్పులు చేశాడు. కుమార్తె పెళ్లికి దాచిన రూపాయి రూపాయి మొత్తం రూ. 6 లక్షల వరకు కుమారుడు వైద్యానికి ఖర్చుచేశారు. ఏడాదిగా కిడ్నీ వ్యాధితో తమ గారాలపట్టి తల్లడిల్లుతుంటే తల్లి శ్రీలక్ష్మి కుమిలిపోయేది. ఇంతలో విశాఖలోని కేజీహెచ్ వైద్యులు శ్రీహర్షకు కిడ్నీ దానం చేస్తే బతికే అవకాశ ముందని చెప్పారు. వెంటనే తల్లి ఇందుకు సిద్ధపడింది. నాలుగు రోజుల కిందట కేజీహెచ్‌లో తన కిడ్నీని కుమారుడు శ్రీహర్షకు వైద్యులు అమర్చారు. అయితే, అదేరోజు రాత్రి 10 గంటలకు శ్రీహర్షకు అమర్చిన కిడ్నీనుంచి రక్తం స్రావం ప్రారంభమైంది. దీనిని నివారించేందుకు అక్కడి వైద్యులు రెండురోజులపాటు శ్రమించినా ఫలితం లేక ఆదివారం సాయంత్రం శ్రీహర్ష తుది శ్వాస విడిచాడు.

కుటుంబానికి బాసటగా ఉంటాం: ఎమ్మెల్యే

శ్రీహర్ష కుటుంబంను ఆదుకుంటాం గతంలో 'ఆంధ్రజ్యోతి' లో శ్రీహర్ష పరిస్థితిపై కథనం వచ్చినప్పుడు వారి కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సా యం చేస్తానని హామీ ఇచ్చాను. ఆ కుటుంబంనుంచి సరైన స్పందన రాలేదు. ఇప్పుడు వారి కుమారుడు చనిపోవడం, కిడ్నీ ఇచ్చిన తల్లి ఆసుపత్రిలో మంచంపై ఉండటం ఎంతో కలిచివేస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధితోపాటు ఇతరత్రా మార్గాలనుంచి సాయమందిస్తాను.

నాయకుల పరామర్శ

శ్రీహర్ష మృతిపై ఎంపీపీ రెడ్డి వెంకన్న, జామి మండల టీడీపీ అధ్యక్షుడు పైడిబాబు, ఎస్.కోట టీడీపీ నేత రాయవరపు చంద్రశేఖర్ సంతాపం వ్యక్తంచేశారు. వీరంతా ఉసిరి వెళ్లి శ్రీహర్ష కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. రవిప్రకాష్‌ను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎంపీపీ వెంకన్న మృతుని కుటుంబానికి చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేశారు. కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే లలితకుమారి అనివార్యకారణాలతో రాలేకపోయారని చెప్పారు. టీడీపీనేతలు జుత్తాడ రామసత్యం, ఎస్సీ సెల్ నాయకుడు పెందుర్తి సూరిబాబు పాల్గొన్నారు.

బిడ్డ బతికి ఉన్న ఆనందంలోనే తల్లి..


విశాఖ కేజీహెచ్ ఐసీయూలో మృతుడి తల్లి లక్ష్మి

తన కిడ్నీ తన కుమారుడికి అమర్చారని.. ఇక బిడ్డ నిండు నూరేళ్లు బతుకుతాడన్న ఆశలోనే ఆ మాతృమూర్తి ఇంకా ఉంది. కుమారుడు చనిపోయిన విషయం ఆమెకు కుటుంబసభ్యులు చెప్పలేకపోతున్నారు. ఇప్పటికే కొడుకుపోయిన దుఃఖంలో ఉన్న రవిప్రకాష్... తనభార్య లక్ష్మికి ఏమవుతుందోనన్న భయపడుతున్నారు. ఆసుపత్రిలో మరో నాలుగురోజులు ఉంచాల్సి ఉంది. దీంతో ఆమెకు తెలియకుండా కుమారుడు హర్ష మృతదేహాన్ని సోమవారం స్వగ్రామం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

పెళ్లయిన నెలరోజులకే..

● రోడ్డు ప్రమాదంలో నూతన వరుడు దుర్మరణం
● మరొకరికి గాయాలు



రోదిస్తున్న మృతుడి తల్లి , అప్పలరాజు మృతదేహం

లక్కవరపుకోట/ శృంగవరపుకోట: పెళ్లయి నెల రోజులు కాలేదు.. అంతలోనే మృత్యువు ఆ నూతన వరుడిని బలితీసుకుంది. లక్కవరపుకోట చైతన్యపాఠశాల వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ విషాదం చోటుచేసుకుంది. శృంగవరపుకోట యాతవీధికి చెందిన గొర్లె అప్పలరాజు (29) ఈ ఘటనలో మృతిచెందగా, ఇదే వీధికి చెందిన చుక్క గోపి తీవ్రంగా గాయాలయ్యాయి. ఎస్ఐ శ్రీనివాస్, స్థానికులు అందించిన అందించిన వివరాలిలా ఉన్నాయి. అప్పలరాజుకు గత ఆగస్టులో వివాహమైంది. పెళ్లయిన మూడో రోజున ఆషాఢ మాసం రావడంతో భార్య గాజువాకలోని పుట్టింటికి వెళ్లింది. అప్పలరాజు పే యింటర్‌గా పనిచేస్తున్నాడు. అత్తవారిచ్చిన బైక్‌పై రోజు వారి పనుల నిమి త్తం పనికివెళ్లాడు. సోమవారం ఈ క్రమంలో వియ్యంపేట నుంచి ఎస్.కో ట వస్తున్నాడు. వీరు ప్రయాణిస్తున్న బైక్ ఈ పాఠశాల వద్ద అదుపు త ప్పింది. దీంతో సంఘటనా స్థలంలో అప్పలరాజు ప్రాణాలు విడవగా.. గోపి తలకు బలమైన గాయాల య్యాయి. ఆయనను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

కోడలికి ఎలా చెప్పాలి..: మృతుడి తల్లి రోదన

ఆషాఢం ముగియడంతో రేపో..మాపో రానున్న అప్పలరాజు భార్య అత్తవారింటికి రానుంది. ఇంతలో భర్త తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని.. కోడలికి ఎలా చెప్పాలంటూ మృతుడి తల్లి రోదిస్తున్నతీరు సానికులను కంటతడి పెట్టించింది. మృతుడుకు తమ్ముడు, తల్లి ఉన్నారు. అప్పలరాజు సంపాదనతోనే కుటుంబం ఆధారపడి జీవిస్తోంది.

ఈస్థితిలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే ప్రమాదంలో గాయపడ్డ గోపికి భార్య ఒక పాప, బాబు ఉన్నారు. ఆయన కూలీపనులుచేసుకుని జీవిస్తుంటాడు. మృతుడు అప్పలరాజును చూసేందుకు అధికసంఖ్యలో బంధువులు, మిత్రులు రావడంతో ఎస్.కోట ఆసుపత్రి ప్రాంగణం నిండిపోయింది.

పాఠశాల ఆవరణలోకి పాము

●భయాందోళనలో విద్యార్థులు


ఎ.వెంకంపేట జడ్పీ స్కూల్ ఆవరణలో పడగవిప్పిన నాగుపాము

(ఎం.వెంకంపేట) సాలూరు: మక్కువ మం డలంలోని ఎ. వెంకంపేట జడ్పీ హైస్కూల్‌లో సోమవారం నాగుపాము చొరబడింది. విద్యార్థులున్న తరగతి గదిలోకి వెళ్తుండగా గుర్తించిన పాఠశాల సిబ్బంది దానిని అడ్డుకున్నారు. పాము పడగవిప్పి కొద్దిసేపు పాఠశాల మైదానంలో ఆడింది. దీంతో విద్యార్థులు భయాందోళన చెందారు. పాఠశాల చుట్టూ నీటితో నిండిన చెరువులు, పచ్చికబయళ్లు ఉన్నాయి.

ప్రహరీలేక ఎప్పుడు పాములు, ఏ కీటకాలు లోనికి వస్తాయో తెలియని పరిస్థితి ఉంది. సాలూరులోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి పూర్తిస్థాయిలో ప్రహరీ లేదు.

దాంతో కంప్యూటర్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌లు, తరగతి గదుల్లోకి పాములు చొరబడుతున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఏక్షణంలో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

కెమికల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్

పార్వతీపురం టౌన్: పట్టణంలోని అజయ్‌నగర్ కాలనీకి చెందిన మల్లిపూడి సుమలత కెమికల్ ఇంజనీరింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ పొందారు. స్టడీస్ ఆన్ డీ కలరైజేషన్ ఆఫ్ డైస్ ఫ్రమ్ టెక్స్‌టైల్ ఎఫ్లాయింట్‌పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. గత శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం కాన్వకేషన్ హాల్‌లో వైస్ ఛాన్సలర్ జి.నాగేశ్వరరావు చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నట్టు తెలిపారు. 2004 ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంటెక్ పూర్తి చేసినట్టు చెప్పారు.


డాక్టరేట్ సాధించిన సుమలత

వర్షా కాలం వ్యాధులపై అప్రమత్తత అవసరం

● వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య సిబ్బందికి ఐటీడీఏ పీవో హితవు

పార్వతీపురం: ప్రస్తుతం వర్షా కాలంలో వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో వైద్యశాఖలో ప్రతి ఒక్కరూ ప్రజల ఆరోగ్యాలపై దృష్టి కేంద్రీకరించాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా, డయేరియా వ్యాధులు నివారణకు పంచాయతీ కార్యద ర్శులను, ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామంలో సామాజికి ఆరోగ్య కార్యకర్తలను నియ మించామని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరుకు పేర్లును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమస్యలపై ఎక్కువగా వినతి పత్రాలు అందుతున్నాయని, దీనిపై గ్రామ కార్యదర్శులు దృష్టి కేంద్రీకరించాలని కోరా రు. కొమరాడ మండలం మాదలంగి పీ హెచ్‌సీ పరిధిలో బాలింత మరణిం చడం దురదృష్టకరమన్నారు. అంబులెన్సు ఆలస్యంగా రావడం వలనే ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు. ఇటువంటి సం ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించా లని పీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వీఎస్ ప్రభాకర రావు, డీడీ నారాయణుడు, ఏపీడీ కిరణ్‌కుమార్, ఎంపీడీవో కె.కృష్ణారావు, పీవో విజయగౌరి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న పీవో లక్ష్మీశ

చండీ మహాలక్ష్మీ యాగానికి సన్నద్ధం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని కొత్తవలస నవదుర్గా ఆలయం ఆవరణలో ఈనెల 9వ తేది నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీమహా మృత్యుంజయ సహిత శత చండీ మహాలక్ష్మీ యాగ మహోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంపోలు రుద్ర కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ వేదపండితులు, బ్రహ్మశ్రీ వేమకోటి నాగభూషణశర్మ పర్యవేక్షణలో 9 రోజుల పాటు ప్రత్యేక హోమాలు, యాగాలు నిర్వహించనున్నట్టు గురు భవానీలు రఘు, వెంకటరావు, శంకరరావు తెలిపారు. 9వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ప్రతేక పూజలు ఉంటాయని గురు భవానీలు తెలిపారు. 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రుద్రాభిషేకాలు, చండీహోమాలు, అష్టదిగ్బలి, వేదస్వస్తి నిర్వహిస్తారన్నారు. 19వ తేదీన పునః పూజలు శేషహోమాలు, మహాశాంతి హోమాలు, జయాదులు, పూర్ణాహుతి కలశోద్వాసన, దీక్షావిసర్జన, ఆశీర్వచనాలు, ఫలదానం, మంగళహారతి, పండితులకు సన్మానం ఉంటుందని ఆయన చెప్పారు.


హోమాలకు సిద్ధమవుతున్న యాగశాల

ఉపాధి కల్పించడమే డీఎంఆర్ ట్రస్టు లక్ష్యం

పార్వతీపురం టౌన్: పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సారిపల్లి దలిమృత్యుంజయరావు చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని ట్రస్టు మేనేజర్ రామారావు అన్నారు. సోమవారం స్థానిక కుసుమగుడ్డివీధిలోని చారిటబుల్ ట్రస్టు భవనంలో నెల రోజుల పాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారిపల్లి డీఎంఆర్ చారిటబుల్ ట్రస్టు తరపున పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించినట్టు చెప్పారు. 26వ వార్డులోని టీఆర్ఎంఎం పాఠశాలలో అదనపు గదుల నిర్మించినట్టు చెప్పారు. వీటిని మంగళవారం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు మృత్యుంజయరావు ప్రారంభిస్తారని తెలిపారు.


శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న రామారావు

నరక కూపం నుంచి మోక్షం లేదా?

పార్వతీపురం టౌన్: పట్టణంలోని కొత్తవలస రైల్వేగేటు సమీపంలో పాలకొండ-పార్వతీపురం రాష్ట్రీయ రహదారిపై పెద్ద గొయ్యి పడడంతో అటువైపు వెళ్లే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తవలస రైల్వేగేటు నుంచి రామమందిరం వరకు రాష్ట్రీయ రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఆదివారం సాయంత్ర కురిసిన భారీ వర్షానికి గోతుల్లో నీరు చేరడంతో కొంతమంది పాదచారులు ప్రమాదవశాత్తు పడిపోయి చిన్న చిన్న గాయాల పాలయ్యారు. ఆర్అండ్‌బీ అధికారులకు ఈ సమస్యపై పలువురు విన్నవించినప్పటికి కనీసం స్పందించకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను తాత్కాలికంగానైనా పూడ్చాలని అటుగా వెళ్లే పాదచారులు, వాహనచోదకులు కోరుతున్నారు.


రహదారి మధ్యలో గొయ్యి

రెండు వ్యాధులకు ఒకటే మందు

● 9 నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల వరకు
● నేటి నుంచి మిజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్లు

గరుగుబిల్లి: ప్రమాదకరమైన మిజిల్స్ (తట్టు), రూబెల్లా (మశూచీ తరహాలో ఉండే వ్యాధి)లకు ఇకపై ఒకే సూది మందుతో చెక్ పెట్టనున్నారు. ఈ టీకాను 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి వేయాల్సి ఉంటుంది. దేశంలోని పిల్లలందరికీ ఈ టీకాను వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రతి చిన్నారికీ టీకా వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికి సంబంధించి వ్యాక్సిన్లు వేసేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటివరకు తట్టుకు ఇస్తున్న వ్యాక్సిన్‌ను గత నెల 29 నుంచి నిలిపివేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి.

పోలియో చుక్కలు తరహాలోనే మిజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కరపత్రాలు, గోడ పత్రికలు వైద్య ఆరోగ్యశాఖ సిద్ధం చేసింది. 9 నెలల నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు ఇంటింటికి వెళ్లి వ్యాక్సిన్ వేస్తారు. రెండేళ్లు దాటిన చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేయనున్నారు. వ్యాక్సిన్ వేసేందుకు అ వసరమైన అవసరమైన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు. వ్యాక్సిన్‌ను నర్సులు, ఏఎన్ఎంలు, వైద్యులు మాత్రమే వేయాలి. మందు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తారు. పిల్లల తల్లిదండ్రులు తప్పకుండా దీన్ని వేయించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని వైద్య సిబ్బంది చెబుతున్నారు.

చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

పార్వతీపురం టౌన్: వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 9న తలపెట్టే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీరామ్మూర్తి కోరారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, ఆహారభద్రత బిల్లు, ప్రతీ పేదవాడికి ఇళ్ల స్థలం ఇవ్వాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వంజరాపు సత్యంనాయుడు పాల్గొన్నారు


గోడ పత్రికను విడుదల చేస్తున్న శ్రీరామ్మూర్తి, తదితరులు

విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది

పార్వతీపురం టౌన్: పట్టణంలోని జగన్నాథపురం ఒకటో వార్డు దళిత కాలనీలో ఇళ్లపై నుంచి ఉన్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని వెంటనే ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలని ఆ వార్డు ప్రజలు ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, కమిషనర్ ఎస్.శ్రీనివాసరావును కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం గ్రీవెన్స్‌లో దళిత కాలనీలోని సమస్యలు ఆయన వివరించారు. ఎన్టీఆర్ గృహ కల్ప పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి విద్యుత్ తీగలు ఇబ్బందికరంగా ఉన్నాయని దళిత కాలనీ ప్రజలు తెలిపారు. దీనికి ప్రత్యమ్నాయం చూపిస్తామని ఛైర్‌పర్సన్, కమిషనర్ హామీ ఇచ్చారు. జగన్నాథపురంలో 30వ వార్డు పరిధిలోని అన్ని వీధులకు తాగునీటి సరఫరా అరకొరగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేశారు.


దళిత కాలనీ సమస్యలు తెలియజేస్తున్న దృశ్యం

సాంఘిక సంక్షేమానికి పెద్ద పీట

● ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం టౌన్: సాంఘిక సంక్షేమ వ్యవస్థను పటిష్ఠపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డు ఇందిరా కాలనీలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారిలో సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతిగృహాలను వారు ప్రారంభించారు. ముందుగా కళాశాల వసతి గృహాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి పట్టణంలో బాలుర కళాశాల వసతి గృహం, రెండు బాలికల కళాశాల వసతి గృహలతో పాటు సీతానగరం, బలిజిపేటల్లో ఒక్కొక్క వసతి గృహన్ని ప్రారంభించామన్నారు. కొన్ని ప్రజాసంఘాలు ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడంపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. కళాశాల వసతి గృహంలో విద్యార్థులను చేర్చేందుకు హెచ్‌డబ్ల్యూవోలు ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, వైస్ చెర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, జన్మభూమి కమిటీ నాయకులు బార్నాల సీతారామ్, కోలా వెంకటరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి జి.రవికుమార్, ఎఎస్‌డబ్ల్యూవో జి.పార్వతి పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో సోమవారం వరకు బుక్ చేసుకున్న జియ్యమ్మవలస మండలం, గరుగుబిల్లి మండలం రావివలస, పార్వతీపురం మండలం కృష్ణపల్లి, పట్టణ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సల హాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ ------- ఫిదా
పద్మశ్రీ ----------------- -నిన్నుకోరి
సౌందర్య ------------ గౌతమ్‌నంద


ఎంపికైన విద్యార్థి ఈశ్వరరావుతో ఉపాధ్యాయులు

వాలీబాల్ పోటీలకు బలిజిపేట విద్యార్థి

బలిజిపేట: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. అండర్-14 విభాగంలో రాష్ట్ర జట్టుకు పి.ఈశ్వరరావు ఎంపికైనట్టు ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆలీము నీషా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరింత ప్రతిభ కనబర్చాలని వారు ఆకాంక్షించారు.

20 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

వంతరాం(బలిజిపేట): వంతరాంకు చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయించడంతో సోమవారం దాడిచేసి 20 సీ సాలతో పట్టుకున్నట్టు ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు. వేగావతి వంతెన కింద మద్యం విక్రయించడాన్ని గుర్తించి డి.సత్యనారాయణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.


మద్యం సీసాలతో అరెస్టు అయిన సత్యనారాయణ(నెట్)

తోటల పెంపకంపై గిరిజనుల ఆసక్తి

గుమ్మలక్ష్మీపురం: గిరిజన రైతులు మెట్ట భూముల్లో తోటలు పెంపకానికి ఆసక్తి కనపరుస్తున్నారు. ఈ కారణంగా మామిడి, జామ, తదితర పండ్ల రకాల అంటు మొక్కలు భారీగా అమ్ముడవుతున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన కొందరు ఈ మొక్కల వ్యాపారంలో అడుగుపెట్టి కడియం నుంచి మొక్కలు తెప్పించి గిరిజన రైతులకు అమ్ముతున్నారు. టేకు, ఎర్ర చందనం, శ్రీగంధం, తదితర విలువైన మొక్కలు గిరిజనులు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

నిషేధిత వస్తువులు అమ్మరాదు

● షాపులపై దాడి ● ఖైనీల స్వాధీనం

రామభద్రపురం: నిషేధిత వస్తువులు అయిన ఖైనీ, గుట్కా, పాన్‌పరాగ్, అక్రమ మద్యం నిల్వలు కలిగి ఉన్న షాపులపై దాడులకు వెనుకాడబోమని ఎస్ఐ డీడీ నాయుడు హెచ్చరించారు. సోమవారం రామభద్రపురంలో మేజర్ పంచాయితీ వివిధ షాపులపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న గుర్రాలరాజుకు చెందిన కిరాణా షాపులో ఖైనీ ప్యాకెట్‌లు లభ్యమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఐ వ్యాపారులతో మాట్లాడుతూ, వారం రోజుల నుంచి దాడులు నిర్వహిస్తున్నా.. అక్రమంగా సరుకులు విక్రయించడం నేరమైన చర్య అన్నారు. ఇక మీదట నిషేధిత వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో అక్రమ బెల్టుషాపులపై పూర్తి నిఘా ఉంచామని, ప్రతి ఒక్కరూ నిషేధిత వస్తువుల అమ్మకంపై జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.


షాపులో తనిఖీ చేస్తున్న ఎస్ఐ డీడీ నాయుడు

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

బొబ్బిలి రూరల్: క్రమం తప్పకుండా వారం వారం దివ్యాంగులకు ఫిజియోథెరపి చేయించుకుంటే ఎంతో మేలు చేకూరుతుందని వైద్యాధికారి కె.సాయికృష్ణ తెలిపారు. సోమవారం మండల భవిత కేంద్రంలో ప్రత్యేకావసరాల గల పిల్లలకు పిజియోథెరపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, నాలుగు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా పిజియో థెరపి చేయించుకుంటున్న నలుగురికి అంగవైకల్యం క్రమేపి తగ్గిందన్నారు. ప్రత్యేకావసరాల గల పిల్లలను ఫిజియోథెరపి కేంద్రాలకు తీసుకురావాలని వారి తల్లిదండ్రులకు సూచించారు.

గ్రీవెన్స్‌లో వినతుల వెల్లువ

పార్వతీపురం: గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్డీవో బి.సుదర్శనదొర చెప్పారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినతులు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లికి చెందిన చిలకల శాంతి ఇంటి స్థలం కావాలని వినతిపత్రం అందించారు. కురుపాం మండలం మొండెంఖల్‌కి చెందిన గజపతి రామారావు, వెంకటరమణ, తదితరులు పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఆర్డీవోను కోరారు. జియ్యమ్మవలస మండలం కొండ చిలకాంకు చెందిన కడ్రక భారతి పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం కొత్తవలసకు చెందిన కొండూరు ఆంజనేయ కుమార్ ఇళ్ల స్థలం ఇప్పించాలని కోరారు. పార్వతీపురం పట్టణానికి చెందిన ఒమ్మి రమణ సాగు చేస్తున్న భూమికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. బొబ్బిలి మండలం సీహెచ్ బొడ్డవలసకు చెందిన కొండగొర్రి జయరాం, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం చినబొండపల్లి సర్పంచ్ బోను దేవీచంద్రమౌళి వాటర్ పథకం పంప్ స్థలాన్ని ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుని స్థలాన్ని పంచాయతీకి అప్పగించాలని వినతిపత్రం ఇచ్చారు. జియ్యమ్మవలస మండలం కొండనిడగళ్లుగూడకు చెందిన జరడ లంగయ్య అలమండ పంచాయతీలో గల తమ ఓట్లును కొండ చిలకాం పంచాయతీకి మార్చాలని వినతిపత్రం అందించారు. కొమరాడ మండలం చోళ్లపదం గ్రామానికి చెందిన బొంగు స్వామినాయుడు ఆన్‌లైన్‌లో పాస్ పుస్తకాల నమోదు కోసం, తెర్లాం మండలం కునాయవలస గ్రామానికి చెందిన తెర్లాపు సింహాచలం పట్టాలు మంజూరు చేయాలని కోరారు.


వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో సుదర్శనదొర

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

బొబ్బిలి రూరల్: గ్రామాల్లో ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో ఎ.త్రినాథరావు సిబ్బందికి హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో కె.సుశీల, సాంకేతిక, క్షేత్ర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత మరుగుదొడ్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యం సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. పారం ఫండ్స్ వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఆధార్, బ్యాంకు ఖాతా జతచేయని వేతనదారులను గుర్తించి, వెంటనే జత చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆగస్టు 1 నుంచి 31 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, వేతనదారుల ఖాతాలకు ఆధార్ లింకు వేగవంతం చేయాలని ఉత్తర్వులు వచ్చాయని, తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బిల్లుల కోసం ఆందోళన

రామభద్రపురం: 20 వారాలుగా ఉపాధి బిల్లులు అందక అవస్థలు పడుతున్నామని, వెంటనే చెల్లించాలని కొట్టక్కి గ్రామానికి చెందిన వేతనదారులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలమండ ఆనందరావు మాట్లాడుతూ, సుమారు 30 మందికి 20 వారాలుగా బిల్లులు అందలేదని, బిల్లులు స్థానిక బ్యాంకుల ఖాతాలు ఇస్తే, విజయనగరం కార్పొరేషన్ బ్యాంకులో బిల్లులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇంత దారుణం గతంలో ఎన్నడూ లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పలరాజుకు, ఏపీవో విజయ లక్ష్మికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, సత్యం, లక్ష్మి, దుర్గమ్మ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఫసల్ బీమాతో రైతుకు మేలు

తెర్లాం: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెర్లాం ఎస్‌బీఐ మేనేజర్ మూర్తి రైతులను కోరారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పంట రుణాలు మార్పిడి చేసుకునే రైతులు 1బీ ఆండంగల్ సకాలంలో లభ్యం కాకపోవంతో సంబంధిత అధికారులను సంప్రదించాలని, పసల్ బీమా పథకం ఆగస్టు 21 వరకు గడువు ఉందని చెప్పారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి విముఖత

● ఖరీఫ్ పనుల ప్రభావం

సీతానగరం: ఖరీఫ్ పనులు ముమ్మరం కావడంతో వంద గంటల్లో మరుగుదొడ్ల పనులు చేపట్టడం తమ వల్ల కాదని సర్పంచ్‌లు తేల్చి చెప్పేశారు. దీనికి ఎంపీపీ బి.రామలక్ష్మి కూడా వంతపలకడంతో అధికారులు కిమ్మనలేకపోయారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామలక్ష్మి అధ్యక్షతన మండలంలో ఎంపిక చేసిన ఓడీఎఫ్ గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో మరుగుదొడ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరరావు మాట్లాడుతూ ఆగస్టు 3 నుంచి 15వ తేదీలోగా మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు పూర్తిచేయాలన్నారు.

దీనికి పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురవడం, కాలువల ద్వారా సాగునీరు విడుదల కావడం వల్ల పొలం పనులలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎంతో బీజీగా ఉన్నారని తెలిపారు. అలాగే ఇసుక తరలింపులో పోలీసులు చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో 2,936 మరుగుదొడ్లను లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గ్రామాల సర్పంచ్‌ల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో మరుగుదొడ్ల లక్ష్యాలు నీరుగారే పరిస్థితులు కానవస్తున్నాయి.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామలక్ష్మి

మొక్కలు నాటి సంరక్షించండి

విజయనగరం టౌన్: విద్యార్థులు మొక్కలు నాటడమే గాకుండా వాటిని సంరక్షించాలని మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని చైతన్య స్కూల్‌లో మొక్కలునాటే కారక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నదన్నారు. వనం-మనం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని చెప్పారు. విద్యార్థులు వనం-మనంపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు ఇంటి వద్ద మొక్కలు నాటేలా చూడాలని ఓరారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కోరాడ రాజేష్, డైరక్టరు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఛైర్మన్

సరిహద్దు కందకాలతో ఎంతో మేలు

శృంగవరపుకోట రూరల్ : రైతులు తమ పొలాల్లో సరిహద్దు కందకాలు తవ్వుకుంటే ఎంతో మేలని ఉపాధి హామీ పథకం ఏపీవో బొత్స చిన్నప్పయ్య అన్నారు. సోమవారం ఆయన ముషిడిపల్లి పంచాయతీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం ఏపీ వో మాట్లాడుతూ వీటితో రైతులు నీరు నిల్వ చేసుకోవచ్చుని, పొలం మట్టి కొట్టుకుపోదన్నారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు ఐదుగు రు రైతుల పొలాల్లో వీటిని తవ్వించామని తెలిపారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు సూర్యారావు పాల్గొన్నారు.


ముషిడిపల్లిలో సరిహద్దు కందకం పనులు పరిశీలిస్తున్న ఏపీవో




వంతెన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న నిపుణుల బృందం

జాతీయ రహదారిపై వంతెనల పరిశీలన

రాయగడ: జాతీయ రహదారిపై గతంలో నిర్మించిన వంతెనల పరిస్థితిపై పరిశీలనకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం సాంకేతిక బృందం రాయగడ మీదుగా ఉన్న జాతీయ 326 రహదారి మార్గంలో ఉన్న వంతెనలన్నింటిని పరిశీలించనున్నట్లు బృందం సాంకేతిక నిపుణుడు శశాంక్‌శ్రీవాత్సవ తెలిపారు. సోమవారం ఆ బృందం పట్టణం మధ్యలో ఉన్న పైవంతెనను పరిశీలించారు.

వంతెన పునాది, పైభాగంతో పాటు వంతెన నిర్మాణం జరిగి ఎంత కాలమైంది, దాని సామర్థ్యం, దాని జీవితకాలమెంత, ఇంకా ఎంత కాలం వంతెనను వినియోగించవచ్చు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. తమ బృందం వంతెనలలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలియజేశారు. తమ బృందంలో మరో ఇంజనీరు, అరుణకుమార్‌తో పాటు యూనిట్ సభ్యులున్నారని తెలిపారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



పర్లాకిమిడి: పూల మొక్కల పెంపకం వల్ల అందంతో పాటు పర్యావరణానికి తోడ్పడుతాయని ప్రభాల స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. పర్లాకిమిడిలోని మహిళా కళాశాలలో సోమవారం మొక్కనాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ఉన్న పర్లాకిమిడి పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అడాప్ట్ గజపతి పేరుతో కార్యక్రమం చేపడుతున్నారని, వారి సాయంతో కళాశాలను దత్తత తీసుకొని పచ్చదనం పెంపొందించనున్నట్లు తెలిపారు.త్వరలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపడతామని, ప్రతి ఏటా ఐదు పాఠశాలలకు దత్తత తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, హార్టీకల్చర్ అధికారి అనిల్‌కుమార్ శెట్టి పాల్గొన్నారు.

అవిభక్త కవలల ఆపరేషన్‌కు....
సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.కోటి సాయం



ఆపరేషన్ చేయాల్సిన అవిభక్త కవలలు

పర్లాకిమిడి:ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి అవిభాజ్య కవలల ఆపరేషన్ నిమిత్తం రూ.కోటి రూపాయలు మంజూరయ్యాయి. కందమాల్ జిల్లా పరంగమా పోలీసుస్టేషన్ పరిధిలో గల మిల్లుపడ గ్రామంలో గారబాయి ఇంట్లో తలలు కలిసి ఉండే విధంగా ఇద్దరి కవలలు జన్మించారు. వార్ని వేరు చేయడానికి ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.కోటి ఆర్థిక సాయం ప్రకటించారు. ఢిల్లీలో గల ఎయిమ్స్‌లో వారికి ఆపరేషన్ నిర్వహించనున్నారు. కోటి మంజూ రుచేయడంపై బీకేఎంయూ అధ్యక్షుడు జెన్నా సుభాష్ సీఎం నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శివాలయాల్లో భోల్‌భం భక్తుల పూజలు

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోని శివాలయాలు శ్రావణ సోమవారం పురస్కరించుకొని భోల్‌భం భక్తులతో కిటకిటలాడాయి. మహేంద్రతనయ నది నుంచి కావిడి తో నీటిని తీసుకొచ్చి, రాయగడ సమితి గొండాహతి జలపాతం వద్ద స్నానాలు ఆచరించి భోల్‌భం భక్తులు శివాలయంలో పూజలు చేశారు. గుమ్మా సమితిలోనూ భోల్‌భం భక్తులు పూజలు నిర్వహించారు.



మరమ్మతులు చేస్తున్న అధికారులు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నలారీ

పర్లాకిమిడి: పర్లాకిమిడి ఆరోగ్యవీధిలో సోమవారం 12చక్రాల లారీ విద్యుత్ స్తంభానికి ఢీకొంది. దీంతో స్తంభం నేలకొరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఇక్కడ లారీ ఢీకొన్న సంఘటనలో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా విద్యు త్ సరఫరాకు అంతరాయం కలగడంతో అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టారు.

క్రీడలతో మానసికోల్లాసం

పర్లాకిమిడి:క్రీడలు మానసికోల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే కె.సూర్యారావు తెలిపారు. సోమవారం బెత్తగూడలో నవోదయస్కూల్‌లో రాష్ట్రస్థాయిక్రికెట్ పోటీలు ప్రారంభించారు.14 జిల్లాలకు చెందిన నవోదయ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ బి.రాజేంద్రరావు అధ్యక్షతన జరిగిన పోటీల్లో జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు దేవాశీష్‌పాఢి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జెరాల్డ్ పాల్గొన్నారు.

బాణసంచా తయారీదారు అరెస్టు



స్వాధీనం చేసుకున్న బాణాసంచాతో ఎస్.ఐ.

పూసపాటిరేగ: మండలంలో చోడమ్మ అగ్రహారంలో బాణాసంచాను తయారు చేస్తున్న గేదెల గౌరేష్ అనే వ్యక్తిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతకొంతకాలంగా గౌరేష్ బాణాసంచాను తయారు చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు బాణాసంచాను తయారు చేస్తుండగా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. గౌరేష్ వద్ద నుంచి 20 కిలోల పొటాష్ పౌడర్‌తోపాటు, కొన్ని తయారై ఉన్న తారా జువ్వలను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. కళాధర్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాణాసంచా తయారుచేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటి తయారీలో జాగ్ర త్తలు పాటించ కుంటే ప్రమాదాలు తప్పవని, మండలంలో ఎవరూ బాణాసంచా తయారు చేయరాదని, చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న బదిలీలు

- రాత్రి వరకూ కొనసాగిన కౌన్సెలింగ్
- సర్వర్ డౌన్‌తో ఉపాధ్యాయుల నిరీక్షణ
- 5,919 మంది దరఖాస్తు.. 3,763 మందికి బదిలీలు



జడ్పీ కార్యాలయం ఎదుట నిరీక్షిస్తున్న ఉపాధ్యాయులు

విజయనగరం టౌన్: ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ సోమవారం రాత్రి వరకూ కొనసాగింది. ప్రధానోపాధ్యాయుల కౌన్సెలింగ్‌తో ప్రారంభమైన ఈ ప్రక్రియ సుదీర్ఘంగా 11 రోజుల పాటు కొనసాగింది. ఆదివారం రోజు మినహా మిగిలిన రోజుల్లో బదిలీల ప్రక్రియను కొనసాగించారు. సాంకేతిక సమస్యలు కారణంగా బదిలీల ప్రక్రియ మధ్యలో నిలిచిపోయినా, తిరిగి సర్వర్ పని చేసిన తరువాతే బదిలీల ప్రక్రియను ప్రారంభించేవారు. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బదిలీల కోసం ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు.

ఎనిమిదేళ్ల పాటు ఒకే చోట పనిచేసే ఉపాధ్యాయులు ఈ బదిలీల కోసం దరఖాస్తు చేశారు. 5,919 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం రాత్రి 9 గంటల సమయానికి 3,763 మందికి బదిలీలు చేశారు. సోమవారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించారు. అయితే ఎక్కువ మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేయడంతో జిల్లా విద్యాశాఖాధికారి అరుణకుమారితో పాటు, జిల్లాకు పరిశీలకులుగా వచ్చిన విజయ్‌కుమార్ తదితరులు ఈ బదిలీల ప్రక్రియను చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఈ బదిలీల ప్రక్రియ కొనసాగాల్సి వున్నప్పటికీ, సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో రాత్రి తొమ్మిది గంటలైనా బదిలీల ప్రక్రియ ముగియలేదు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు జడ్పీ కార్యాలయంలోనే వేచి వున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

సాలూరు రూరల్: మండలంలోని మరిపిల్లి గ్రామంలో రెండురోజుల క్రితం జరిగిన హత్యకేసుకు సంబంధించి నిందితుడు కోండ్రు సింహాచలంను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ జి.సంజీవరావు తెలిపారు. ఆల్తి సింహాచలమమ్మ, సింహాచలం మధ్య భూవివాదం ఉంది. దీంతో సింహాచలమమ్మపై గడ్డపారతో దాడి చేయగా, దాడికి అడ్డుపడిన రైతు మహదేవు బుచ్చినాయుడుపై సింహాచలం గడ్డపారతో తీవ్రంగా కొట్టాడు. దాంతో అక్కడికక్కడే బుచ్చినాయుడు మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

బోర్లు ఇచ్చారు.. సోలార్ మరిచారు..!

● అధికారులపై కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో రైతుల ఫిర్యాదు

విజయనగరం (కలెక్టరేట్): ఎన్టీఆర్ జల సిరి పథకం కింద బోర్లు తీయించి ఏడాది గడుస్తున్నా, ఇంతవరకూ సోలార్ కనెక్షన్ ఇవ్వ లేదని అర్జీదారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాలూరు మండలం కూర్మరాజుపేటకు చెందిన పల్లె తిరుపతిరావు, ఆముదాలవలస పరమేశ్వరరావు, కొమరాడ మండలం గున్నానపురానికి చెందిన పతివాడ గౌరీనాయుడు ఈ సమస్యపై ఆయనకు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సమస్య పరిష్కరించాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉంటే గ్రీవెన్స్‌కు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై మొత్తం 200 వినతులు వచ్చాయి.

జీతాలు సక్రమంగా ఇవ్వాలి ..

పంచాయతీల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్నాం. అయితే కొన్ని గ్రామాల్లో సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. ఇలా జిల్లాలో 51 మంది ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఆపరేటర్లందరికీ ఒకే పద్ధతి ప్రకారం నెలకు రూ.15 వేల చొప్పున జీతం ఇవ్వాలని పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం సభ్యులు జి.శ్రీను, ఎం.రమేష్, కె.భారతి, పి.గిరిజకుమారి విన్నవించుకున్నారు..

మౌలిక వసతులు కల్పించండి ..

విజయనగరంలోని రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద ఉన్న గిరిజన బాలుర వసతిగృహంలో సరైన మౌలిక సదుపాయాలు లేవు. ఈ వసతి గృహాన్ని ఏయూ ఎక్స్‌టెన్షన్‌కు మారుస్తున్నారు. దీంతో అక్కడి విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. అక్కడి నుంచి కళాశాలకు రావాలంటే బస్సు లేదు. దీనిపై అధికారులు స్పందించి వసతిగృహాన్ని మార్పు చేయవద్దని, మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పాండ్రంకి సంతోష్‌కుమార్, అచ్చిరెడ్డి కోరారు.

ఆటో డ్రైవర్లపై వేధింపులను అరికట్టండి..

ఆటోడ్రైవర్లపై వేధింపులను తక్షణమే అరికట్టాలి. ఉద్యోగ, ఉపాధి లేక చాలామంది నిరుద్యోగులు ఆటోలు నడుపుతూ జీవితం నెట్టుకొస్తున్నారు. అయితే పోలీసులు కేసులు రాస్తూ ఆటోలను సీజ్ చేస్తున్నారు. దీంతో జీవనం కష్టమవుతోంది. దీనిపై అధికారులు స్పందించి ఈ వేధింపులను అరికట్టాలని ఏఐఎఫ్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు గౌరీశంకర్, ఎన్.అప్పలరాజు విన్నవించారు.



విసతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

డీలరు సరుకులు ఇవ్వడం లేదు..

తమ గ్రామ రేషన్ డీలరు సక్రమంగా సరుకులు ఇవ్వడం లేదని గంట్యాడ మండలం చంద్రంపేట గ్రామస్థులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. దీనిపై విచారణ చేయాలని ఆ గ్రామానికి చెందిన చలుమూరి శ్రీనివాసరావు, కె.పాపునాయుడు, కె.స్వామినాయుడు, యు.దేవుడు, కె.సూరిదేముడు కోరారు.

వేతనాలు పెంచండి..

ప్రతి మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో సహాయకులుగా పనిచేస్తున్నాం. 2010 నుంచి ఇప్పటివరకూ రోజుకి రూ.100 చొప్పున వేతనం ఇస్తున్నారు. ఇదిఎటూ చాలడం లేదు. కుటుంబపోషణ కష్టమవుతోంది. కావున తమ వేతనానాన్ని పెంచాలని మండల క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.సతీష్‌కుమార్, సుధారాణి, పి.జ్యోతి విన్నవించారు.

ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయండి..

తమ గ్రామంలో ఏర్పాటుచేసిన ఎత్తిపోత పథకాన్ని పూర్తిచేసి పొలాలకు సాగునీరందజేయాలని ఎస్.కోట మండలం మామిడిపల్లికి చెందిన సాయిరామ ఎత్తిపోతల సంఘం సభ్యులు ఎళ్ల శ్రీనివాసరావు, ఈ.సూర్యనారాయణ తదితరులు వినతి అందజేశారు.

కమ్యూనిటీ హాల్‌ను అద్దెకిచ్చారు..

గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌ను సర్పంచ్ ఓ వ్యక్తికి ధాన్యం వేసుకునేందుకు అద్దెకు ఇచ్చారు. సర్పంచ్, సెక్రటరీ కలిసి వారికి ఇష్టమొచ్చిన చోట వీధిలైట్లు వేస్తున్నారు. తక్షణమే దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని గంట్యాడ మండలం చంద్రంపేటకు చెందిన కె.శివరావు, ఊట సన్యాసినాయుడు, కె.జోగినాయుడు తదితరులు విన్నవించుకున్నారు.



అర్జీదారులతో కిటకిటలాడుతున్న గ్రీవెన్స్

నేను చెప్పినా వినరా!

● పీఆర్ ఇంజినీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
● ఈఈ గ్రీవెన్స్‌కు రాకపోవడంపై మండిపాటు
● రానివారికి షోకాజ్ ఇవ్వాలంటూ డీఆర్‌వోకి ఆదేశం

విజయనగరం (కలెక్టరేట్): పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులపై కలెక్టరు వివేక్‌యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. నేను చెప్పినా.. మీరు వినరా. ఎక్కడ మీ ఈఈ? ఇంతమంది అధికారులు వచ్చినా, గ్రీవెన్స్‌కు ఆయన ఎందుకు రాలేదు? మీ తీరు బాగా లేదంటూ పీఆర్ ఇంజినీరింగ్ డీఈ ప్రసాద్‌పై కలెక్టర్ మండిపడ్డారు.. మత్స్యశాఖకు సంబంధించి తీర ప్రాంతంలో భవిష్యత్తులో నిర్మించాల్సిన వివిధ పథకాలకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు ఇద్దరు ఇంజినీర్లను ఎంపిక చేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉంది. ఆ పేర్లు పంపించాలని కలెక్టర్.. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖాధికారులకు ఇంతకుముందు సూచించారు. అయితే వారు ఇంతవరకూ పంపించలేదు. దీనిపై సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆరా తీశారు. ఎందుకు పేర్లు ఇవ్వలేదంటూ డీఈ ప్రసాద్‌ను ప్రశ్నించారు. దీనిపై ఆయన సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఎక్కడ మీ ఈఈ అంటూ అడిగారు. ఆయన హాజరుకాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీరాజ్ భవనాలు, తదితర నిర్మాణాలపై సమాధానం చెప్పేదేవరు? తీరు అసలు బాగా లేదంటూ డీఈపై విరుచుకుపడ్డారు. వెంటనే గ్రీవెన్స్ హాజరుపట్టికను పరిశీలించారు. చాలామంది శాఖాధికారులు రాకపోవడం, కొన్ని శాఖలకు సంబంధించి కింది స్థాయి అధికారులు వచ్చారని తేలడంతో కలెక్టర్ కోపోద్రిక్తులయ్యారు. గైర్హాజరైన అధికారులందరికీ షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డీఆర్‌వో సాల్మన్‌రాజును ఆదేశించారు.



పీఆర్ డీఈ ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

మరుగుదొడ్లపై విచారణ వేగవంతం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

మరుగుదొడ్ల నిర్మాణాల నాణ్యతపై చేపట్టిన దర్యాప్తును వేగవంతం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించినట్టు తెలిసింది. ఇప్పటికే కొన్ని మండలాల్లో నిర్మించిన మరుగుదొడ్లపై దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దర్యాప్తు నివేదిక వచ్చేందుకు చాలా సమయం పడుతుండడంతో వేగవంతం చేయాలని కోరినట్లు సమాచారం. వారాలకు..వారాల పాటు దర్యాప్తు సాగదీతపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇదిలా ఉండగా 100గంటలు.. 10,000 మరుగుదొడ్ల లక్ష్యంతో చేపట్టిన నిర్మాణాలపై న్యాయ శాఖ కూడా దృష్టి పెట్టింది. కొమరాడ మండలం తొడుము గ్రామంలో జరిగిన అక్రమాలను పరిశీలించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో బాధ్యులైన ఉద్యోగులపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించినట్టు ప్రచారం జరుగుతోంది. జిల్లాలోనే అత్యధిక స్థాయిలో ఏజెన్సీ మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో దర్యాప్తు వేగవంతం చేయాలని కలెక్టర్ భావిస్తున్నారు. మరోవైపు న్యాయ శాఖ కూడా తన పని తాను చేసుకుపోతున్నట్టు తెలిసింది.

ఫిర్యాదులపై తక్షణ చర్యలు

● ఎస్పీ గ్రీవెన్స్‌కు 16 వినతులు

విజయనగరం క్రైం : పోలీస్‌స్టేషన్లకు ప్రజలు చేసిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్పీ జి.పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్సు సెల్ నిర్వహించారు. 16 ఫిర్యాదులు స్వీకరించారు.

● విశాఖకు చెందిన వీర్రాజు నుంచి రూ.2లక్షలు తీసుకున్నానని, ఆ వ్యక్తి తన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే చంపుతానని బెదిరిస్తున్నారని, తనకు కొంత సమయం ఇస్తే చెల్లిస్తానని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని విజయనగరానికి చెందిన ఎరుకుల్ల కృష్ణమూర్తి కోరారు.

● విజయనగరానికి చెందిన అవనాపు వెంకటరమణ గతంలో తాను ఇచ్చిన ఫిర్యాదుపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైందని, ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు.

● గుర్ల మండలం పాలవలసకు చెందిన రెడ్డి భాస్కరరావు.. తన గ్రామానికి చెందిన గురునాయుడుకు చీటికి సెక్యూరిటీగా సంతకం చేసి ఖాళీ ప్రాంసరీ నోట్ ఇచ్చానని, తాను ఆ డబ్బులు చెల్లించినప్పటికీ, ఆ నోటు ఇవ్వడం లేదని, తనకు న్యాయం చేయాలని విన్నవించారు.

● తెర్లాం మండలం సుందరాడకు చెందిన మురళి.. ఓ స్థలం కొనుగోలు నిమిత్తం అడ్వాన్స్‌గా రూ.2లక్షలు గౌరీశ్వరరావుకు ఇచ్చానని, ఆ వ్యక్తి స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా, డబ్బు తిరిగి చెల్లించకుండా తిప్పుతున్నాడని ఫిర్యాదు చేశారు.

● విజయనగరంలోని కేఎల్ పురానికి చెందిన పోలా ఈశ్వరరావు.. తాను 2008లో ఉద్యోగ విరమణ చేశానని, తన కుటుంబసభ్యులు పెన్షన్ బుక్, ఏటీఎం కార్డు తీసుకుని ఇవ్వడం లేదని, ఈ విషయమై చర్యల తీసుకోవాలని కోరారు.

● కొత్తవలసకు చెందిన సూరిబాబు.. పార్కింగ్ గార్డుగా కొట్నాన నాగభూషణ్ వద్ద పని చేస్తున్నానని.. తనకు కనీస జీతం ఇవ్వడం లేదని, అనారోగ్యంతో ఇటీవల సెలవు పెట్టగా, తన స్థానంలో వేరే వ్యక్తిని నియమించారని ఫిర్యాదు చేశారు.

● ఫిర్యాదుదారులను స్వయంగా విచారించిన ఎస్పీ.. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు చేపట్టిన చర్యలు తనకు నివేదించాలని సూచించారు.



ఫిర్యాదుదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్పీ పాలరాజు

అర్జీలను పరిష్కరించండి

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం : గిరిజనుల అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ.. అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన గిరిమిత్ర సమావేశ మందిరంలో గ్రీవెన్స్ నిర్వహించారు.

వినతులివే..

● కురుపాం మండలం ఈతమానుగూడ కాలనీకి చెందిన బిడ్డిక ఈశ్వరరావు .. తదితరులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ● కురుపాం మండలం బండిగూడ గ్రామస్థులు బి.రంగారావు తదితరులు బోరుబావిని మంజూరు చేయాలని విన్నవించారు. ● సాలూరు మండలం పెదపదం పంచాయతీ పాలమామిడివలసకు చెందిన తాడంగి సోమయ్య ట్రైకార్ రుణం మంజూరు చేయాలని వినతి అందజేశారు. ● కురుపాం మండలం శారదాపురానికి చెందిన బిడ్డిక అడ్డ ఇల్లు బిల్లు మంజూరు చేయాలని కోరారు. ● కొమరాడ మండలం పూడేసుకు చెందిన నిమ్మక వీరయ్య.. తన కుమారుడు విద్యుదాఘాతానికి గురై నెల రోజులైందని, వైద్యానికి ఆర్థికసాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో వీఎస్ ప్రభాకరరావు, డీడీ నారాయణుడు, టీడబ్ల్యూ ఈఈ కుమార్, వివిధ శాఖల సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



వినతిపత్రాలు స్వీకరిస్తున్న పీవో లక్ష్మీశ

అమ్మ పాలు అమృతం



● తల్లిపాలలో పోషక విలువలు
● కొద్దిపాటి జాగ్రత్తలతో పరిపూర్ణ ఆరోగ్యం
● నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

(విజయనగరం)

'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడి పురాతన కాలం నుంచి వస్తున్నప్పటికీ... ఇది ఎప్పటికీ నిత్య నూతనమైనదే. ఎంత ఐశ్వర్యమున్నా మనిషి ఆరోగ్యంగా లేకపోతే అంతా శూన్యమే. అంతటి ప్రా ధాన్యమున్న ఆరోగ్యానికి 'అమ్మే' ప్రధాన బిందువు. అమ్మ ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామరక్ష. ఈ సృష్టిలో కల్తీకి ఆస్కారం లేనివి తల్లిప్రేమ... తల్లి పాలు. బిడ్డకు జన్మనిచ్చిన అమ్మ ఆ క్షణంలోనే మరో జన్మ ఎత్తినట్టే. తన బిడ్డ ఆరోగ్యం కోసం ఎంతో పరితపిస్తుంది. బిడ్డ పుట్టిన తర్వాత ఆరోగ్యంగా ఉండాలనుకోవడం కంటే.. తన కడుపులో పిండం పడినప్పటి నుంచి తాను ఆరోగ్యంగా ఉం డే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటే... బిడ్డ ఈ లోకంలోకి వస్తూనే పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకుంటాడని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో తల్లిపాల విశిష్టత, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు ఎన్నో ఉంటాయి. ఆ విషయాలపై ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం..

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ముఖ్యంగా తల్లిపాలలో కొలస్ట్రాం (బిడ్డ జన్మించిన వెంటనే పసుపు పచ్చని రంగులో ఉండే వి) అనే పోషక విలువలతో కూ డిన పాలు తాగితే బిడ్డకు ఎం తో శ్రేష్ఠం. బిడ్డకు వ్యాధి నిరోధ క శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటాడు. శిశువుకు ఎన్ని రకాల పోషకాహారా లు పెట్టినా తల్లిపాలకు సాటిరా వు. తల్లిపాలు తాగడం వల్ల ఐక్యూ (తెలివితేటలు) పెరుగుతుంది. దీని వల్ల తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది.

బాలింతలు పాటించాల్సినవి..

బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు శిశువుకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. పరిశుభ్రతను పాటిస్తూ... ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. క్రమం తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి రుగ్మతలను నివారించవచ్చు. ఆరు నెలల వరకూ బిడ్డ బరువు ప్రతి నెలా తెలుసుకోవడం మంచిది. బిడ్డకు క్రమం తప్పకుండా వ్యాధి ని రో ధక టీకాలు వేయించాలి. ఐదు రకాల వ్యాధులను నివారించగలిగే పెంటావలెంట్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి.

ఆహార నియమాలు...

రోజూ, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం ఉంటారు. పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తినడం వల్ల పోషకాహార లోపం తలెత్తదు. వేరుశెనగ, బెల్లం ఉండలు తీసుకుంటే మంచిది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి.

గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గర్భిణి అని నిర్ధారణ కాగానే మొదట తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలి. అక్కడ అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. ఆహారం ఒకేసారి ఎక్కువ మోతాదులో తీసుకోకుండా తక్కువగా ఎక్కువసార్లు తీసుకోవాలి. అయోడైజ్ ఉప్పును వాడడం మంచిది. రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మందులు కనీసం వంద రోజులు వాడాలి. ధనుర్వాతం నివారణకు రెండు టీటీ ఇంజక్షన్లు, కనీసం ఐదుసార్లు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి. వీలైనంత మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలి. తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవించాలి.

● జలుబు... జ్వరాన్ని నిర్లక్ష్యం చేయొద్దు
● చిన్నారులకు పొంచి ఉన్న న్యూమోనియా ముప్పు
● వర్షాకాలంలో జాగ్రత్తలు అవసరం ● వైద్యుల సలహాలు పాటించడం ఉత్తమం

మహమ్మారి.. జాగ్రత్త మరి!



(విజయనగరం)

జలుబు.. జ్వరం.. ఆయాసం.. దగ్గు... ఇవన్నీ సాధారణ లక్షణాలే. కానీ ఇవి పిల్లలకు వస్తే.. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఆలస్యం చేస్తే చిన్నారులు న్యూమోనియా మహమ్మారి బారిన పడే అవకాశం ఉంది. వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాథమికంగా నిర్మూలించడం సులువు. జాప్యం చేస్తే ఏకంగా ప్రాణం మీదికే వస్తుంది. నాలుగు దశల్లో ఈ మహమ్మారి దాడి చేయగా.. తొలి రెండు ఫర్వాలేదు. మూడో దశలో శతశాతం నయమవుతుంది. నాలుగో దశ ప్రమాదకరం. 90 శాతం ప్రాణాలు దక్కేపరిస్థితి ఉండదు. అందుకే పై లక్షణాలు కనిపించిన వెంటనే చిన్నారులను వైద్యులకు చూపించడం ఎంతో శ్రేయస్కరం.

అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో ప్రారంభమై చలికాలం వరకు (జూన్ నుంచి డిసెంబరు) సుమారు ఏడు నెలల పాటు న్యూమోనియా పిల్లలను వేధిస్తూ ఉంటుంది. ఆస్పత్రులకు వచ్చే కేసుల్లో 70 శాతం ఈ మహమ్మారి బారినపడినవారే. ప్రభుత్వ ఆస్పత్రులే కాదు. ప్రైవేటు చిన్నపిల్లల ఆస్పత్రులు సైతం నిమోనియా బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఈ సీజన్‌లో జలుబు, దగ్గు, జ్వరం, ఆయాసం, వంటివి చిన్నారులకు ప్రబలితే.. చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రధాన లక్షణాలివీ...

దగ్గు.. జలుబు.. జ్వరం.. ఇవి సాధారణ లక్షణాలు. రెండోదశలో ఆయాసం, పాలు తాగకపోవడం, శ్వాసపీల్చే సమయంలో డొక్కలు, ఛాతీ ఎగిరేయడం మూలగడం.. పెదాలు.. గోర్లు నీలి రంగులోకి మారడం ముక్కుపుటలు అదరడం.




ఇలా గుర్తించాలి..

వీటితో పాటు శ్వాసరేటు కీలకం. సాధారణ శ్వాస రేటు ఎలా ఉండాలంటే.. పుట్టిన శిశువు మొదలుకుని రెండు నెలల వరకు నిమిషానికి 60 సార్లు, 2 నుంచి 12 నెలల వరకు 50 సార్లు, ఏడాది నుంచి ఐదేళ్ల వరకు 40 సార్లు శ్వాస పీల్చుకొని వదిలేయాలి. ఇంతకంటే ఎక్కువ శ్వాస రేటు ఉంటే నిమోనియా ఉన్నట్లు గుర్తించాలి. ఈ జబ్బుతీవ్రమైతే కనీసం 30శాతం మంది మృత్యువాత పడే అవకాశం ఉంది. రెండు వారాల కన్నా ఎక్కువుగా ఆ లక్షణాలు ఉంటే దీర్ఘకాలిక జబ్బుగా(క్రానిక్) గుర్తిస్తారు.

చిన్నారుల విషయంలో అజాగ్రత్తగా ఉండకూడదని, చిన్న సమస్య వచ్చిన వెంటనే దగ్గరలోని వైద్యున్ని సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. జలుబు, జ్వరం వంటివాటికి వైద్యుని సలహా మేరకు మందులు వాడాలన్నారు. ఆముదం, వాము నీరు వంటి వాటిని నోటిలో వేస్తే శ్వాసకోశ రుగ్మతలు వచ్చే ప్రమాదముందని చెబుతున్నారు. స్వచ్ఛమైన, కాచి చల్లార్చిన నీటినే పిల్లలకు వాడాలని సూచిస్తున్నారు.

జాగ్రత్తలే ఆరోగ్యానికి రక్ష

● పిల్లలకు ఆరునెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. ● ప్రభుత్వం నిర్దేశించిన టీకాలను విధిగా వేయించాలి. ● తల్లిపాలు లేని బిడ్డలకు పోతపాలు తాగించకూడదు. కప్పు లేదా స్పూన్ ఉగ్గు గిన్నె ద్వారా తినిపించాలి. ● బిడ్డకు పాలు తాగించే సమయంలో తల్లి పరిశుభ్రంగా ఉండాలి. పోతపాలు పోసే గిన్నె పరిశుభ్రంగా ఉండాలి. లేదంటే విరేచనాలు అవుతాయి. ● పిల్లలకు పౌష్టికాహారం బాగా పెట్టాలి.● వయసుకు తగ్గట్టు బరువు, ఎత్తు ఉండేలా చూసుకోవాలి.





యంత్రాలతో కాలువ తవ్వుతున్న దృశ్యం

విజయ గాథ

వివాదాలు దాటి... విరాళాలు పోగుచేసి!

● తోటపల్లి పిల్ల కాలువకు ప్రత్యామ్నాయం ● యంత్రాలతో కాలువ తవ్వకం
● రెండొందల ఎకరాలకు సాగునీరందే వీలు ● ఆదర్శంగా నిలిచిన మెట్టపల్లి రైతులు

విధానాలు మంచివైతే... వివాదాలు అడ్డు కావని నిరూపించారు మెట్టపల్లి రైతులు. తోటపల్లి పిల్ల కాలువల విషయంలో భూ సేకరణ వివాదం కొనసాగుతుండగానే.. మరోవైపు వివాదాల జోలికి వెళ్లకుండా... అధికారుల్ని తపుబట్టే ప్రయత్నమేదీ చేయకుండాతమ పొలాలకు నీరందించాలనుకున్నారు. సకాలంలో ఉభాల పని ముగించాలని సంకల్పించారు. తోటపల్లి ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన పిల్ల కాలువ డిజైన్‌ను తాత్కాలికంగా పక్కన బెట్టి ప్రత్యామ్నాయ కాలువ తవ్వకం కోసం పథకాన్ని రచించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా పొలాలకు తోటపల్లి నీరందించడానికి మార్గం సుగమం చేశారు.

(చీపురుపల్లి రూరల్)

చీపురుపల్లి మండలంలోని సుమారు పది వేల ఎకరాలకు తోటపల్లి కుడి ప్రధాన కాలువ ద్వారా నీరందాల్సి ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధుల హామీ మేరకు కుడి ప్రధాన కాలువకు అధికారులు నీరు విడుదల చేసినప్పటికీ, చెరువులు, పొలాలకు అనుసంధానం చేసే పిల్ల కాలువల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంతో చీపురుపల్లిలో ఈ ఖరీఫ్‌కు తోటపల్లి నీటి విడుదల ప్రశ్నార్థకంగా మారింది. అన్ని గ్రామాలతో బాటు మెట్టపల్లి రైతులు కూడా తోటపల్లి ద్వారా తమ పంచాయతీ పరిధిలోని వందలాది ఎ కరాలకు సాగునీరు అందుతుందని ఆశ ప డ్డారు. ఈ మేరకు అధికారులు రణస్థలం బ్రాంచి కెనాల్ నుంచి మెట్టపల్లి రాతిచెరువు కు పిల్ల కాలువ తవ్వకాన్ని ప్రారంభించారు. కొంతవరకూ కాలువ పనులు పూర్తి చేసి, అలజంగి-ముల్లుపేట గ్రామాల మధ్య శ్రీకా కుళం వెళ్లే రోడ్డులో పైపులు కూడా బిగించా రు. ఈ సమయంలో కొంతమంది రైతులు అడ్డు తగలడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో పిల్ల కాలువ ద్వారా మెట్టపల్లి చెరువులకు నీరందించాలన్నఅధికారుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. భూ సేకరణలో తలెత్తిన వివాదం అడ్డంకిగా మారడంతో అనుకున్నది జరగలేదు. దీంతో తోటపల్లి ఇంజినీరింగ్ అధికారులు కూడా సమస్య పరిష్కారం కాక తలలు పట్టుకున్నారు. ఇక అక్కడితో కాలువ పనులు ముందుకు సాగలేదు. దీంతో మెట్టపల్లి రాతి చెరువుకు నీరివ్వడం సాధ్యపడలేదు. సుమారు రెండు వందల ఎకరాల ఆయకట్టున్న రాతిచెరువుకు నీరందని పరిస్థితి తలెత్తడంతో రైతులు అయోమయంలో పడిపోయారు. అయితే, అనుకోకుండా తలెత్తిన ఈ సమస్యకు తామే పరిష్కారం చూపించాలని, ఎలాగైనా సాగునీరు సాధించి తీరాలని అనుకున్నారు. వెంటనే రైతులంతా చర్చించుకొని పిల్ల కాలువ పనులు నిలిచిపోయిన స్థలంలోనే రోడ్డు పక్కన మరో కాలువను తవ్వడం ద్వారా తమ సమస్య పరిష్కారం కాగలదని పనులకు ఉపక్రమించారు. ఇదే విషయాన్ని తోటపల్లి జేఈ రజనికి కూడా వివరించారు. రైతుల ప్రతిపాదనకు ఆమె కూడా అంగీకారం తెలపడంతో రోడ్డు పక్కనే వివాదం లేని స్థలంలో వెంటనే కాలువ తవ్వకాన్ని పూర్తి చేశారు. రణస్థలం బ్రాంచి కెనాల్ నుంచి అధికారికంగా తవ్విన పిల్లకాలువకు రైతులు తవ్విన కాలువను అనుసంధానం చేసి మెట్టపల్లి రావిచెరువుకు నీరు మళ్లేందుకు మార్గం సుగమం చేశారు. దీంతో ఈ చెరువు కిందనున్న సుమారు రెండొందల ఎకరాల ఆయకట్టు రైతుల చూపిన చొరవ కారణంగా త్వరలో సస్యశ్యామలం కానుంది. రైతులు తీసుకున్న నిర్ణయం ఇటు ఆయకట్టుదారులకు సాగుపై భరోసా కల్పించగా, అటు అధికారులకు తాత్కాలికంగా తలనొప్పిని తప్పించింది.

అధికారులూ సహకరించారు



మా ప్రతిపాదనకు అధికారులు కూడా సహకరించారు. భూ సేకరణ విషయంలో వివాదం నడుస్తుండటంతో పిల్ల కాలువ పనులు ఎప్పుడు పూర్తవుతాయో చెప్పలేం. ఈ లోగా పంటకు తీరని నష్టం జరుగుతుంది. ఈ కాలువకు తోటపల్లి పిల్ల కాలువను అనుసంధానం చేసేస్తే చాలు. సాగునీటికి లోటుండదు.

- మీసాల పాపినాయుడు, టీడీపీ నేత, మెట్టపల్లి

పిల్ల కాలువలు ఎప్పుడో?



తోటపల్లి పిల్ల కాలువ పనులు త్వరలోనే పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికీ భూ సేకరణ కొలిక్కి రాలేదు. పిల్ల కాలువను నమ్ముకుంటే ఉభాలు జరగవు. అందుకే గ్రామంలోని రైతులంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నాం.

-చందక గురునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు, మెట్టపల్లి.



రావిచెరువు కిందనున్న ఆయకట్టు

తాగితేనే ఆరోగ్యం



(బొండపల్లి)

మృదువైన మనిషిని .. సున్నితమైన మనసు కలిగిన మహిళను తేనెలాంటి మనసని వర్ణిస్తాం. అలాంటి తేనె తీపిదనం, అందులో పొందే మధురదనం.. అమృతాన్ని మరిపించే దివ్య ఔషధం చెప్పలేనివి. ఇందులో ఉండే ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయనేది నిపుణుల మాట.. ఆయుర్వేదం, అల్లోపతి, హోమియోపతి తేడా లేకుండా అన్ని రకాల వైద్యులకు ఇది అవసరం. ఈ నేపథ్యంలో తేనెలో రకాలు, మనకు చేసే మేలుపై కథనం. చక్కెర తి య్యగా ఉంటుంది. కానీ ఆరోగ్యానికి హానికరం, తేనె కూ డా తియ్యదనమే, కానీ ఔషధ భరితం. ఎందుకంటే పూలల్లో మకరందం, పుప్పొడి పరిమళం కలగలిపిన అమృతమైన రుచి దీని సొంతం. తేనెలోని పోషకాలు, ఔషధగుణాలు మనకెంతో మేలు చేస్తాయి.

పోషకాల ఖజానా

పోషకాల లేమితో బాధపడే వారికి తేనె ఉపయోగకరం దీంట్లో విటమిన్ సి, ఐరెన్, ప్రొటీన్లు, కాల్షియం, జింక్, సోడియం, పాస్ఫరస్, అమైనోఆమ్లాలు వంటి పోషకాలు విరివిగా లభిస్తాయి. వీటితో పాటు గ్లూకోజ్ -31 శాతం, ఫ్రక్టోజ్ 38 శాతం, అడ్మినిస్ట్రేషన్ లెక్కల ప్రకారం ఒక టేబుల్ స్పూన్ తేనెలో 15 క్యాలరీలు తేలికగా గ్లూకోజ్‌గా మారిపోయి సులభంగా జీర్ణమవుతాయి. అందుకే అథ్లెట్లకు తేనె తక్షణ శక్తిగా ఉపయోగపడుతుంది.

ఔషధ గుణాలెన్నో...

తేనెను నిత్యం వినియోగిస్తే హృద్రోగం దరిచేరదు. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సి మెఫినో లిప్, ఫ్లేవనాయిడ్, పాలీపినిక్ యాంటీ ఆక్సిడెంట్లు మేలుచేస్తాయి. అలానే తేనెను నిమ్మరసం, దాల్చిన చెక్క పొడిని గోరువెచ్చని నీళ్లలో కలుపుకుని పరిగడుపున తీసుకుంటే బరువు తగ్గుతారు. ముడితేనె ఇన్సులిన్ శాతాన్ని క్రమబద్ధీకరిస్తుంది. శరీరంలో ఉన్న కొవ్వును త్వరగా కరిగిస్తుంది. రక్తంలో ఉన్న చక్కెర నిల్వలు తగ్గకుండా చూస్తుంది. వ్యాయామం తరువాత తీసుకుంటే అలసట మాయం చేస్తుంది. ఇందులోని ఏంటీ బాక్టీరియల్ యాంటీ ఫంగల్ గుణాలు యాంటీసెప్టిక్ గా పనిచేస్తున్నట్లు పరిశోధకులు తేల్చారు. తేనె శ్వాసకోశ వ్యాధులు, గాయాలు మధుమేహ నివారణకు, పొట్టకు సంబంధించిన వ్యాధుల నివారణకు సంజీవనిలా ఉపయోగపడుతుంది.

సౌందర్యానికి సోపానం

చర్మ సౌందర్యానికి తేనె కీలకంగా పనిచేస్తుంది. మచ్చల్ని మాయం చేయడంలో దీనికి మించినది లేదు. తేనెను ముఖానికి ప్యాక్‌గా వేసుకుంటే చర్మం పునరుజ్జీవనం పొందుతుంది. ఇది సహాయ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఎండిన చర్మానికి నిగారింపును ఇస్తుంది. పెదవులపై పగళ్లు నివారిస్తుంది. పొడిబారిన జట్టును మృదువుగా మారుస్తుంది. ఇన్ని సుగుణాలుండే తేనెను భావకవులు ఎన్నో రకాలుగా వర్ణించారు. అందుకే మం చి మాటలను తేనే పలుకులంటారు.



తేనెతో నిండైన ఆరోగ్యం

మీ కోసం

తేనె నాణ్యత గుర్తించండిలా



ఒకేరకం పూల వినియోగం కన్నా వివిధ జాతుల పూల వినియోగంతో తేనె నాణ్యత పెరుగుతుంది. ముదురు రంగులోకి మారితే అందులో ఉండే సహజంగా ఉండే కొన్ని గుణాలు కోల్పోయినట్టు గుర్తు. తేనెలో నీటి శాతం పరీక్షించేందుకు రిఫ్రాక్టోమీటర్‌తో కొలవచ్చు. నీటి శాతం 19 దాటితే త్వరగా పులుస్తుంది. మూసపద్ధతిలో గుర్తించాలన్నా తేనెను పైకి తీస్తే వేగంగా కిందకి జారుతుంది. దీని వలన మేలు చేసే బాక్టీరియా, విటమిన్ ఎంజైమ్ హరించుకుపోతాయి. వేసవిలో సేకరించిన తేనె మంచి నాణ్యత కలిగి ఉంటుంది. పసుపు, బూడిద, ముదురు కాఫీ, నలుపు రంగుల్లో కాకవర్ణరహితంగా మార్కెట్‌లో లభిస్తున్నాయి. యూకలిప్టస్, నిమ్మజాతి, పూల నుంచి సేకరించిన తేనె ఘాటైన రుచి, వాసన కలిగి ఉంటుంది.

జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా మోహన్ కుమార్



విజయనగరం లీగల్: జిల్లా వినియోగదారుల ఫోరం నూతన అధ్యక్షుడిగా వి.మోహన్‌కుమార్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఈయన ఒంగోలు జిల్లా అదనపు జడ్జిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ విజయనగరంలో జిల్లాలో గతంలో మొబైల్ కోర్టు ఏపీపీగా, పార్వతీపురం, బొబ్బిలి లోనూ పనిచేశానని చెప్పారు. వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెరగాల్సివుందని తెలిపారు. విద్యుత్, టెలికాం, విద్య, వైద్య, రైల్వే, రవాణా, విత్తన, తదితర సమస్యలు, వ్యాపార ప్రకటనల వల్ల నష్టం కలిగిన ఈ చట్టం ద్వారా ఆయా సంస్థల నుంచి తగిన పరిహారం పొందే అవకాశముందన్నారు.

మహిళల అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక చట్టం

● రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి



చీపురుపల్లి రూరల్: మహిళల అక్రమ రవాణాను అరికట్టేందుకు దేశ వ్యాప్తంగా ఒక చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. సోమవారం ఆమె చీపురుపల్లిలోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. దేశ రాజధాని ముంబైలో గత నెల 27, 28 తేదీల్లో అంతర్జాతీయ స్థాయిలో సదస్సులో రాష్ట్రం తరపున హాజరయ్యానని తెలిపారు. మహిళల అక్రమణ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ న్యాయసంస్థ పని చేస్తోందన్నారు. దీనికి గ్యారీ గోగన్ సీఈఓగా వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలో రెండు కోట్ల పది లక్షల మంది మానవ అక్రమ రవాణా బాధితులున్నట్లు గుర్తించారన్నారు. దేశంలో 80లక్షల మంది వేశ్య వృత్తిలో ఉన్నారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని వివిధ వృత్తుల్లో పనిచేసేందుకు వయో పరిమితి ఉందన్నారు. 30 సంవత్సరాల లోపు వారు గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు చట్టాలు అనుమతించబోవని ఆమె చెప్పారు.

ఎట్టకేలకు!

● బాల నేరస్తుల కోర్టు భవనాలకు రూ.20లక్షలు మంజూరు
● కొత్త ధర్మపురి పాఠశాలలో ఏర్పాట్లు
● ప్రారంభమైన రక్షణగోడ, కంచె నిర్మాణ పనులు



ప్రహరీ నిర్మాణం పూర్తయిన దృశ్యం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

బాల నేరస్తుల కేసులు పరిష్కారానికి విజయ నగరంలో ప్రత్యేకంగా కోర్టును ఏర్పాటు చేసినా భవన సదుపాయాలు లేక ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. దీంతో ప్రభుత్వం కోర్టు భవనాల నిర్మాణా నికి నిధులు మంజూరు చేసింది. వారానికి ఒకరోజైన శుక్రవారం మాత్రమే ఈ కోర్టు పని చేస్తుంది. నేరం చేసినట్టు అనుమానించి కోర్టుకు వచ్చిన వారికి రిమాండ్ ఇవ్వకముందు వారిని సురక్షితంగా ఉంచే దుకు ఇదివరకు అవకాశం ఉండేది కాదు. దీంతో వీరిని విశాఖలోని బాల నేరస్తుల గృహానికి పంపించే వారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం పట్ట ణంలోని ఓపాఠశాల భవనంలో ఉంచేందుకు ఆదే శాలు జారీ చేసింది. కొత్త ధర్మపురిలోని మండల పరిషత్ పాఠశాలలో తగినంత విద్యార్థులు లేని కార ణంగా పాఠశాలను ఎత్తివేశారు. దగ్గరలోని మరో పాఠశాలలో విలీనం చేయడంతో పాటు ఇక్కడున్న విద్యార్థులను తరలించారు. దీంతో పాఠశాల భవ నాలు, మైదానం ఖాళీగా ఉంది. దీన్ని గుర్తించిన గత కలెక్టర్ ఎం.ఎం.నాయక్ ఈ భవనంలో జువెనల్ కోర్టు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. కొత్త ధర్మపురిలోని మండల పరిషత్ పాఠశాలలో ప్రత్యేక కోర్టు భవ నాల కోసం ప్రభుత్వం రూ.20లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో భవ న నిర్మాణాలు, పాత పాఠశాల భవనాలు మరమ్మతులు చేపడుతున్నారు. భవనాల చుట్టూ ప్రహరీ, ముళ్ల కంచె నిర్మాణ పనులు ప్రస్తుతం విస్తృ తంగా జరుగుతున్నాయి.



బాల నేరస్తుల కోసం 1987లోనే బాలల సంక్షేమం, సంస్కరణల శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పట్లో బాలనిందితులు, నేరస్తులను జిల్లాలో గుర్తించి పోలీసులు కేసులు నమోదు చేసి హైదరాబాద్‌లోని బాల నేరస్తుల కోర్టులో హాజరుపర్చేవారు. తదుపరి రాజమండ్రిలో ఏర్పాటు చేశారు. 2000 ఏడాదిలో జిల్లాలో ప్రత్యేకంగా బాల నేరస్తుల కేసులను పరిష్కరించేందుకు కోర్టును ఏర్పాటు చేశారు. అదే ఏడాది నుంచి వీటి అగ్రహారంలోని మహిళా ప్రాంగణంలో కోర్టును ఏర్పాటు చేశారు. 2015-16లో సొంత భవనాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా కొత్త ధర్మపురిలో మండల పరిషత్ పాఠశాల ఖాళీ భవనాలు, స్థలాన్ని అందించారు. ప్రతి శుక్రవారం ఈ ప్రాంగణంలో కోర్టు నిర్వహిస్తారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం కోర్టు ఉంటుంది. ఆరోజున వాయిదాకు సంబంధించిన కేసుల వాదనలు జరుగుతుంటాయి. ప్రస్తుతం ఈ కోర్టు పరిధిలో 45కేసులు ఉన్నాయి. ఈ కేసుల్లోని అనేక మంది బెయిల్‌పై ఉన్నారు. కోర్టు కేసు రోజున వీరు హాజరవుతుంటారు. మరో 10 కేసులు నమోదు స్థాయిలో ఉన్నాయి. 18 ఏళ్లలోపు కేసులన్నీ ఈ కోర్టు పరిధిలోకి వస్తున్నాయి.

చైనా వస్తువులను బహిష్కరించండి

● స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధి నరసింహం ● 15 వరకు ఇంటింటా ప్రచారం

రింగురోడ్డు: చైనా వస్తువులను బహిష్క రించాలని స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధి, భారతీ విద్యాకేంద్రం ఛైర్మన్ జి.ఎస్.ఎ.నర సింహం విద్యార్థులను కోరారు. సోమవారం స్థానిక మహారాణిపేటలో గల విజ్ఞాన భారతీ పాఠశాలలో చైనా వస్తువుల వ్యతిరేక ఉద్యమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ 2015-16 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం చైనాకు రూ.58,500 కోట్లు విలువైన వస్తువు లు ఎగుమతి చేస్తోందని తెలిపారు. మనం ముడి సరుకులు ఎగుమతి చేస్తే వారు ఉత్పాదనలు తయారు చేసి భారతదేశానికి దిగుమతి చేస్తున్నారని తెలిపారు. చైనా వస్తువుల వల్ల దేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్ర మలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయన్నారు. దీనివల్ల ఎంతోమంది భారతీ యులు నిరుద్యోగులవుతున్నారని తెలిపారు. ఇప్పటికే భారత ప్రభుత్వం కొన్ని రకాల వస్తు వులను చైనా నుంచి దిగుమతిని నిషేధించా యన్నారు. మనం కొనుగోలు చేసే చైనా వస్తు వులు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుం దని తెలిపారు. చైనా మన దేశాన్ని ఆక్రమిం చుకోవడమే గాకుండా పాకిస్తాన్‌కు సహకరి స్తుందన్నారు. చైనా వస్తువులు పర్యావరణా నికి ఎంతగానో హాని చేస్తాయని తెలిపారు. ఆర్ఎస్ఎస్ విభాగం సంఘచాలక్ డీవీవీ కృష్ణంరాజు మాట్లాడుతూ చైనా నుంచి దిగు మతయ్యే వస్తువులను నిషేధించాలన్నారు. చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగా హన కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ సీహెచ్‌వీ రమణమూర్తి, సెంట్రల్ కన్వీనర్ చలాప్రగడ అరుణ, శ్రీనివా స సేవా సంఘం అధ్యక్షుడు చెరుకూరి శ్రీధర్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

న్యాయం చేసే వరకు పోరాటం

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.రాజశేఖర్



అల్లూరి చిత్రపటానికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘ ప్రతినిధులు

పార్వతీపురం టౌన్: నాణ్యమైన విద్య, ఉపాధి గిరిజనుల హక్కని, గిరిజన విద్యార్థు లకు న్యాయం చేసేవరకు పోరాటం చేస్తా మని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.రాజ శేఖర్, ఏజెన్సీ యువజన సంఘం జిల్లా అధ్య క్షుడు కె.రామస్వామిలు డిమాండ్ చేశారు. సోమవారం పార్వతీపురం నాలుగురోడ్ల కూడలి వద్ద గల అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళా శాలలు ప్రారంభమై 50రోజులైనా అధ్యా పకుల పోస్టులు భర్తీ చేయకపోవడం విచార కరమన్నారు. పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పుస్తకాలు సరఫరాలో విద్యాశాఖ విద్యాశాఖ విఫలమయ్యిందని తెలిపారు. నాణ్యత లేని చదువులతో ఉద్యోగాలకు పోటీ పడమంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 2.40లక్షల ఉద్యోగాలకు సంబంధించిన ఖాళీలు ఉన్నాయని, వాటి భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా పోరాడితే పోలీసులు అరెస్టు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇసుక విధానం అమలు

● సీఎస్‌కు వివరించిన కలెక్టర్ వివేక్ యాదవ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, తదితర శాఖల అధికారులు

కలెక్టరేట్: జిల్లాలోని ఇసుక పాలసీ ప్ర కారం పారదర్శంగా ఆర్డర్లు ప్రకారం అవసర మైన వారికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ వివేక్ యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా అధికారులతో సోమవారం రాత్రి ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి దినేష్‌కుమార్ వీడియో కాన్ఫె రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇసుక సరిహద్దు రాష్ట్రాలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీ సుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సాధికారిత సర్వేలో 1.20 లక్షల మందికి ఇళ్లు లేవని ఉన్న డేటాను పరిశీలన చేసి నిర్ధారణ చేయాలన్నారు. ఈనెల 10వ తేదీ వరకూ గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. బెల్ట్ షాపులకు లిక్కరు సర ఫరా చేసే మద్యం షాపుల లైసెన్సులు రద్దు చేయాలన్నారు. జన్మభూమిలో వచ్చిన విన తులను తక్షణం పరిష్కరించాలని చెప్పారు. జాతీయ రహదారి, రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులకు భూసేకరణ వేగవంతం చేయాలని సూచిం చారు. తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమం విజ యవంతం చేయాలని అన్నారు. 9 నెలలు నుంచి 15 సంవత్సరాలు వయస్సు గల పిల్ల లుకు టీకాలు వేయించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ బల్క్ ఇసుక ఆర్డరు వచ్చినప్పుడు సరఫరాకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసి వారి ఆమోదంతో ఇసుక సర ఫరా చేస్తున్నామని సీఎస్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ పాలరాజు, సీపీవో విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో పద్మజ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

10న పీఎఫ్ లోక్ అదాలత్

విజయనగరం టౌన్: విజయనగరంలోని పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఈ నెల 10న లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ ఎస్.నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎఫ్ క్లెయిమ్‌లకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా లోక్‌అదాలత్‌లో తెలియజేయవచ్చన్నారు. అలాగే ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలను ఈ అదాలత్ దృష్టికి తీసుకువెళ్తే వాటిని పరిష్కరిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105^{th} Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14^{th} President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**

    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 382

పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 29 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.

వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576

ఎంపిక: రాత పరీక్ష ద్వారా

రాత పరీక్ష: సెప్టెంబరు 10న

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19

చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand

వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 25

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వేతనం: నెలకు రూ.21,000

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా

పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: 300

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18

చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307

వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమోని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమోని డై సల్ఫైడ్
సి) ఆంటిమోని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమోని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్ఫరస్ బి) ఎర్ర ఫాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నొలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

నోటిఫికేషన్స్

బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ఏజెన్సీ విద్యా సంస్థలు బంద్

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సోమవారం విద్యా సంస్థల బంద్ పాటించారు. ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం పిలుపు మేరకు ఈ బంద్ చేశారు. ఈ సందర్భంగా భద్రగిరి నుంచి గుమ్మలక్ష్మీపురం వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఏఎన్ఎంలను నియమించడం, మెనూ అమలు, ఉపాధ్యాయుల కొరత, తదితర సమస్యలను పరిష్కరించాలని బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం తగదు

బీవీ పురం (గరుగుబిల్లి): స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో జి.పార్వతి కోరారు. సోమవారం బీవీ పురం, రాయిందొరవలస గ్రామాల్లో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓడీఎఫ్ పంచాయతీలుగా ఎంపిక చేసిన గ్రామాల్లో శత శాతం నిర్మాణాలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి 50 శాతం పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మండలం మొత్తంపై నిర్మాణాలకు అవసరమైన జాబితాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్టు చెప్పారు. ఇప్పటివరకు పంచాయతీల్లో మొదటి విడత 1,705, రెండో విడత 1,149 మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించినట్టు చెప్పారు. ఇప్పటికే గొట్టివలస, కొంకడివరం, దళాయివలస పంచాయతీల్లో శత శాతం పూర్తయ్యాయన్నారు. మరికొద్ది రోజుల్లో బీవీ పురం, రాయిందొరవలసలలో పూర్తి కానున్నాయన్నారు. కొత్తూరు, కొత్తపల్లి, శివ్వాం, నాగూరు, తోటపల్లి, రావుపల్లి గ్రామాల్లో వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో సర్పంచ్ బొత్స శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.


బీవీ పురంలో సూచిస్తున్న ఎంపీడీవో పార్వతి

ఉపాధి వేతనాల కోసం ధర్నా

జియ్యమ్మవలస: కర్ర కాలి, కడుపు మాడి ఉపాధి పనులు చేశాం.. నెలల తరబడి బిల్లులందకపోతే మా గతేంటి..? మా బిల్లులు ఎప్పుడు ఇస్తారు చెప్పండి అని ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు కె.సీతారాం ఆధ్వర్యంలో ఉపాధి వేతనదారులు ధర్నాకు దిగారు. వెంటనే అందుబాటులో ఉన్న ఏపీవో రెడ్డి సురేష్‌కుమార్ వచ్చి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీనిపై స్పందించిన ఏపీవో మండలంలో మొత్తం 26,505 మంది ఉపాధి వేతనదారులు ఉంటే, 21,086 మంది వేతనదారులకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)లో ఆధార్ సీడింగ్ కాలేదన్నారు. ఇలాంటి వారి బిల్లులు అందడంలో జాప్యం అవుతుందని వివరించారు. ఎంత వివరించినా వెళ్లకపోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని సరిదిద్దారు. నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీవో హామీ ఇవ్వడంతో వేతనదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.


ఏపీవోతో వాగ్వాదానికి దిగిన సీపీఎం నాయకులు సీతారాం, ఉపాధి వేతనదారులు

జన్మభూమిలో దరఖాస్తుల పరిశీలనకు సభలు

● ఎంపీడీవో పార్వతి

గరుగుబిల్లి: మండలంలో అర్హులకు గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరు చేయనున్నట్టు ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ అనంతరం మాట్లాడుతూ గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించేందుకు ఈ నెల 8వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 25 పంచాయతీల నుంచి 2,248 దరఖాస్తులు అందాయని, వీటిని పూర్తిస్థాయిలో పరిశీలించి మంజూరుకు మండల కమిటీకి ప్రతిపాదించనున్నట్టు చెప్పారు. గృహ నిర్మాణశాఖ ఏఈ దొనక చిరంజీవి మాట్లాడుతూ 25 పంచాయతీల పరిధిలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ బృందాల్లో ఎంపీడీవో, తహసీల్దార్, ఐసీడీఎస్, గృహ నిర్మాణశాఖ అధికారులు ఉంటారన్నారు. మండలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో 186, పీఎంఏవై పథకంలో 101 గృహ నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఇందులో సుమారు 60 వరకు పూర్తికా వచ్చాయన్నారు. మిగిలిన వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు గ్రామసభల నిర్వహణకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ధనుంజయ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కండ్యాన రాహుల్, సీనియర్ సహాయకులు గోర్లి రమేష్‌బాబు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న ఎంపీడీవో

గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై దృష్టి

గరుగుబిల్లి: గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌లో పలువురు వినతులు అందించారు. అనంతరం వీఆర్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతు సేవలో వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. రైతుల నుంచి రావలసిన నీటి తీరువా వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతుల భూ వివరాలను విధిగా ఆధార్‌తో అనుసంధానం చేయాలన్నారు. వెబ్ ల్యాండ్, పోలీ కేసులతో పాటు రేషన్‌కార్డుల్లో చేర్పులు, మార్పులకు వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ పి.శ్రీనివాసరావు, సీనియర్ సహాయకులు ఎస్.తిరుపతినాయుడు, ఏఎస్‌వో ఎస్.గౌరీశంకరరావు, గణేష్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


వినతులు పరిశీలిస్తున్న తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి

సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణరావు మృతి

కురుపాం: స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బంకురు లక్ష్మణరావు ఆకస్మికంగా మృతి చెందారు. పూతికవలసలో తన స్వగ్రామంలో ఆదివారం రాత్రి గుండె పోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందారు. లక్ష్మణరావు రెండు పర్యాయాలు పీఏసీఎస్ అధ్యక్షునిగా, గుమ్మిడిగెడ్డ చానల్ నీటి సంఘం అధ్యక్షునిగా చేశారు. లక్ష్మణరావు మృతికి టీడీపీ నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలియజేశారు.


లక్ష్మణరావు (ఫైల్)

పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం

గుమ్మలక్ష్మీపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న 12 మంది ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు దుశ్శాలువాలు కప్పి సన్మానించారు. వీరు పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలని కోరారు.


సన్మాన సభలో మాట్లాడుతున్న వక్తలు

తప్పకుండా వ్యాక్సిన్ వేయించండి

గరుగుబిల్లి: మిజిల్స్, రూబెల్ వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్.రజని, డాక్టర్ ఆర్‌వీ రేవతి సూచించారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రావివలస, గరుగుబిల్లి ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ప్రజాప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ జి.ఉషాసరస్వతి, వైస్ ఎంపీపీ డి.ధనుంజ యరావు మాట్లాడుతూ గ్రామాల్లో విధిగా 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి ఈ వ్యాక్సిన్లు వేయించేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎంపీహెచ్ఈవో బొత్స శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ వ్యాక్సిన్లు వేసేందుకు ఏడు బృందాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పాఠశాలలతో పాటు బడి బయట, అంగన్‌వాడీ కేంద్రాల్లో గుర్తించిన వారికి మంగళవారం నుంచి వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి, ఆసుపత్రి కమిటీ చైర్మన్ పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారులు

ఉపాధి బిల్లుల చెల్లింపునకు నేటి నుంచి గ్రామ సభలు

పార్వతీపురం: ఉపాధి హామీ వేతనదారులకు సక్రమంగా సొమ్ము చెల్లింపునకు గ్రామాల్లో మంగళవారం నుంచి సభలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి వేతనదారుని ఖాతాకు ఆధార్ కార్డు అనుసంధానం చేయించాలి. ఇప్పటికే జిల్లాలో అనేకమంది వేతనదారులకు వారి ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొంతమంది వేతనదారుల ఖాతాలు స్తంభించుకుపోవడం వంటి కారణాల వలన వేతనాలు చెల్లింపుల్లో జాప్యం అవుతుంది.

జిల్లాలో సుమారు 72,939 మంది వేతనదారుల ఖాతాలు పనిచేయకపోవడంతో వారికి చెల్లించవలసిన రూ. 4,09,34,395 నిలిచిపో యాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు బ్యాంకు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సంయుక్తంగా గ్రామసభలు నిర్వహించి వేతనదారుల ఖాతాలకు ఆధార్ అనుసంధానంతో పాటు లావాదేవీలు పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. దీంతో జిల్లాలో ఆగస్టు 1 నుంచి 11వ తేదీ వరకు అన్ని మండలాల్లో గల పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సమస్యల్లో ఎస్టీ వసతిగృహం విద్యార్థులు

శృంగవరపుకోట : ఎస్.కోట-పుణ్యగిరి రోడ్డులోని ఎస్టీ బాలుర వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఆర్.శ్రీను అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ వసతి గృహం వార్డెన్ విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. అసలు వసతిగృహానికి రావడం లేదని తెలిపారు. వసతిగృహం గదుల్లో లైట్లు లేవన్నారు. దీంతో విద్యార్థులు చీకట్లోనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా పలు ఇబ్బందులతో వారు సతమతమవుతున్నారని వాపోయారు. దీంతో వారు చదువులు సాగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యలను తీర్చాలని కోరారు. లేదంటే పోరాడతామని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. వసతిగృహాలలో సమస్యలు తీర్చి, మెనూ సక్రమంగా అమలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.

గ్రామాలపై దృష్టి సారించండి

● తహసీల్దార్ భాస్కరరావు

జియ్యమ్మవలస: గ్రామాల్లో సమస్యలపై రెవెన్యూ అధికారులు (వీఆర్‌వోలు) దృష్టి సారించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు ఆదేశించారు. సోమవారం ఆయన వీఆర్‌వోలతో సమావేశమయ్యారు. మ్యూటేషన్లపై దృష్టి పెట్టాలని, గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు ఉంటే వీఆర్‌వోలకు చెప్పాలని ప్రజలను కోరారు. సంబంధిత వీఆర్‌వోల ద్వారా తన దృష్టికి ఎటువంటి సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన గ్రామాల్లో గర్భిణిల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, గ్రామాల్లో వాహన సదుపాయం ఉందా లేదా అనే వివరాలు సేకరించాలని వీఆర్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో విజయరావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


వీఆర్‌వోలకు ఆదేశాలిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ భాస్కరరావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

లెక్కల చిక్కులు

ప్రభుత్వ పాఠశాలలోనా? ప్రైవేటు పాఠశాలలోనా? అనే వివరాలు సేకరించి ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

ప్రజాసాధికార సర్వేలో వెల్లడైన వివరాలపై నిజ నిర్ధారణ కోసం జిల్లాలో ఉన్న 222 మంది సీఆర్‌పీలు సర్వే చేస్తున్నారు. గతంలో నిర్వహించిన స్మార్ట్ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 8,89,500 మంది పిల్లలు బడి బయట ఉన్నట్లు బయటపెట్టారు. వారంతా ఆరు నుంచి 15 సంవత్సరాల లోపు వయసు పిల్లలని సర్వే బృందం వెల్లడించింది. విజయనగరం జిల్లాకు సంబంధించి 32,049 మంది పిల్లలు బడి బయట ఉన్నట్టు లెక్క తేల్చారు. వాస్తవానికి జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 2,17.436 మంది విద్యార్థులు చదువుతున్నారు. 92,600 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నట్లు విద్యా శాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. కాగా ప్రజాసాధికారత సర్వేలో నమోదైన 32,049 మంది పిల్లలకు సంబంధించి చిరునామా తెలుసుకుని ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకూ 17,000కు పైగా విద్యార్థుల వివరాలు సేకరించారు. ఇంకోవైపు సీఆర్‌పీలు ఎలా సర్వే చేస్తున్నారు? అనేదానిపై పర్యవేక్షించేందుకు సర్వశిక్ష అభియాన్ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ నెల ఐదులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. సర్వేపూర్తయితే బడిలో ఎంతమంది ఉన్నారు? బడి బయట ఎంతమంది ఉన్నారు? అనేది తెలే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎవరైనా బడి బయట ఉంటే వారిని వెంటనే బడిలో చేర్పిస్తారు. ఇదే విషయాన్ని ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా ప్రజాసాధికార సర్వేలో వెల్లడించిన పిల్లలకు సంబంధించి అడ్రస్‌ల వారీగా వివరాలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికీ సీఆర్‌పీలు వెళ్తూ వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని చెప్పారు.

ఆశలు.. ఆవిరై..!

ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది. కుమారుడు గౌరీశంకర్ ఐదో తరగతి చదువుతున్నాడు. నూటికి రెండు రూపాయలు చొప్పున ప్రతి నెలా వడ్డీ ఇస్తామని, రెండేళ్ల తర్వాత మొత్తం సొమ్ము తిరిగి ఇచ్చేస్తామని అగ్రిగోల్డ్ ప్రతినిధి చెప్పడంతో నమ్మిన ఈశ్వరరావు 2014లో తన వద్ద ఉన్న రూ.10లక్షలు డిపాజిట్ చేశాడు. కొద్దిరోజులకు అగ్రిగోల్డ్ సంస్థ బోర్డు ఎత్తేయడంతో అప్పటి నుంచి కుంగి కృషించిపోయాడు. కుమార్తెల పెళ్లిళ్ల కోసమని దాచుకున్న డబ్బులు తిరిగి వస్తాయోరావో తెలియని పరిస్థితి ఉండడంతో నిత్యం తలుచుకుని మనస్తాపం చెందుతున్నాడు. చివరకు అదే బాధతో సోమవారం మృతిచెందాడు.

‘ఆఖరు’ రద్దీ

- కిటకిటలాడిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పాత రేట్లతో రిజిస్ట్రేషన్లకు సోమవారంతో గడువు పూర్తి
- నేటి నుంచి కొత్త ధరలు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం ఒకే సారి భూముల ధరలను 10 శాతం పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. కొత్త ఆదేశాలు ఆగస్టు ఒకటి నుంచే అమల్లోకి రావడంతో సోమవారం పాత ధరకు భూముల రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు జనం బారులుతీరారు. భూముల అమ్మకాలు, కొనుగోలు చేసేవారు రిజిస్ట్రార్ కార్యాలయాలకు సోమవారం భారీగా హాజరయ్యారు. దాదాపు మూడు రోజులుగా ఇదే పరిస్థితి ఉంది. చివరి రోజు కావడంతో మరింత పెరిగింది. ప్రతి రోజూ ప్రధాన కార్యాలయాల్లో 15 నుంచి 20 దాస్తావేజులు మాత్రమే వచ్చేవి. ఈ మూడు

రోజుల్లో మాత్రం భారీగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. చివరి రోజు రెట్టింపు సంఖ్యలో రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద జనం గుంపులుగా కన్పించారు. జిల్లాలో 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. అత్యధికంగా జిల్లా కేంద్రం విజయనగరంలో ఉన్న రెండు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రోజుల్లో 308 రిజిస్ట్రేషన్లు జరిగాయి. తరువాత స్థానంలో ఉన్న కొత్తవలసలో 102, పార్వతీపురంలో 97 రిజిస్ట్రేన్లు నమోదయ్యాయి. అత్యల్పంగా కురుపాంలో రెండు రోజుల్లో 17 మాత్రమే నమోదయ్యాయి. ఇదిలా ఉండగా సోమవారం చివరి రోజు కావటంతో అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాలూ కిటకిట లాడాయి. అయితే చివరి రోజున ఎన్ని రిజిస్టేషన్లు జరిగాయి? ఎంత మొత్తం స్టాంప్ డ్యూటీ వచ్చిందీ మంగళవారం నాటికి చెప్పగలమని జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసులు తెలిపారు. ఇదిలా ఉండగా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్న సంఖ్యకు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చెబుతున్న సంఖ్యకు పొంతన ఉండటం లేదు. కారణం ఏమిటంటే కొన్ని రిజిస్ట్రేషన్లు పెండింగ్ రిజిస్ట్రేషన్లుగా ఉంచుతున్నారు. ఇటువంటివి రిజిస్ట్రేషన్ జరిగినట్లే లెక్క కాని పెండింగ్ పేరుతో కొన్నింటిని ఉంచి తరువాత వాటిపై పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలన చేయనున్నారు. అన్ని వివరాలు టేలీ కాని పక్షంలో అటువంటి వాటిని పెండింగ్‌లో పెడుతున్నారు. ఇలాంటివి వందల సంఖ్యలో ఉంటున్నాయి.

ప్రస్తుత మార్కెట్ విలువకు ప్రభుత్వ భూముల విలువకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటున్నది. విజయనగరం చుట్టుపక్కల ఎకరా కోటి రూపాయలు, విశాఖ, పార్వతీపురం, ఎస్.కోట, జమ్మునారాయణపురం వైపు వెళ్లే ప్రధాన రోడ్ల వెంబడి ఎకరం రూ.కోటికి పైగానే పలుకుతోంది. అలాగే పట్టణంలోని ధరల్లో కూడా భారీ వ్యత్యాసం ఉంటున్నది. కొనుగోలు ధరకు రిజిస్ట్రేషన్లు చేయించే సందర్భంలో ప్రభుత్వ ధరకు భారీ వ్యత్యాసం ఉంటున్నది. అంటే స్టాంప్ డ్యూట్ ద్వారా ప్రభుత్వ ఆదాయం తగ్గుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 10శాతం భూముల ధరలు పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2 నుంచి 5శాతం వరకు పెంచింది.



ప్రత్యామ్నాయం చూడండి

అవసరాన్ని బట్టి ఖరీఫ్ ప్రణాళికలో మార్పులు

వ్యవసాయాధికారులకు కలెక్టర్ వివేక్ ఆదేశాలు

విజయనగరం(ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్, జూలైలో వర్షాలు ఆశించినంతగా లేనందువల్ల మరోవారం పదిరోజుల పాటు వర్షాభావ పరిస్థితి కొనసాగినట్లయితే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి సోమవారం మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పథకాలు, అమలుపై సమీక్షించారు. ఆరుతడి పంటలు వేసేలా చూడడం.. అవసరమైన చోట రెయిన్‌గన్స్‌ను వినియోగించి పంటలను కాపాడడం వంటి అవకాశాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ జేడీకి సూచించారు. జిల్లాలో జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యిందన్నారు. కొద్ది రోజులుగా వర్షాలు లేని కారణంగా నారుమడులు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని జేడీ లీలావతి ప్రస్తావించారు. వరి స్థానంలో అపరాలు, ఇతర స్వల్ప కాల వ్యవధి గల పంటలు వేసేలా ప్రత్నామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జూన్ వరకు రూ.368 కోట్లు రైతులకు పంటరుణాలుగా బ్యాంకులు అందించాయని ఎల్‌డీఎం గురవయ్య తెలిపారు. జిల్లాలో కౌలుదారులకు కార్డుల జారీ సంతృప్తికరంగా లేదని కలెక్టర్ నిరాశ వ్యక్తం చేశారు. ఉపాధివేతనదారుల సమాచారాన్ని ఆధార్ బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసేందుకు ఆగష్టు 1 నుంచి 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభల్లో ఉపాధి హామీ పథకం సిబ్బందితో కూడిన బృందాలు పాల్గొని గ్రామాల వారీగా వేతనదారుల సమాచారాన్ని గ్రామసభలోనే అనుసంధానిస్తారని తెలిపారు. ఇదే తేదీల్లో ప్రజా సాధికార సర్వే సమాచారం నిర్ధారణకు గ్రామసభలు కూడా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వనం- మనం కార్యక్రమాన్ని సంవత్సరం పొడవునా నిర్వహించాల్సి ఉందని, ఇందుకు మండలస్థాయిలో శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఏ మేరకు మొక్కలు నాటారనే అంశంపై అన్ని శాఖలు నివేదికలు అందజేయాలన్నారు. ప్రతీ శనివారం అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. జిల్లాలో రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలోని రోడ్లకు ఇరువైపులా 880కిమీ మేర మొక్కలు నాటాలని నిర్ణయించామని, శ్రమశక్తి సంఘాలతోనే వీటికి గోతులు తీయించాలన్నారు. పంచాయతీల ఆర్థిక సంఘం నిధులతో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్ల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించామని, ఈ మేరకు నిధులు ఇవ్వని పంచాయతీలకు నోటీసులు జారీ చేసి వారిపై చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్‌టీఆర్ అన్నహస్తం కార్యక్రమంలో వంటపాత్రల కొనుగోలు కోసం పంచాయితీల జనరల్ ఫండ్ నిధులను వినియోగించాలన్నారు. జిల్లాలో ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించే లక్ష్యంతో వచ్చే రెండేళ్లలో (2017-18, 208-19 సంవత్సరాలకు) లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేసి ఆగష్టు 15 కల్లా అందచేయాలన్నారు.

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	65	60
విత్‌స్కిన్	100	102
స్కిన్‌లెస్	110	120

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!



ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ప్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'

- క్రిష్ చెంగప్ప

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

కొత్త చిత్రంలో స్థానికులకే ప్రాధాన్యం

● సినీ దర్శకుడు పీసీ ఆదిత్య



చీపురుపల్లి రూరల్: త్వరలో తీయనున్న కొత్త చిత్రంలో నటించేందుకు స్థాని కులకే ప్రాధాన్యం ఇస్తున్నట్టు సినీ దర్శకుడు పీసీ ఆదిత్య తెలిపారు. సోమవారం ఆయన కర్లాం రమణ మహర్షి ఆశ్రమంలో విలేఖరులతో కాసేపు ముచ్చటించారు. ఉత్తరాంధ్రలో చిత్ర పరిశ్రమ విస్తరించేం దుకు కృషి చేస్తానని, యువత అశ్లీల చిత్రాలు, మాదక ద్రవ్యాల బారిన పడి ఎలా చెడుపోతున్నారన్న కథాంశంతో సినిమాను చిత్రీకరిస్తామని, షూటింగ్ ఆగస్టులో ప్రారంభమవుతుందని తెలిపారు. గతంలో తీసిన పిల్లలు కాదు పిడుగులు చిత్రానికి నంది అవార్డు వచ్చిందని ఆయన గుర్తు చేశారు.

ఇదిలా ఉండగా, కొత్త చిత్రంలో కర్లాం గ్రామానికి చెందిన పురోహితులు నేతేటి సుబ్రహ్మణ్య శర్మ, ఉమాశంకర్ శర్మలకు దర్శకుడు ఆదిత్య అవకాశమిచ్చారు. జి.అగ్రహారానికి చెందిన శంకర్‌ను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపిక చేసినట్టు చెప్పారు.

పారిశ్రామిక రంగంతోనే అభివృద్ధి

● కలెక్టర్ వివేక్ యాదవ్ ● సమస్యలు వివరించిన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం - (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 158 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 151 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చినట్టు చెప్పారు. ఎస్.కోట పోలీసు స్టేషన్‌లో ఇసుక లారీలపై కేసులు నమోదు చేయకుండా లారీలను నిలుపుదల చేస్తున్నారని, పలువురు పారిశ్రామిక వేత్తలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సేకరించడానికి అనుమతిచ్చిందని, ఇసుక సేకరణలో ఉన్న అపోహలపై అవగాహన కల్పించాలని మైనింగ్ సహాయ, సంచాలకులకు కలెక్టర్ ఆదేశించారు. ఇసుక కమిటీలతో చర్చలు జరిపి, ఇసుక రవాణాకు సమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని, అలాగే వాల్టా చట్టానికి తూట్లు పొడవకుండా చూడాలని సూచించారు. డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ ప్రతినిధులు ఇసుక సేకరణకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. గోపాలపల్లి, వేములాపల్లి ఇసుక రీచ్‌ల అభ్యంతరాలపై రెవెన్యూ అధికారులను, పరిశ్రమల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పారిశ్రామిక వేత్తలను కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది మార్చి 17 నుంచి జూలై వరకు 220 సార్లు విద్యుత్ అంతరాయం కలగడం వల్ల పరిశ్రమల నిర్వహణ కష్టతరంగా మారిందని ఆంధ్రప్రదేశ్ ఫైబర్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.

అలాగే గ్రానైట్ లీజుకు 475 దరఖాస్తులు అందాయని, వాటిలో 100 దరఖాస్తులను తిరస్కరించామని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ వివరించారు. సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు జారీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు శ్రీనువాసమూర్తి, బి.సుదర్శనదొర, కేఆర్‌సీ ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీలత, ఏపీఐఐసీ జనరల్ మేనేజర్ సి.యతిరాజులు, మేనేజర్‌లు ఎం.కరుణకుమార్, ఎల్‌డీఎం గురవయ్య, కమర్షియల్ ట్యాక్స్ అధికారి డి.కృష్ణ, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

సమాజంలో యువతదే కీలక పాత్ర

విజయనగరం - (ఆంధ్రజ్యోతి): సమాజంలో యువతదే కీలకపాత్ర అని, జాతీయ, ప్రాంతీయ చరిత్ర, భాష, సంస్కృతి, సంప్రదాయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వివేక్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సెట్విజ్ ఆధ్వర్యంలో 50 మంది యువతీ, యువకులతో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా యూత్ విజ్ఞాన యాత్ర బస్సును సోమవారం కలెక్టర్ వివేక్ యాదవ్ కలెక్టరేట్ వద్ద వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ యాత్ర 5 రోజుల పాటు అనంతరపురం జిల్లాలో ఉంటుందని, ఆ జిల్లాలో ప్రజల జీవన విధానం, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలని, వ్యవసా యం, పరిశ్రమల అభివృద్ధిపై అవగాహన పెంచుకుని, అక్కడి యువతతో ఆలోచనలు పంచుకోవాలని కోరారు. పర్యాటక ప్రదేశాలను సందర్శించి, స్వరూపం, భౌగోళిక పరిస్థితులపై అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే అక్కడ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయం సేకరణ చేయాలని తెలిపారు. ఈ యాత్రకు టీమ్ మేనేజర్‌గా సెట్విజ్ అకౌంటెంట్ వి.అప్పలనాయుడు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెట్విజ్ సీఈవో సత్యనారాయణ, మేనేజర్ నాగేశ్వరరావు, సహాయ మేనేజర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ వివేక్ యాదవ్

రిమాండ్ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

● జిల్లా న్యాయసాధికార సంస్థ శ్రీహరి

విజయనగరం లీగల్: జిల్లా ప్రధాన జడ్జి సూచనల మేరకు విజయనగరం సబ్‌జైల్‌ను సోమవారం సాయంత్రం జిల్లా న్యాయ సాధికార సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జైలులో ఉన్న ఖైదీలను విచారించి, వారి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులను నియామకం చేసుకోలేని రిమాండ్ ఖైదీలకు జిల్లా న్యాయసేవా సంస్థకు దరఖాస్తులు చేసుకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమించి, తగిన న్యాయ సహాయం అందించేందుకు చ్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నేరారోపణలపై నిందితులను అరెస్టు చేసి నపుడు కుటుంబ సభ్యులకు గాని, బంధువులకు గాని తెలియజేసి, సంబంధిత మెజిస్ట్రేట్ ముందు 24 గంటల లోపు హాజరుపరచాలని అధికారులకు సూచించారు. విచారణ సమయంలో నియమ, నిబంధనలు పాటించాలని, అమానుష చర్యలు పాల్పడడం, జైలులో ఉన్న ఖైదీలతో వారికి కల్పిస్తున్న మౌలిక సదు పాయాల వివరాలను అడిగారు. దోమలు ఎక్కువగా ఉన్నాయని పలువురు ఖైదీలు బదులిచ్చారు. కార్యదర్శి శ్రీహరి వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.మురళి, పొట్నూరు రవి, గంగబాబు, ఎస్‌బీ నాగరాజు, జైల్ సూపరింటెండెంట్ గణేష్ పాల్గొన్నారు.



ఖైదీతో మాట్లాడుతున్న శ్రీహరి

అలాగే పట్టణంలోని కుమ్మరివీధిలో ముత్యాలమ్మ కోవెల ప్రాంతంలో నివసించే వయోవృద్ధులకు సోమవారం సాయంత్రం జిల్లా న్యాయ సాధికార సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి సీనియర్ సిటిజన్ కార్డులు అందజేశారు. వీటి ద్వారా వయో వృద్ధులకు చట్టపరమైన సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలు, సంక్షేమ పథకాలు సులభంగా పొందవచ్చునని తెలిపారు. సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయసేవా సంస్థ కార్యాలయంలో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

ఇలా ఉంటే.. వ్యాధులు ప్రబలవా?



పట్టణంలోని ఆకులరెల్లివీధిలో పారిశుధ్యం పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచి, చెత్తాచెదారం పేరుకు పోయి అధ్వానంగా మారింది. వీధి శివారులో ఉన్న చూస్తే పరిస్థితి మీకే అర్థమవుతుంది. దోమలపై దండయాత్ర అని చెబుతున్న అధికారులు.. ఇలా దుర్గంధంగా ఉంటే దోమలు వృద్ధి చెంది, వ్యాధులు ప్రబలవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరి అధికారులు ఎంతవరకు చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం. - (బొబ్బిలి)

శిక్షణ పొందిన వారికే పోటీలకు అర్హత

కొత్తవలస: జాతీయ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ద్వారా శిక్షణ పొందినవారు మాత్రమే ఇక నుంచి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలో పాల్గొనేందుకు అర్హులని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రావణ్‌కుమార్ తెలిపారు. అసోసియేషన్ జిల్లా ఆధ్యక్షుడు ఎం.త్రినాథరావు ఆధ్వర్యంలో అప్పన్నపాలెం సమీపంలో ఉన్న జిందాల్ భారతి విద్యామందిర్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులకు ఒక రోజు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం కరాటేకు కూడా స్పోర్ట్స్ కోటా కింద వివిధ ప్రయోజనాలు కల్పిస్తుందని, ఆసక్తి గల విద్యార్థులు కరాటేలో శిక్షణ పొందొచ్చునని తెలిపారు. జిల్లాల వారీగా కమిటీలు వేస్తున్నామని అన్నారు. అనంతరం 31 మంది విద్యార్థులకు ప్రత్యేక ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



కరాటే విద్యార్థులతో శ్రావణ్‌కుమార్, సభ్యులు

చోడిగంజికి ఉత్తమ పరిశోధన అవార్డు

బొబ్బిలి: పట్టణంలోని రాజా కళాశాలలో ఆంగ్ల విభాగంలో సహాయ ప్రొఫెసర్ చోడిగంజి రవికి ఆంగ్లంలో ఉత్తమ పరిశోధనలు చేసినందుకు సర్‌ఆర్ వెంకటరత్నం రీసెర్చ్ అవార్డు వచ్చినట్టు ప్రిన్సిపల్ పి.అంజలీదేవి తెలిపారు. సోమవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. అలాగే ఎంఏ సోషల్ వర్క్ చదువుతున్న మీసాల జయలక్ష్మికి సర్‌ఆర్ వెంకటరత్నం మెమోంటోతోపాటు విశాఖ లయన్స్ క్లబ్ మామిడిపూడి వెంకమ్మ పురస్కారం లభించిందన్నారు. రాజా కళాశాలలో 2012-15 సంవత్సరంలో బీఏ చదివిన అలజంగి షర్మిలదేవికి కామరాజు వెంకటలక్ష్మణరావు మెమోరియల్ ప్రైజ్‌ను ఆంధ్రా యూనివర్సిటీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.నాగేశ్వరరావు ప్రదానం చేసినట్లు తెలిపారు.


మొక్కలు నాటుతున్న తెంటు, తదితరులు

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించండి

బాడంగి: ప్రతి ఒక్క పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించాలని నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు పిలుపునిచ్చారు. సోమవారం జీజేఆర్ పురం గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వనం - మనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, దీనికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్నాథంనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత అన్నదానం

బొబ్బిలి: నేను సైతం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవార 16వ వార్డులో కౌన్సిలర్ రెడ్డి వెంకటలక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. అలాగే మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బొంగు సాయిసంతోష్, ప్రధాన కార్యదర్శి లంక వాసుదేవరావు, ఇళయరాజా తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బాడంగి: పి.వెంకంపేట, కోడూరు, పిన్నవలస, మల్లంపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు కుటుంబాల సభ్యులను తెంటు లక్ష్మునాయుడు సోమవారం పరామర్శించారు. తొలుత పి.వెంకంపేటలో వాసిరెడ్డి సీతంనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడ నుంచి కోడూరులో పెదపోలు మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను, పిన్నవలస గ్రామంలో తెంటు సత్యం కుటుంబ సభ్యులను, మల్లంపేటలో వంగపండు మధు కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

ఫసల్ బీమాతో రైతుకు మేలు

తెర్లాం: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెర్లాం ఎస్‌బీఐ మేనేజర్ మూర్తి రైతులను కోరారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పంట రుణాలు మార్పిడి చేసుకునే రైతులు 1బీ అడంగల్ సకాలంలో లభ్యం కాకపోవంతో సంబంధిత అధికారులను సంప్రదించాలని, ఫసల్ బీమా పథకం ఆగస్టు 21 వరకు గడువు ఉందని చెప్పారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపి

బొబ్బిలి రూరల్: క్రమం తప్పకుండా వారం దివ్యాంగులకు ఫిజియోథెరపి చేయించుకుంటే ఎంతో మేలు చేకూరుతుందని వైద్యాధికారి కె.సాయికృష్ణ తెలిపారు. సోమవారం మండల భవిత కేంద్రంలో ప్రత్యేకావసరాల గల పిల్లలకు ఫిజియోథెరపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ఫిజియోథెరపి చేయించుకుంటున్న నలుగురికి అంగవైకల్యం క్రమేపి తగ్గిందన్నారు. ప్రత్యేకావసరాల గల పిల్లలను ఫిజియోథెరపి కేంద్రాలకు తీసుకురావాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఇంటి వద్ద కూడా సాధన చేయిస్తే, వైకల్యం వేగంగా నయం అవుతుందని తెలిపారు.


చిన్నారులకు ఫిజియోథెరపి చేస్తున్న వైద్యాధికారి

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

● ఎంపీడీవో ఎ.త్రినాథరావు

బొబ్బిలి రూరల్: గ్రామాల్లో ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో ఎ.త్రినాథరావు సిబ్బందికి హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో కె.సుశీల, సాంకేతిక, క్షేత్ర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత మరుగుదొడ్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యం సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఫారం పండ్స్ వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఆధార్, బ్యాంకు ఖాతా జతచేయని వేతనదారులను గుర్తించి, వెంటనే జత చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆగస్టు 1 నుంచి 31 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, వేతనదారుల ఖాతాలకు ఆధార్ లింకు వేగవంతం చేయాలని ఉత్తర్వులు వచ్చాయని, తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఉపాధి పనులు నిలిపివేయండి

తెర్లాం: ప్రస్తుతం వాతావరణం దృష్ట్యా ఉపాధి పనులు నిలిపివేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఇప్పటికే పొలం పనులకు కూలీలు దొరకకపోవడంతో అదనంగా కూలీ రెట్టింపు ఇస్తున్నామని, ముమ్మరంగా వరినాట్లలో రైతులు నిమగ్నమం అయ్యారని, అయితే కూలీలు పనులకు వెళ్లిపోతున్నారని వాపోయారు. ఈ వారం నుంచి ఉపాధి పనులు నిలిపివేసి, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

● బిల్లుల కోసం ఆందోళన

రామభద్రపురం: 20 వారాలుగా ఉపాధి బిల్లులు అందక అవస్థలు పడుతున్నామని, వెంటనే చెల్లించాలని కొట్టక్కి గ్రామానికి చెందిన వేతనదారులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలమండ ఆనందరావు మాట్లాడుతూ, సుమారు 30 మందికి 20 వారాలుగా బిల్లులు అందలేదని, బిల్లులు స్థానిక బ్యాంకుల ఖాతాలు ఇస్తే, విజయనగరం కార్పొరేషన్ బ్యాంకులో బిల్లులు జమ అవుతున్నాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పలరాజుకు, ఏపీవో విజయలక్ష్మికి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, సత్యం, లక్ష్మి, దుర్గమ్మ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి రూరల్: ఉపాధి బిల్లులు అందక మోసూరువలస, మూలవలస, చిముడుగుడ్డివలస గ్రామాలకు చెందిన వేతనదారులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం పలువురు వేతనదారులు మండల ఉపాధి కార్యాలయం ముందు విలేఖరులతో మాట్లాడారు. ఏడు వారాలుగా రోడ్డు పనులు బిల్లులు అందలేదని, పదేసార్లు ఆఫీసుల చుట్టు తిరిగిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైన బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రేపు, మాపు అంటున్నారే తప్పా బిల్లులు చేతికి అందడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వేతనదారులు టి.ఎండు దొర, అప్పలస్వామి, కె.జయదొర, కె.చిన్నారావు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం తప్పనిసరి

తెర్లాం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి రెడ్డి రవికుమార్ ఆదేశించారు. సోమవారం పీహెచ్‌సీలో ఆశా వర్కర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటికి వెళ్లి సీజనల్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వాంతులు, విరేచనాలు నిర్మూలనకు ముందస్తు చర్యగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసి, రోగులకు అందించాలన్నారు. స్థానికంగా ఉంటూ వైద్యసేవలు అందించాలని ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని, తద్వారా రోగాల బారి నుంచి రక్షించుకోవచ్చునని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీహెచ్ఈవో రమణ, సీహెచ్‌వో మనోరమ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బొబ్బిలి: నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు అన్నారు. సోమవారం దోమల నివారణ కోసం వచ్చిన అత్యాధునిక పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాటితో దగ్గరుండి మురికి కాలువల్లో, నీరు నిల్వ ప్రాంతాల్లో దోమల మందు స్ప్రే చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాత స్ప్రే మిషన్‌లను పక్కన బెట్టి వాటి స్థానంలో అత్యాధునిక పరికరాలు వచ్చాయన్నారు. ప్రతి రోజు మున్సిపల్ సిబ్బంది దోమల నివారణకు స్ప్రే చేస్తారని, ప్రతి వార్డుల్లో కార్యక్రమం ప్రారంభమవుతుందని, దోమలను నివారించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పువ్వల శ్రీనివాసరావు, సుంకరి సాయిరమేష్, ఏగిరెడ్డి శ్రీధర్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు, కౌన్సిలర్ రాంబార్కి శరత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.


బొబ్బిలిలో దోమల మందు స్ప్రే చేస్తున్న దృశ్యం

నిషేధిత వస్తువులు అమ్మరాదు

● ఎస్ఐ డీడీ నాయుడు ● షాపులపై దాడి ● ఖైనీల స్వాధీనం

రామభద్రపురం: నిషేధిత వస్తువులు అయిన ఖైనీ, గుట్కా, పాన్‌పరాగ్, అక్రమ మద్యం నిల్వలు కలిగి ఉన్న షాపులపై దాడులు కొనసాగుతాయని ఎస్ఐ డీడీ నాయుడు హెచ్చరించారు. సోమవారం రామభద్రపురంలో మేజర్ పంచాయితీ వివిధ షాపులపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న గుర్రాలరాజుకు చెందిన కిరాణా షాపులో ఖైనీ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఐ వ్యాపారులతో మాట్లాడుతూ, వారం రోజుల నుంచి దాడులు నిర్వహిస్తున్నా.. అక్రమ సరుకులు విక్రయించడం నేరమైన చర్య అన్నారు. ఇక మీదట నిషేధిత వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో అక్రమ బెల్టుషాపులపై పూర్తి నిఘా ఉంచామని, ప్రతి ఒక్కరూ నిషేధిత వస్తువుల అమ్మకంపై జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.


షాపులో తనిఖీ చేస్తున్న ఎస్ఐ డీడీ నాయుడు

338 కొత్త ఓటర్లు నమోదు

బాడంగి: ఓటరు నమోదు కార్యక్రమం సోమవారంతో ముగిసిందని డీటీ ధనం తెలిపారు. 338 మంది ఫారం-6లో నమోదు కాగా, 310 మంది తొలగింపునకు దరఖాస్తులు, పేర్లు మార్పుల కోసం రెండు దరఖాస్తులు అందినట్టు చెప్పారు.

సమాచారం

● నేటి నుంచి ఎంఆర్ టీకా

తెర్లాం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని పెరుమాళి పీహెచ్‌సీ వైద్యాధికారి పి.నాగేశ్వరరావు తెలిపారు. పెరుమాళి పీహెచ్‌సీ పరిధిలో సుమారు 4,093 మంది పిల్లలకు ఉన్నారని, ఈ కార్యక్రమం సెప్టెంబరు 8 వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు.

● 7న ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

రామభద్రపురం: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, బీజేపీ ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతూ ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రాస్తారోకో, 10న కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు పెంకి సుధాకర్‌మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 29న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 30న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- వాసుకీ
శ్రీవాసవి	- నిన్ను కోరి
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- డర్టీ ప్రేమ
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేదిలేదు

గుర్ల: పకీరుకిత్తలి గ్రామ పంచాయితీలో గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యాయుడు టి.అప్పలరాజు హెచ్చరించారు. సోమవారం గిరిజనులు భూముల సమస్యలపై తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవునికణపాక, పకీరుకిత్తలి, కొండగండ్రేడు తదితర గ్రామాల్లో గతంలో భూపంపిణీ చేశారని, అయితే పకీరుకిత్తలి గ్రామంలో గిరిజనులకు ఇచ్చిన భూమిని ఇంతవరకు అప్పగించలేదన్నారు. పట్టాలు అందించకపోతే మండల స్థాయిలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.

ఉపాధి పనులు పూర్తి చేయకుంటే చర్యలు

● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని

చీపురుపల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి పనులపై సర్పంచ్‌లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చంద్రన్న బాట పథకం ద్వారా గ్రామాల్లో అనేక చోట్ల రోడ్లు వేయాల్సి ఉంది. పనులు మంజూరైనప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావడం లేదని అన్నారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు కూడా అభివృద్ధిలో ముందుండాలని, అధికారులతో కలిసి సమన్వయంతో పనులు చేసుకోవాలని తెలిపారు. అన్ని గ్రామాల పరిస్థితులు ఇలాగే ఉందని, ఇలా అయితే అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఏమైన సమస్యలు ఉంటే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని

నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే, పరిష్కరిస్తానని అన్నారు. సీసీ రోడ్లుతోపాటు కాలువలు కూడా నిర్మించాల్సి ఉందని స్పష్టం చేశారు. నీటిని పొదుపు చేయడం కోసం ప్రతి ఇంట ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని, వ్యవసాయ భూముల్లో 5 ఎకరాలకు ఒక ఇంకుడు గుంత తవ్వుకోవాలని కోరారు. డిసెంబరు నెలాఖరు నాటికి ఉపాధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీరు-చెట్టు పనులు కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీడీవో రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

● వసతిగృహం ఆకస్మిక తనిఖీ

చీపురుపల్లి పట్టణంలో గల బాలిక సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలో విద్యార్థినులతో మాట్లాడి, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డెన్‌కు పలు సూచనలు ఇచ్చారు. మెను ప్రకారం భోజనాలు పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు రేవళ్ల

బీమా చెక్కు అందజేత

చీపురుపల్లి రూరల్: పుర్రేయవలస గ్రామానికి చెందిన విద్యుదాఘాతానికి గురై గురాన అప్పలనాయుడు మరణించడంతో ఆయన భార్య సూరీడమ్మకు వ్యక్తిగత ప్రమాద బీమా కింద లక్ష రూపాయల చెక్కును రామలింగాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చీపురుపల్లి బ్రాంచి మేనేజర్ పిల్లా రమణ, సూపర్‌వైజర్ వి.అప్పలరాజు, సీఈవో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ.10 వేలు విరాళం

చీపురుపల్లి: గర్భవలస గ్రామానికి చెందిన ఎంవీఎస్ ప్రసాద్ జ్ఞాపకార్థంగా కుమారుడు సాయి, కుమార్తె సౌమ్యలు సోమవారం పట్టణంలోని ఉన్న బాపూజీ వృద్ధాశ్రమానికి రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు ఎస్వీజీ శ్రీనివాసరావు, తంగుడు రామకృష్ణలు మాట్లాడుతూ, వృద్ధులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఆశ్రమం కేవలం దాతల సహకారంతో నడుపిస్తున్నామని, సందర్భాలను బట్టి విరాళాలు ఇచ్చి, మానవత్వం చాటుకోవాలని కోరారు.

ఒకే టీకాతో వ్యాధులు నివారిద్దాం



గర్భాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మెరకముడిదాం: ఒకే టీకాతో తట్టు, రుబెల్లా వంటి వ్యాధులు నివారిద్దామని, ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన రావాలని గర్భాం, మెరకముడిదాం పీహెచ్‌సీ వైద్యాధికారులు టి.తిరుమలరావు, ఎం.కనకమహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం గర్భాం, మెరకముడిదాం గ్రామంలో వైద్యాధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీకా కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం అవుతుందని, ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నడపాలి

గుర్ల: అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, త్రినాథమ్మలు సూచించారు. సోమవారం కోటగండ్రేడు, గుర్ల గ్రామాల్లో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, తల్లిపాలు వారోత్సవాల నిర్వహణకు సిద్ధం కావాలని చెప్పారు. ప్రతి ఒక్క చిన్నారికి ఎంఆర్ టీకా వేయాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ త్రినాథమ్మ

బాలుర బీసీ వసతిగృహం ప్రారంభం

చీపురుపల్లి: పట్టణ పరిధి విజయా కాలనీలో ఉన్న కళాశాలకు చెందిన బాలుర బీసీ వసతిగృహాన్ని సోమవారం సహాయ సోషల్ వెల్ఫేర్ అధికారి బి.రామానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామానందం మాట్లాడుతూ, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లాలో 10 వసతిగృహాలు ప్రారంభించినట్టు తెలిపారు. ఇవి కేవలం కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అని చెప్పారు. స్థానికంగా వసతిగృహం ఏర్పాటుకు ఎమ్మెల్యే కిమిడి మృణాళిని, ఇతర ప్రజాప్రతినిధులతో చర్చించినట్టు తెలిపారు. ఈ వసతిగృహంలో మొత్తం 100 సీట్లు వరకు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 89192 22064, 9440030719కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో మంగళగిరి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న రామానందం

గుడ్లు పంపిణీ

చీపురుపల్లి రూరల్: మధ్యాహ్న భోజనానికి సంబంధించి రంగుల గుడ్లను సోమవారం పాఠశాలలకు పంపిణీ చేశారు. వారానికి అవసరమైన గుడ్లను ఒకేసారి అందజేశారు. వారానికి ఓ రంగు వంతున గుడ్లను పంపిణీ చేయగా, వీటిపై ఏపీ ఎండీఎం స్టాంపును ముద్రించారు. అలాగే పేరిపి పాఠశాలలకు హెచ్ఎం మీసాల అప్పలనాయుడు గుడ్లు అందజేశారు.

ఆర్ఈసీఎస్‌లో గ్రీవెన్స్ సెల్

చీపురుపల్లి: చీపురుపల్లి ఆర్ఈసీఎస్‌లో సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఎండీ రమేష్‌లు విని యోగదారుల నుంచి వినతులు స్వీకరించారు. గరివిడి మండలం కాపుశంభాంలో ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని, అర్తివలస గ్రామంలో కొత్త స్తంభాలు వేయాలని ఆయా గ్రామస్తులు కోరారు. బెవరపేట గ్రామంలో వ్యవసాయానికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతులు విన్నవించారు. పేరిపి గ్రామంలో వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సదుపాయం కల్పించాలని, బైరెడ్డిపేటలో విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని సరిచేయాలని కోరారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఆర్ఈసీఎస్ పరిధిలో ఉన్న వినియోగదారులు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించవచ్చన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన పథకం కింద చేపడుతున్న పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంపడాపు రమణమూర్తి, శ్రీధర్, ఏడీఈలు వర్మ, జగన్నాథం, వీవో రామకృష్ణ పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న చైర్మన్ రామచంద్రుడు


సమాచారం

● రేపు రక్తదాన శిబిరం

చీపురుపల్లి: పట్టణంలో కస్పావీధిలో ఉన్న వైశ్య వర్తక సంఘం భవనంలో మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షుడు ఎస్వీజీ శ్రీనివాసరావు తెలిపారు. సినీ హీరో చిరంజీవి జన్మదినం సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి శిబిరం నిర్వహిస్తామన్నారు.

● రేపు వైసీపీ సమావేశం


గుర్ల: మండల వైసీపీ బూత్ కమిటీ కార్యకర్తలకు ఆగస్టు 2వ తేదీన గుర్ల పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న తోటలో సమావేశం నిర్వహించనున్నట్టు ఆ నాయకులు కేవీ సత్యనారాయణరాజు, శీర అప్పలనాయుడు, కెంగువ మధుసూదనరావు, బెల్లాన బంగారునాయుడు, కెల్ల వెంకటరమణ, జమ్ము పైడినాయుడు, జమ్ము సోమునాయుడు తెలిపారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడారు. మండల స్థాయిలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న నాయకులు

వాహనదారులపై కేసుల నమోదు

మెరక ముడిదాం: గర్భాం మూడు రోడ్లు కూడలి వద్ద సోమవారం బుదరాయివలస ఎస్ఐ పి.నారాయణరావు వాహనా తనిఖీలు చేపట్టారు. రికార్డులు సరిగాలేని, హెల్మెట్‌లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రాత్రివేళల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నామని, ఇప్పటికే మద్యం తాగి వాహనాలు నడుపుతున్న పలువురుపై కేసులు నమోదు చేశామన్నారు. బెల్టు దుకాణాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.



వాహన చోదకులతో మాట్లాడుతున్న ఎస్ఐ

శతశాతం ఉత్తీర్ణత తప్పనిసరి

చీపురుపల్లి: ఉపాధ్యాయులు శతశాతం ఉత్తీర్ణతపై దృష్టి సారించాలని ఎంఈవో నాయుడు తెలిపారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని చెప్పారు. విద్యార్థులను క్రీడల్లో ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఎంలు మీసాల అప్పలనాయుడు, వలిరెడ్డి రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- వైశాఖం
అమోఘ్	- శమంతకమణి
వంశీ	- నిన్నున్న కోరి
విష్ణు	- ఫిదా
నటరాజ్	- బాహుబలి - 2

ఉచితంగా సూక్ష్మపోషకాలు పంపిణీ



జిప్సం పంపిణీ చేస్తున్న ఎంపీపీ

దత్తిరాజేరు: పోరలి పీఏసీఎస్ వద్ద సోమవారం వ్యవశాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సూక్ష్మపోషకాలను ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి పంపిణీ చే శారు. మండలంలో 4588 మంది రైతులకు జింక్ 21 టన్నులు, బొరాన్ 398 కెజీలు, జిప్సం 22 టన్నులు సరఫరా అయినట్లు ఏవో గోవిందమ్మ తెలిపారు. సర్పంచ్ మిత్తిరెడ్డి ఈశ్వరరావు, పీఏసీఎస్ సీఈవో బలరాం, ఏఈఓ నీల పాల్గొన్నారు.

రైతుల దరఖాస్తులు ఆన్‌లైన్



మాట్లాడున్న తహసీల్దార్

గజపతినగరం రూరల్: మండలంలోని భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని తహసీల్దార్ బి. శేషగిరిరావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జమాబందీ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇందుకు సంబంధించి న భూసమస్యలపై వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతుసేవలో రెవెన్యూ శాఖ ద్వారా దరఖాస్తులను ఆయాగ్రామాల్లో పరిష్కరించామన్నారు. తమ పరిధి కాని వాటిని కలెక్టర్‌కు నివేదికల ద్వారా అందించినట్లు ఆయన వివరించారు. వారంలో సోమవారం ఒక్క రోజే కార్యాలయానికి రావాలని మిగిలిన రోజుల్లో గ్రామాల్లో రైతులకు అందు బాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ రాజు, ఆర్ఐ వెంకటరావు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం

గజపతినగరం రూరల్: ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 15వతేదీ నాటికి ఓడీఎఫ్ గ్రామాల్లో శత శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు జరగాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సురక్షితమై తాగునీటిని గ్రామాల్లో సరఫరా చేయాలన్నారు. ఈనెల 9నుంచి 15వతేదీవరకు గ్రామాల్లో బ్యాంకర్లతో గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఆధార్ కార్డుల్లో తప్పులను సవరణ చేసుకొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల సమస్యలపై ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్న ఉపాధికూలీలు

బొండపల్లి: మండలంలో ఉపాధికూలీల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం మండల కార్యదర్శి తొత్తడి పైడిపునాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ సమస్యతో కొంతమంది ఉపాధి కూలీలకు వేతనాలు నెలలు తరబడి నిలిచిపోయాయన్నారు. మహిళా పొదుపు సంఘ సభ్యులకు ప్రభుత్వం పసుపుకుంకుమ కింద నిధులు విడుదల కాకపోవడం విచారకరమన్నారు. కొండకిండాం, గొల్లుపాలెం, గ్రామాల్లో రేషన్ కార్డుదారులు పలువురికి బియ్యం 6 నెలల తరబడి సరఫరా కావడంలేదన్నారు. అనంతరం డీటీ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం. ప్రకాశరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈదుబిల్లి అప్పారావు , సత్యనారాయణ, సన్యాసిదొర, ఉపాధివేతనదారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

బొండపల్లి: మహిళ సంఘాల సభ్యులు ఆర్థిక పురోభివృద్ధి చెందాలని వెలుగు ఏపీఎం కె. పెంటంనాయుడు అన్నారు. సోమవారం స్థానిక వెలుగు భవనంలో మండల సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు అప్పలకొండమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే కొత్తగా రుణాలు మంజూరుకు అవకాశం ఉంటుందని సూచించారు. రికార్డులు నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. చంద్రన్న బీమాపై ముమ్మరంగా ప్రచారం చేయాలని అన్నారు. సీసీలు పి. విజయలక్ష్మి, శ్రీనివాసరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో చిన్నారుల ఆరోగ్య రక్ష

● నేటి నుంచి టీకాలు
● వాడవాడలా ఏర్పాట్లు



మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గజపతినగరం రూరల్: ప్రాణాంతకరమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రెండింటినీ నిరోధించడానికి ప్రభుత్వం వ్యాక్సిన్ రూపొందింది. 9నెలల పిల్లలనుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈటీకాలు వేయనున్నారు. ఇదివరకు ఈటీకాలు వేయించినా ప్రస్తుతం ఈ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్యా ధికారులు సూచిస్తున్నారు. మీజిల్స్ వల్ల హిమోనియా, విరేచనాలు, మెదడువాపు తదితర వ్యాధులు వస్తాయి. ఒకోక్కసారి వీటి వల్ల మృతి చెందవచ్చు. ఇదిఒకరినుంచి మరోకరికి దగ్గం, తుమ్మడంవలన ఇదివ్యాప్తి చెందుతోంది. రుబెల్లా గర్భంతో ఉన్న మహిళకు సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై దీని ప్రభావం చూపుతోంది. ఫలితంగా శిశువుకు కంటిలోపాలు , వినికిడి, మెదడు, గెండెకు సంబంధించిన లోపాలు కలుగుతాయి. కొన్ని సందర్భాల్లో గర్భస్రావమై చనిపోయిన బిడ్డ పుట్టవచ్చు. అందువల్ల ఎంఆర్ వ్యాక్సిన్ అర్హులైన పిల్లందరికీ వేయాలని వైద్యాదికారులు కోరుతున్నారు. అన్ని పాఠశాలు, కమ్యూనిటీ హాలులు, అంగన్‌వాడీలు , ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో వ్యాక్సిన్ వేయడానికి ఏర్పాట్లు చేశారు. మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పది సబ్ సెంటర్లద్వారా వైద్య సిబ్బందితో ఈవ్యాక్సిన్ వేయనున్నట్లు వైద్యాధికారులు అంటున్నారు. మండలంలో మొత్తం 14వేల 258 చిన్నారులు ఈవ్యాక్సిన్ వేయనున్నారు.

చిన్నారులందరికీ వ్యాక్సినేషన్



తొమ్మిది నెలలపిల్లల నుం చి 15ఏళ్ల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేసేలా ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీకేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించాం. **- ఎస్. జయశ్రీ, మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి**

ప్రత్యేక అవసరాల పిల్లలకు పూర్తి సహకారం



పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న దృశ్యం

గజపతినగరం రూరల్: ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన అనేక విధాలుగా ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తోందని జిల్లా సహిత విద్య సమన్వయ అధికారి ఎం. భారతి అన్నారు. సోమవారం స్థానిక భవిత కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ జిల్లాలో ఉన్న 22 భవిత కేంద్రాల్లో 12 వాటికి శాశ్వత భవనాలున్నాయన్నారు. భవిత కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిజియోథెరపీ , స్పీచ్‌థెరపీలపై పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. ఉత్తమభవిత కేంద్రాలను ఎంపిక చేస్తామన్నారు. భవిత కేంద్రాలకు ఫిజియోథెరపీకి చెందిన 20మంది, ఎన్.ఆర్ఎస్‌టీసీ నుంచి 14మంది చిన్నారులు హాజరు కావడంపై ఆమె సంతృప్తి వ్యక్తంచేశారు. ఏపీవో గోపిచంద్, వైద్యురాలు పి.స్వాతి, ఎంఆర్పీలు వై .శ్రీనివాసరావు, టి.రామునాయుడు పాల్గొన్నారు.

వసతి గృహాలు ప్రారంభం



బాలుర వసతి గృహన్ని ప్రారంభిస్తున్న పురిటిపెంట గ్రామ సర్పంచ్ సురేష్

గజపతినగరం రూరల్: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహల ను గజపతినగరం , పురిటిపెంట సర్పంచ్‌లు నరవ ఆదిలక్ష్మి, మండలసురేష్ సోమవారం ప్రారంభించారు. ఒక్కో వసతి గృహంలో 100 వరకు సీట్లు ఉంటాయని , ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న ఎస్సీ విద్యార్థులు చేరవచ్చునని వసతి గృహ ప్రత్యేక అధికారులు ఎస్. అప్పలనాయుడు, పి.మీనాక్షి తెలిపారు ఇటీవల ప్రభుత్వం ఎస్సీ బాలుర వసతి గృహన్ని ఎత్తి వేయడంతో ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరింది. అయితే దాన్నే తిరిగి డిగ్రీ విద్యార్థులలకు కేటాయించడం విశేషం. నెలిమర్ల, గజపతినగరం ప్రత్యేక అధికారులు పాపినాయుడు, రాధామణి పాల్గొన్నారు.

ఓటు విలువ తెలపండి:ఆర్డీవో



అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో శ్రీనివాసమూర్తి

బొండపల్లి : విజ్ఞానవంతులైన విద్యార్థులంతా గ్రామాల్లో ప్రజలకు ఓటు విలువ తెలియజెప్పాలని విజయనగరం ఆర్డీవో ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు నమోదు ప్రక్రియను ఆయన వివరించారు.

ప్రక్రియకు అవసరమైన ఫారం -6, 7,8ఎలపై వివరించారు. బోగస్ ఓట్లను ఏరివేసి పక్కాగా ఓటరు జాబితా సిద్ధంచేయాలని కోరారు. తహసీల్దార్ డి. బాపిరాజు, ఎంఈవో కె.సింహచలం, ఆర్ఐ కె, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సివిల్స్ విజేత గోపాలకృష్ణకు అభినందన సభ రేపు

గజపతినగరం రూరల్: జాతీయ స్థాయి సివిల్స్ పరీక్షల్లో 3వర్యాంకు సాధించి రోణంకి గోపాలకృష్ణ అభినందన సభ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించనున్నట్లు ఎస్ఐ పి. వరప్రసాద్ తెలిపారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సును విజయంతం చేయాలని కోరారు. ఎస్పీ పాలరాజుతో పాటు సీఐ లీలా రావు హజరుకానున్నట్లు తెలిపారు.

ఖైనీ గుట్కాలు పట్టివేత



స్వాధీనం చేసుకున్న గుట్కాలు

గజపతినగర రూరల్: ఖైనీలు, గుట్కాలను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ టి. వరప్రసాద్ సోమవారం తెలిపారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మెంటాడ మండలం గుర్ల తంగిరాజుపేటకు చెందిన గంధ్రేటీ సత్యంనుంచి రూ. 1500 విలువ చేసే ఖైనీలను స్వాధీనంచేసుకున్నారు.

అందని పారితోషికం

మెంటాడ: గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు ప్రజా సాధికార సర్వే నిర్వహించారు. మండలంలో 80మంది ఎన్యూమరేటర్లు , ఎనిమిది మంది సూపర్‌వైజర్లు కలిసి, 30 పంచాయతీల్లో సర్వే పూర్తి చేశారు. వీరిట రూ 2లక్షలు వచ్చి మూడు నెలలవుతున్నా రెవెన్యూ అధికారులు అందించలేదు.

హైస్కూల్ ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మెంటాడ వాసులు



మెంటాడ: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం బదిలీ ఉపాధ్యాయులకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పొట్నూరు శ్రీరాములు (పీడీ), జి. రాధిక (హిందీ పండిట్), రామకృష్ణ (ఇంగ్లీష్), రవిశంకర్ (లెక్కలు), దుర్గారావు (లెక్కలు), సాయి (తెలుగు), బి విజయభాస్కర్‌రావు (హెచ్ఎం) బదిలీపై వెళ్లారు. వీరికి శాలువలతో సత్కరించారు. సర్పంచ్ పాండ్రంకి కొండ మ్మ ముఖ్య అతిథిగా, స్కూల్ కమిటీ ఛైర్మన్ గెద్ద ధనుంజయరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎంపీటీసీ మండల సన్యాసమ్మ, గ్రామపెద్దలు జి. నారాయణ, అప్పలనాయుడు, యువజన సంఘ సభ్యుడు ఎం. విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో వైకల్యం దూరం

నెల్లిమర్ల: ప్రత్యేకావసరాల పిల్లలకు ఫిజియోథెరపీ చేయించడం వల్ల వైకల్యాన్ని దూరం చేయవచ్చని డాక్టర్ హిమబిందు అన్నారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేకావసరాల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు ఫిజియోథెరపీద్వారా వైకల్యాన్ని దూరంచేయవచ్చన్నారు. వారానికి ఒకసారి భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చేయించి లోపాలను సరిచేసుకోవచ్చన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద ఫిజియెథెరపీ చేయించి పరిస్థితి మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు బి.అప్పలనాయుడు, ఎం.బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

చచ్చినా... చావే!

● శ్మశానం లేక రెండు వర్గాల వారికి తీవ్ర ఇబ్బంది ● మృతదేహంతో 20 కిలోమీటర్లు వెళ్లాల్సిందే

పూసపాటిరేగ: మండకేంద్రంలో శ్మశానవాటిక తీవ్ర సమస్యగా మారింది. ఎవరైనా మృతి చెందితే ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ఇక్కడ ముస్లింలు, క్రైస్తవులు ఇబ్బంది పడుతున్నారు. హిందువులకూ స్థల సమస్య ఎదురవుతోంది. కేవలం ఆరడుగుల స్థలంలో అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోంది. ఏళ్లుగా సమస్య ఎదురవుతున్నా అధికారులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదు. గ్రామంలో సుమారు 30 కుటుంబాల ముస్లింలు నివసిస్తున్నారు. వీరిలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు ఎక్కడ నిర్వహించాలో తెలియని పరిస్థితి. గతంలో ఎక్కడ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించాలో తెలియక ఒక ముస్లిం కుటుంబం ఇంటిముందే నిర్వహించాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. మరికొంతమంది సుమారు 20 కిలోమీటర్ల దూరంలోని రణస్థలం లేదా విజయనగరంలో అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోంది. దీనిపై స్థానిక నేతలకు, మండల, జిల్లా అధికారులతోపాటు, కలెక్టర్ దృష్టికీ తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. రెండుసార్లు మృతదేహాన్ని రెవెన్యూ కార్యాలయం ఎదుట ఉంచి, ధర్నా నిర్వహించారు. ఇలా చేసిన ప్రతిసారీ త్వరలోనే శ్మశానవాటికకు భూమి కేటాయిస్తామని హామీలు ఇవ్వడం మినహా ఆచరణ కనిపించలేదు. క్రైస్తవుల పరిస్థితీ ఇంతే. తహసీల్దారుతోపాటు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేదు. హిందువులకు జాతీయరహదారి పక్కనే చెరువుగట్టుపై ఆరడుగుల స్థలం ఉండటంతో ఇక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. కాగా కర్మకాండలు నిర్వహించేందుకు తగిన స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మొత్తమ్మీద మండల కేంద్రంలో అన్ని వర్గాల వారికీ శ్మశాన స్థలమే పెద్ద సమస్యగా మారింది. తగిన స్థలం చూపించి కే టాయించాలని అందరూ కోరుతున్నా అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతోనే సమస్యలు ఎదుర వుతున్నాయని వీరంతా వాపోతున్నారు. ఈ నేప థ్యంలో సమస్య తీవ్రతను గుర్తించేలా పోరాటానికి సిద్ధమవుతున్నారు.

ఈ సమస్యపై తహసీల్దారు ఎర్నాయుడిని వివరణ కోరగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ఇప్పటికే వీఆర్వోకి ఆదేశాలిచ్చానన్నారు. అనుకూలమైన స్థలం చూసి అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని తెలిపారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన (ఫైల్)


తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం (ఫైల్)

సామాజిక భవనం నిర్మించరూ!


తాటాకు షెడ్‌లో విశ్రాంతి తీసుకుంటున్న మత్స్యకారులు

ముక్కాం(భోగాపురం): తీరప్రాంత ముక్కాంలో సామాజిక భవనం లేక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారు. సేద తీరేందుకు సముద్రం ఒడ్డున గతంలో ఎంపీ నిధులతో భవనం నిర్మించారు. వేటనుంచి వచ్చిన వారు కొంత సమయం విశ్రాంతి తీసుకొనేవారు. అక్కడే వలలకు మరమ్మతులు జరిపేవారు. ప్రస్తుతం అది పూర్తిగా శిథిలమైంది. దీంతో ఆ భవనంలోకి వెళ్లాలంటేనే భయాందోళన చెందుతున్నారు. తీరంలో తాటాకు శాలలు ఏర్పాటు చేసుకొని విశ్రాంతి తీసుకొంటున్నారు. సామాజిక భవనం మంజూరు చేయించాలని కోరుతున్నారు.

ఆధార్ అనుసంధానం చేసుకోండి

నెల్లిమర్ల: ఉపాధి వేతనదారులు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఎంపీడీవో కె.రాజ్‌కుమార్ సూచించారు. వేతన చెల్లింపుల్లో ఇబ్బందులు తొలగుతాయన్నారు. మంగళవారం నుంచి పది రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తారని, సభలకు హాజరై ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

పూసపాటిరేగ: పంచాయతీల వారీగా సమస్యల పరిష్కారానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని ఉపాధి ఏపీవో కిరణ్మయి తెలిపారు. పదో తేదీ వరకు ఉపాధి కూలీలు ఆయా పంచాయతీల పరిధిలో బ్యాంకు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డుతో హాజరై తమ ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలన్నారు. సంబంధిత బ్యాంకు సిబ్బంది కూడా ఈ కార్యక్రమానికి వచ్చి సమస్యల పరిష్కారంపై కృషిచేస్తారన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి చేయండి

నెల్లిమర్ల: డ్వాక్రా సంఘాల బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని వెలుగు ఏపీఎం విజయలక్ష్మి అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో సంఘాల ఆఫీస్ బ్యారర్లకు, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1955 పరస్పర సంఘ చట్ట ప్రకారం సంఘాలు బలోపేతానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సంఘ నిర్మాణంలో ఆఫీస్ బేరర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. సంఘం నిర్వర్తించే పనులు వీవోలకు అవగాహన కల్పించాలన్నారు. సంఘాల నుంచి కలిగే ప్రయోజనాలను నిర్మాణాత్మకంగా తెలియబరచాలన్నారు. ఏసీ లెంక రాజ్యలక్ష్మి, స్త్రీ నిధి ఏజీఎం రమణ, సీసీలు పాల్గొన్నారు.

పేదలందరికీ జి+3 ఇళ్లివ్వండి

మాజీ మంత్రి సాంబశివరాజు డిమాండ్

నెల్లిమర్ల: నగర పంచాయతీలోని పేదలందరికీ జి+3 ఇళ్లు మంజూరు చేయాలని వైసీపీ కేంద్ర పాలక మండలి సభ్యుడు, మాజీ మంత్రి పి.సాంబశివరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తహసీల్దార్ చిన్నారావును కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పంచాయతీలో ఏళ్లుగా సొంత ఇల్లులేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఇంతవరకు ఇళ్లు మంజూరు చేయాలేదన్నారు. జి+3 ఇళ్లు నిర్మించి పేదలకు ఇస్తామని చెప్పి కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. అధికారులు స్పందించి పేదలకు జి+3 ఇళ్లు ఇవ్వాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు నక్కాన వెంకటరావు యాదవ్, కంది శ్రీరాములు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సాంబశివరాజు

మౌలిక వసతులు ఆన్‌లైన్ చేయండి

నెల్లిమర్ల: గ్రామాల్లో ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులు ఆన్‌లైన్ చేయాలని ఎంపీడీవో కె.రాజ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా నివాస గృహాలు, వీధి కాలువలకు జియోట్యాగింగ్ చేసి ఆన్‌లైన్ చేయాలని అన్నారు. ఈ జియోట్యాగింగ్ వల్ల కాలువల స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. అదే విధంగా ఇంటి పన్నులు చెల్లించని వారు, చెల్లింపులు జరపని వారి వివరాలు సులభతరంగా తెలుసుకోవచ్చన్నారు. అంతే కాకుండా జియో ట్యాగింగ్ వల్ల పారిశుధ్య పనులు సక్రమంగా జరుగుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంటు రోగాలు వ్యాపించకుండా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించి వేగవంతానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ హెచ్.భానోజిరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.


కార్యదర్శులతో సమావేశమైన ఎంపీడీవో రాజ్‌కుమార్


అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు,సిబ్బంది

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

పూసపాటిరేగ: ఎం ఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యాకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి రాజవీధి మీదుగా భారీ ర్యాలీని నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి రాకేష్‌వర్మ మాట్లాడుతూ మంగళవారం నుంచి మండలంలో వాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు.. తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నామని, ఈ రెండు వ్యాధులూ ప్రాణాంతకమైనవని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ శాంతిస్వరూప్ మాట్లాడుతూ ఈ టీకాలను 9 నెలల వయసున్న చిన్నారుల నుంచి 15 ఏళ్లు వచ్చే వయసు గల వారి వరకు అందరికీ వేయించాలన్నారు. పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వీటితోపాటు అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో కూడా ఈ వాక్సిన్‌ను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఇందుకుగాను అన్నిశాఖల అధికారులతోపాటు, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయండి

పూసపాటిరేగ: మండలంలో ఈఎస్‌ఐ డిస్పెన్సరీ ఏర్పాటుచేయాలని జాయింట్ డెరెక్టర్ రామకోటికి సోమవారం విశాఖలో సీఐటీయూ జాయింట్ సెక్రటరీ గోవిందరావు వినతిపత్రాన్ని అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో సుమారు 20వేల మంది కార్మికులున్నారని, అనేక పరిశ్రమలున్నాయని, వీరంతా పైడిభీవరం వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ మండల కేంద్రంగా భోగాపురం, డెంకాడ మండలాల నుంచి అనేకమంది కార్మికులు వస్తున్నారని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే పైడిభీవరం వెళ్లడం సమస్య అన్నారు. పూసపాటిరేగలో డిస్పెన్సరీ ఏర్పాటుచేస్తే మేలని, చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎ.జగన్‌మోహన్‌రావు, మైలాన్ పరిశ్రమ కార్మికనాయకులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర : ఫిదా
శ్రీనివాస : ఏజెంట్ భైరవ

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ : గౌతమ్‌నంద

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ : గౌతమ్ నంద



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

కొత్తవలస: ఎంఆర్ వ్యాక్సిన్ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయాలని కొత్తవలస పీహెచ్‌సీ వైద్యాధికారి టీ.గార్గీదేవి సూచించారు. సోమవారం ఆమె కొత్తవలస పీహెచ్‌సీలో ఉపాధ్యాయులకు ఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధి రాకుండా ఈ వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.



ముషిడిపల్లిలో సరిహద్దు కందకం పనులు పరిశీలిస్తున్న ఏపీవో

సరిహద్దు కందకాలతో ఎంతో మేలు

శృంగవరపుకోట రూరల్ : రైతులు తమ పొలాల్లో సరిహద్దు కందకాలు తవ్వుకుంటే ఎంతో మేలని ఉపాధి హామీ పథకం ఏపీవో బొత్స చిన్నప్పయ్య అన్నారు. సోమవారం ఆయన ముషిడిపల్లి పంచాయతీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం ఏపీవో మాట్లాడుతూ వీటితో రైతులు నీరు నిల్వ చేసుకోవచ్చని, పొలం మట్టి కొట్టుకుపోదన్నారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు ఐదుగురు రైతుల పొలాల్లో వీటిని తవ్వించామని తెలిపారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు సూర్యారావు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామ సభలు

వేపాడ : ప్రధానమంత్రి అవాస్ యోజనలో ఇళ్ల మంజూరుకు లబ్ధిదారులను గుర్తిపునకు ఆగస్టు 1 నుంచి 9 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు మండల గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్ ఎ.రమేష్ తెలిపారు. 1న ముకుందపురం, ఓబలయ్యపాలెం, బొద్దాం, పాటూరు ల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. 2న కేజీపూడి, ఆర్ఎస్ పేట, పీకేఆర్ పురం, సోంపురం, 3న జాకేరు, అరిగిపాలెం,జగ్గయ్యపేట, గుడివాడ, 5న ఆతవ, చామలాపల్లి, దబ్బిరాజుపేట, కరకవలస, ఆకులసీతంపేటలో నిర్వహిస్తామన్నారు. 7న వేపాడ, వల్లంపూడి, వీలుపర్తి, సింగరాయి, 8న వావిలపాడు, నల్లబిల్లి, నీలకంఠరాజపురం, చినగుడిపాల, 9న బానాది, బల్లంకి, కేఆర్ పేట, కుమ్మపల్లి గ్రామాల్లో సభలను నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తామని చెప్పారు. సభలు విజయవంతానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న వైద్యాధికారి వెంకటేశ్వరరావు

వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశలకు శిక్షణ

వియ్యంపేట(కొత్తవలస రూరల్): ఎంఆర్ టీకా కార్యక్రమంపై అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బందికి వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేశ్వరరావు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే టీకాతో తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. టీకాలు వేసేప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

శృంగవరపుకోట : విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ తమ సత్తా చాటాలని ఎస్ఐలు అబ్దుల్‌మారూఫ్, నరేష్ సూచించారు. సోమవారం వారు పుణ్యగిరి రోడ్డులోని ఎస్టీ వసతిగృహ విద్యార్థులకు వాలీబాల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలని ఆకాంక్షించారు. పోలీసులు సేవా నిరతిని విద్యార్థులు, వార్డెన్ కొనియాడారు.



విద్యార్థులకు వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఎస్ఐలు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

● ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం ఆమె కళ్లేపల్లి శివారు పూడివానిపాలెంలో రక్షిత నీటి పథకాన్ని, పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో పని చేస్తోందన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు సీత గొర్లెవానిపాలెం నుంచి కళ్లేపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ ముసలినాయుడు, ఎంపీటీసీ సభ్యులు కన్నబాబు, మల్లునాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ..

లచ్చింపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే.. తనిఖీ చేశారు. ఈ సమయంలో కేంద్రంలో కేవలం ముగ్గురు పిల్లలు ఉండడం, కార్యకర్త లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రీవెన్స్ పరిశీలన..

ఎల్.కోట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రీవెన్స్‌కు వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడారు. సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్ రాములమ్మకు సూచించారు.

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ..
విద్యార్థికి ఆర్థిక సాయం

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కొట్యాడ-తలారి గ్రామానికి చెందిన కంపర భాస్కరరావు అనే విద్యార్థికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రాంప్రసాద్ రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం విద్యార్థి తల్లి రామలక్ష్మికి అందజేశారు. భవిష్యత్‌తో మరింత సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, గ్రామపెద్దలు గుమ్మడి రామారావు, గుమ్మడి అప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

వనం-మనంతో పర్యావరణ పరిరక్షణ

జామి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనం-మనం కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో అందరూ చేపడితే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జామి ఎస్ఐ ఎస్.రాజు అన్నారు. సోమవారం ఈయన జామి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని సూచించారు. వేతపాలెంలో 30, జామి స్టేషన్ పరిధిలో 20 మొక్కలు నాటినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎస్ఐ రాజు తదితరులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

శృంగవరపుకోట రూరల్ : వీరనారాయణం ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులను హెచ్ఎం నగేష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఆ ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని విద్యార్థులు గుర్తుచేసుకున్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులతో గ్రామస్థులు

సమస్యల్లో ఎస్టీ వసతిగృహం విద్యార్థులు

శృంగవరపుకోట : ఎస్.కోట-పుణ్యగిరి రోడ్డులోని ఎస్టీ బాలుర వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఆర్.శ్రీను అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ వసతిగృహం వార్డెన్ విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. అసలు వసతిగృహానికి రావడం లేదని తెలిపారు. వసతిగృహం గదుల్లో లైట్లు లేవన్నారు. దీంతో విద్యార్థులు చీకట్లోనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా పలు ఇబ్బందులతో వారు సతమతమవుతున్నారని వాపోయారు. దీంతో వారు చదువులు సాగడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యలను తీర్చాలని కోరారు. లేదంటే పోరాడతామని హెచ్చరించారు.

ఎస్సీ వసతిగృహం ప్రారంభం

శృంగవరపుకోట : ఎస్.కోటలోని పందిరప్పన్న జంక్షన్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్సీ వసతిగృహాన్ని ఎంపీపీ రెడ్డి వెంకన్న సోమవారం ప్రారంభించారు. ఇప్పటివరకు ఎస్సీ విద్యార్థులకు వసతిగృహం ప్రత్యేకంగా లేదని, దీనిపై ప్రభుత్వం స్పందించి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వార్డెన్ గొర్లె గోవింద సన్యాసిరావు మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఇందులో చేరాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

ఇద్దరిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసు

కొత్తవలస: మద్యం తాగి మోటార్ సైకిళ్లను నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.ప్రశాంత్ కుమార్ తెలిపారు. కొత్తవలసలో సోమవారం చేసిన తనిఖీల్లో వీరు పట్టుబడ్డారన్నారు. వీరి నుంచి మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని, వారిని అరెస్టు చేశామని చెప్పారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశామన్నారు.

మందుగుండు తయారీదారులపై బైండోవర్

కొత్తవలస: చింతలదిమ్మకు చెందిన ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసు నమోదు చేశాని ఎస్ఐ కె.నీలకంఠం తెలిపారు. ఆ గ్రామంలోని ఓ సామాజికవర్గానికి చెందినవారు ఎక్కువగా మందుగుండు తయారు చేస్తుంటారన్నారు. అటువంటి వారిని ఐదుగురిని గుర్తించి కేసు నమోదు చేశామని చెప్పారు.

పిడుగుపాటుకు గేదె మృతి

మంగళపాలెం(కొత్తవలస రూరల్) : మంగళపాలెం శివారు లక్ష్మీనారాయణపురం వాసి పొలమరశెట్టి అప్పారావుకు చెందిన పాడి గేదె సోమవారం సాయింత్రం పిడుగుపాటుకు మృతి చెందినట్టు తహసీల్దార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. దీని విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని చెప్పారు. గేదె మృతిచెందడంతో రైతు లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------గౌతమ్‌నంద
శ్రీవెంకటేశ్వర ------------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ----------------------ఫిదా
శ్రీరాజా-----------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ-------------వాసుకి

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

ముద్రగడను నిర్బంధించడం తగదు

పాచిపెంట: శాంతియుతంగా పాదయాత్రకు సన్నద్ధమైన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను పోలీసులు గృహనిర్బంధించడం సమంజసం కాదని స్థానిక తెలగ సంఘ అధ్యక్షుడు చిలకలపల్లి గురునాథ రావు అన్నారు. కాపులను వెనుకబడిన తరగతుల్లో చేరుస్తామని ఎన్నికల్లో అధికార పార్టీనేతలు హామీ ఇచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న అమలు చేయలేదన్నారు. మంజునాథ కమిషన్ వేసి కాలయాపన చేస్తూ బీసీలుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈస్థితిలో ముద్రగడ పాదయాత్ర చేయడం నేరమా అని ఆయన ప్రశ్నించారు.

అభివృద్ధి పనుల పరుగు

- చైర్‌పర్సన్ విజయ కుమారి
- అజెండాల్లో అన్ని అంశాలకు సమావేశంలో ఆమోదం

సాలూరు: పట్టణంలో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. సోమవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ హా లులో పాలకవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు అజెండాలో ప్రవేశపెట్టారు. వీటిని పాలకవర్గం ఆమోదించింది. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వార్డు సందర్శనలో దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రతిపాదనలు చేసిన వెంటనే ఆమోదం తెల్పుతున్నామన్నారు. టెండర్లు, వర్క్‌ఆర్డర్లు ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో అభివృద్ధి పనులు జరిగేలా చూడాలన్నారు. పింఛన్ల పంపిణీ ఆలస్యం నివారించేందుకు ట్యాబ్‌లు కొనుగోలు చేయాలన్నారు. అద్దె ప్రాతిపదిక ఎక్సకవేటర్‌ను తీసుకుని ఆక్రమణలు తొలగిస్తే బాగుంటుందని వైస్‌చైర్మన్ కాకి రంగ, వైసీపీ కౌన్సిలర్లు వంగపండు అప్పలనాయుడు, మజ్జి అప్పారావు, నాగరాజు సూచించారు. దీంతో ఎక్సకవేటర్ కొనుగోలు పునరాలోచన చేయాలని చైర్‌పర్సన్ అన్నారు. కొళాయి కనెక్షన్‌లు అవసరం లేదని 27మంది దరఖాస్తు చేసుకోగా ఈమేరకు పాలకవర్గం ఆమోదించింది. ఏళ్ల తరబడి వసూలు కా ని పన్నులపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆ దేశించిందని కమిషనర్ పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. ఈమేరకు రిపోర్టులను పరిశీలించగా 592 ఎసెస్‌మెంట్స్ వచ్చాయని వాటి నుంచి రూ. 70.31లక్షలు వసూలు కావాల్సి ఉందని తెలిపారు. హేపీ సండే కార్యక్రమ నిర్వహణకు రూ.లక్ష పాలకవర్గం కేటాయించింది.

కమిషనర్‌కు సన్మానం

ఏళ్ల తరబడి కోర్టు వివాదంలో ఉన్న మున్సిపల్ పెద్దమార్కెట్ స్థల వివాద పరిష్కారానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడును చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు సత్కరించారు. జన్మభూమి కమిటీ సభ్యులు జి. మాధవరావు, ఎన్. చిట్టి, కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



కమిషనర్‌ను సత్కరిస్తున్న చైర్‌పర్సన్ , సభ్యులు

మావో వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు



వాహనతనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సాలూరు రూరల్: మావోయిస్ట్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం పోలీసులు విస్తృతంగా వాహనతనిఖీలను నిర్వహించారు. ఈ వారోత్సవాలు మరో మూడు రోజుల్లో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఏవోబీలో ఆంధ్ర,ఒడిశా పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కార్యాచరణ చేశారు. గాలింపును ముమ్మరం చేశారు. వాహన రాకపోకలపై నిఘా ఉంచారు. వాహన తనిఖీలను నిర్వహిస్తున్నారు. సాలూరు రూరల్ ఏఎస్ఐ తమ్మయ్య ఆధ్వర్యంలో దండిగాం రోడ్డులో ఆకస్మికంగా వాహనాలను సోదాలు నిర్వహించారు. అనుమానితులను ప్రశ్నించారు.

మోహన్ మాస్టారు సేవలు శ్లాఘనీయం



మోహనరావును సన్మానిస్తున్న పనసలపాడు గ్రామస్థులు

సాలూరు రూరల్: పనసలపాడులో మరడాన మోహనరావు మాస్టారు సేవలు శ్లాఘనీయమని పి. కోనవలస ఉపసర్పంచ్ పెదకాపు అప్పమ్మ అన్నారు. సోమవారం బదిలీపై వెళ్లిపోతున్న మోహనరావును గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎనిమిదేళ్లుగా గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. గ్రామపెద్ద పెదకాపు చిన్నయ్య ఉన్నారు.

వరుస వరినాట్లతో తెగుళ్లు దూరం



వరినాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

మెంటాడ: మెంటాడ, జయితి గ్రామాల్లో సోమవారం వరుస క్రమంలో వరినాట్లు రైతులతో నాటించారు. ఈ సందర్భంగా ఏఓ రాజశేఖర్ మా ట్లాడుతూ ఇలా వేయడం వల్ల సోకకుండా గాలి వెలుతురు సక్రమంగా తగిలి తెగుళ్లు సోకమన్నారు. అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచించారు. రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లోకేష్, జి.శ్రీరాం పాల్గొన్నారు.

సదుపాయాలు లేకుండా చదువులా?

- ఎస్‌ఎఫ్‌ఐ నేత పైడిరాజు
- గిరిజన విద్యార్థుల ర్యాలీ



ఆండ్రలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పాచిపెంట: గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర వ్యా ప్తంగా ఉద్యమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ స్థానిక ఎస్ఎఫ్ఐ నేత బి.పైడిరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పాఠశాలలు తెరిచి 40 రోజులవుతున్నా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదని గిరిజన సంఘ నాయకులు మం చాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం బాధాకరమన్నారు. గిరిజన సంఘ మండల నాయకులు ఎం.శ్రీనివాసరావు, సీపీఎం నేత కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఏజెన్సీ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

సాలూరు రూరల్: ఏజెన్సీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ సో మవారం ఏజెన్సీలో పాఠశాలల బంద్ నిర్వహించింది. బాగువలస, మామిడిపల్లి, కురుకూటిల్లో పాఠశాలల మూయించారు. బాగువలసలో ర్యాలీ చేశారు. ఎస్ఎఫ్ఐ నేత మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు బాధ్యను అప్పగించి, ప్రభుత్వ విద్య నిర్వీర్యానికి పూనుకొంటుందన్నారు. రేషన్‌లైజేషన్ పేరుతో పాఠశాలలను మూసి వేస్తోందన్నారు. ఏజెన్సీ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మెంటాడ: ఆండ్ర గ్రామంలో సోమవారం గిరిజనుల సమస్యలపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో ఆండ్ర ఏజెన్సీ బంద్‌లో భాగంగా ఈ ర్యాలీ చేపట్టారు. రాములు మాట్లాడుతూ, గిరిజన గ్రామాలను ఐటీడీఏ పరిధిలోకి చేర్చాలని, విద్య, వైద్య సేవలు సక్రమంగా అందించాలని కోరారు. మలేరియా జోన్‌గా ప్రకటించాలన్నారు. ఆండ్రలో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 108 వాహనాన్ని మెంటాడ పీహెచ్‌సీ నుంచి నడపాలని కోరారు. ఆండ్ర రిజర్వాయర్ నిర్వాసితులకు చేపల సొసైటీ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఆండ్ర ఆశ్రమ పాఠశాలలో అదనపు గదులు భవనం, ప్రహారీలు పూర్తి చేయాలన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్న ప్రజాప్రతినిధుల హామీ అమలు చేయాలన్నారు. ఏజెన్సీ యువజన సంఘం నాయకులు ఎం . జోగుదొర, ఎ. గౌరినాయుడు, కె.రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసుల దాడి

విజయనగరం క్రైం: పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ వన్ పరిధిలోగల వీటీ అగ్రహారంలో బెల్టుషాపుపై ఎక్సైజ్ సర్కిల్ వన్ సీఐ పి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మధరావు, సిబ్బంది దాడి చేశారు. 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడు దొంతల అప్పలనర్సయ్యను అరెస్టు చేశామని సీఐ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ఈ షాపులు ఉంటే 810636954 నెంబరుకు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. బెల్టుషాపులకు మద్యం అందించే లైసెన్సుడ్ షాపులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న చైర్మన్, తదితరులు

మొక్కలు నాటి సంరక్షించండి

విజయనగరం టౌన్: విద్యార్థులు మొక్కలు నాటడమే గాకుండా వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని చైతన్య స్కూల్‌లో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నదన్నారు. వనం-మనం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని చెప్పారు. విద్యార్థులు వనం-మనంపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు ఇంటి వద్ద మొక్కలు నాటేలా చూడాలని ఓరారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కోరాడ రాజేష్, డైరక్టరు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రీడల్లో కోరుకొండ విద్యార్థుల ప్రతిభ

విజయనగరం రూరల్:చిత్తూరు జిల్లా కలికిరి సైనిక పాఠశాలలో ఈనెల 24నుంచి 28వ తేదీ వరకూ నిర్వహించిన సౌత్‌జోన్ క్రీడల పోటీల్లో కోరుకొండ సైనిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ కల్నల్ రుద్రాక్ష అత్రితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

4న సీవీవీ జయంత్యుత్సవం

దాసన్నపేట: భౌగోళిక ఆధ్యాత్మిక సేవాసంస్థ, జగద్గురు పీఠం విజయనగరం శాఖ ఆధ్వర్యంలో మాస్టర్ సీవీవీ 149వ జయంత్యుత్సవాన్ని ఈనెల 4న నిర్వహించనున్నట్టు పీఠం ప్రతినిధి యూవీఏఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. జి.నరసింగరావుతో ప్రత్యేక కార్యక్రమం, గాజులరేగ బృందంచే సంకీర్తన, మొయిద నారాయణరావు బృందంచే భక్తి సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

విజయనగరం(ఆంధ్రజ్యోతి):మండలంలోని రాకోడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ ఇంటి నిర్మాణం వివాదాస్పదమైంది. రోడ్డును ఆక్రమించేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని కాపు రామారావు, చిన్నమ్మలపై స్థానికులు రాయి సుశీల, రాయి సూర్యనారాయణ, రాయి సామాలమ్మ, రాయి అప్పన్నలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నిర్మాణదారులు పీఎస్‌కు వచ్చి తమ స్థలం వరకే నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

ఎంఆర్ టీకాపై అవగాహన

విజయనగరం కల్చరల్: గాజులరేగ నారాయణ స్కూల్‌లో ఎంఆర్ టీకాపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం మొయిద నారాయణరావు మాట్లాడుతూ 9వ నెల నుంచి 15 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా టీకాలు వేయించాలని తల్లిండ్రులకు చెప్పేందుకు ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో తెలుగుభాషా సంఘం అధ్యక్షుడు ఆర్.బి.రామునాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఇసుక కొరత!



- నిలిచిన ఇళ్ల నిర్మాణాలు
- పెరిగిన ధరలతో లబ్ధిదారుల ఆందోళన
- అందరికీ ఇళ్ల పథకంపై ప్రభావం
- చోద్యం చూస్తున్న అధికారులు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో గత వారం రోజులుగా ఇసుక కొరత తీవ్రంగా ఉంది. దీని ప్రభావం అందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారులపై పడింది. పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. అధిక ధరలకు ఇసుక కొనుగోలు చేయలేక, నిర్మాణాలను సగంలో నిలిపివేయలేక ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి నెలలో రథసప్తమి, భీష్మఏకాదశి వంటి మంచి రోజుల్లో ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు ప్రారంభించారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒక ట్రాక్టరు మీడియం ఇసుక రూ.1600లు కాగా, ప్లాస్టింగ్ ఇసుక రూ.1,900 ఉండేది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ఉచితమే అయినప్పటికీ, ట్రాక్టరు రవాణా చార్జీలు, డ్రైవర్, ట్రాక్టరు మెయింటినెన్స్ చార్జీలతో కలిపి ట్రాక్టర్ ఓనర్లు ఇసుకను విక్రయించే వారు. విజయనగరం పట్టణానికి నెల్లిమర్ల, గుర్ల, డెంకాడ, గజపతినగరం మండలాల పరిధిలోని పలు గ్రామాల నుంచి ఇసుక ట్రాక్టర్లు, లారీలపై వస్తోంది.



ట్రాక్టర్లపై తరలిస్తున్న ఇసుక

ఇటుక ధర పైపైకి..

ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక ధర కూడా బాగా పెరిగింది. మార్చి నెలాఖరు నాటికి ఒక ట్రాక్టర్ లోడు (2వేలు ఇటుక) రూ.7,500 ఉండేది. ప్రస్తుతం రూ.10వేలకు పెరిగింది. విజయనగరం పట్టణానికి రామతీర్థాలు, నెల్లిమర్ల, జమ్ము, గుర్ల మండలంతో పాటు విశాఖ జిల్లా పద్మనాభం తదితర ప్రాంతాల నుంచి ఇటుక విజయనగరం వస్తోంది. వీటి ధర పెరిగిపోవడంతో అందరికీ ఇళ్ల పథకం కింద పట్టణంలో ఇళ్లు నిర్మిస్తున్న వారిపై ప్రభావం తీవ్రంగా పడింది.

అమాంతం పెరిగిన ధర

ఇంటి నిర్మాణదారులకు ఇసుక అవసరాన్ని గుర్తించిన ట్రాక్టరు యాజమానులు అర్ధరాత్రి, వేకువజామున ఇసుకను పట్టణానికి తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మీడియం ఇసుక ధర ప్రస్తుతం రూ.2,700 కాగా, ప్లాస్టింగ్ ఇసుక రూ.3వేలు పైబడి ఉంది. ఇంతధర పెట్టి ఇసుక కొనుగోలు చేయలేని పరిస్థితిలో లబ్ధిదారులు ఉన్నారు.

ఇసుకపైనే చర్చ...

రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణా రంగారావు కలెక్టరేట్ ఆడిటోరియంలో గత నెల అందరికీ ఇళ్లు పథకంతో పాటు మండలాల పరిధిలోని గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఇసుక ధరపై ప్రధానంగా చర్చ జరిగింది. ఇసుక ఉచితమని ప్రభుత్వం చెబుతుంటే.. ఇష్టానుసారంగా రేట్లు పెట్టి విక్రయించడమేమిటన్న ప్రశ్న వచ్చింది. దీనిపై నిఘా పెంచి, ఇంటి నిర్మాణదారులకు తక్కువ ధరకే ఇసుక లభ్యమయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి రంగారావు అధికారులకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుకను తక్కువ ధరకు సరఫరా చేయించగలిగితే, విజయనగరం పట్టణంలో ఇసుక కొరత కొంతమేరైనా తగ్గే అవకాశం ఉంది. హౌసింగు అధికారులు అందించిన సమాచారం ప్రకారం అందరికీ ఇళ్లు పథకం కింద ఇసుక కొరత వల్ల 300 నుంచి 400 ఇళ్లు నిలిచిపోయినట్టు సమాచారం.



రోడ్డు పక్కన నిల్వ ఉంచిన ఇసుక

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- ఎమ్మెల్యే మీసాల గీత
- బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో మున్సిపల్, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డులోని బీటీ రోడ్డు పనులకు ఆమెతో పాటు మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలోనే మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు కూడా మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మున్సిపల్ సాధారణ నిధులతో పాటు, 13, 14వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మీ, టీడీపీ నాయకులు ఐవీపీరాజు, ఎస్ఎన్ఎం రాజు, సైలాడ త్రినాథ్, కనకల మురళీ మోహన్, మద్దాల ముత్యాలరావు, కర్రోతు నర్సింగరావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గీత, తదితరులు

బీసీ కళాశాల హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

విజయనగరం టౌన్:పట్టణంలోని బీసీ కళాశాల హాస్టల్‌ను విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత సోమవారం సందర్శించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇక్కడి సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, కౌన్సిలర్లు ప్రసాదుల కనకమహాలక్ష్మీ, రౌతు పద్మ ఉన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: రాక్షసి
శ్రీకృష్ణ	: కావేరి
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: నిన్ను కోరి
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: శమంతకమణి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

అధ్వానంగా 22వ వార్డు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 22వ వార్డు అధ్వానంగా ఉంది. మురుగుకాలువల్లో పూడికతీత సక్రమంగా జరగడం లేదు. ఏ వీధి చూసినా చెత్తతో నిండిపోతుంది. వర్షం పడితే మురుగునీరు రోడ్డెక్కుతోంది. వార్డులోని కోదండ రాముని ఆలయం, పాఠశాల ఆవరణ డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇక్కడ పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. మురుగు కాలువల నుంచి పైపులైన్లు వెళుతుండడంతో కొళాయి నీరు కలుషితమవుతోంది. కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. వార్డులోని శివారు ప్రాంతాల్లో రోడ్లు లేవన్నారు. వార్డు పర్యటనలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్యలు తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని వార్డువాసులు వాపోతున్నారు. స్వచ్ఛ నగరంగా మార్చాలని అధికారులు కోరుతున్నారే తప్ప ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు.



పూడుకుపోయిన కాలువ


ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

శృంగవరపుకోట:ఎస్.కోట విజ్ఞానజ్యోతి కళాశాలలో ఆదివారం రాత్రి ఫ్రెషర్స్ డే వేడుకలు కరస్పాండెంట్ కోటరావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలకు కేరాఫ్ రామకృష్ణనగర్

● నోచుకోని మౌలిక వసతులు ● వినతులిస్తున్నా పట్టించుకోని అధికారులు ● అవస్థల నడుమ కాలనీవాసుల జీవనం

విజయనగరం కల్చరల్: రింగురోడ్డు సమీపంలోని రామకృష్ణనగర్ మౌలిక వసతులకు నోచుకోలేదు. 2005లో కాలనీ ఏర్పడిన ప్పటి నుంచి నేటి వరకు పూర్తి స్థాయిలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయలేదు. కాలనీలో నీటి సదుపాయం అరకొరగానే ఉంది. ఇక్కడకు మూడు రోజులకో సారి నీటి ట్యాంకర్‌ను మున్సిపల్ యంత్రాంగం పంపిస్తోంది. సామూహిక మరుగుదొడ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి. ఇక్కడి సమస్యలపై పలుమార్లు స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందిస్తున్నా బుట్టదాఖలవుతున్నాయి తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదు. కాలువలు పూడుకుపోయాయి. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రామకృష్ణనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



సీసీ రోడ్లకు నోచుకోని రామకృష్ణనగర్



కాలనీకి బోరుబావే దిక్కు

విద్యుత్ సదుపాయం లేదు



12 ఏళ్లుగా ఇక్కడ విద్యుత్ సౌకర్యం లేదు. మరుగుదొడ్డు, తాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నోసార్లు విన్నవించుకుంటున్నా ఆలకించేవారు లేరు. కనీస సదుపాయాలు కల్పించండి.

- నారాయణమ్మ, కాలనీ వాసి

పాముల బెడద ఎక్కువ



విద్యుత్ లేని కారణంగా ఎటువైపు నుంచి పాములు వస్తాయో అన్న భయంతో బతుకుతున్నాం. విద్యుద్దీపాలు వేయడంతో పాటు కాలనీ సమస్యలు పరిష్కరించాలి.

- నారాయణరావు, కాలనీవాసి

బ్యూటీ సెంటర్లు, జిమ్‌లు

ఐశ్వర్య ఫస్ట్ బ్యూటీక్లినిక్	9490377210
అనూశ్రీ	9885532341
జేకే బ్యూటీ క్లినిక్	9849810996
చందన్ హెర్బల్	09922 233839
ఫెయిర్ స్పా	8099998406
అమృత	9490139994
స్వాతిస్	8347068470
లాలిత్య	9392394079
శ్రీ సిద్ధాస్	9290013265
గాయత్రీ	9966628176
నేహాస్	9885729832
శ్రీదుర్గా	9949150215
స్నిగ్ధ హెర్బల్	7396331787
మేఘనాస్	9966622556
షేర్ జీనియస్	08922 221394
శ్రీ బ్యూటీ క్లినిక్	9059542106
అక్షయ బ్యూటీ క్లినిక్	9441158843
ఆకర్షణ ఒబేసిటీ క్లినిక్	9848613188
పూనమ్ బ్యూటీ క్లినిక్	9441149204
రమాస్ బ్యూటీ క్లినిక్	7386789334
క్రేజీ బ్యూటీపార్లర్ మెన్స్	9440311174
అక్వా మల్టీజిమ్	9703959909
స్లిమ్ జిమ్	08922 225454
బాడీలైన్ జిమ్	08922 551180
గగన్ జిమ్	7032494019

పేదలకు జి+3 ఇళ్లివ్వండి

నెల్లిమర్ల: నగర పంచాయతీలోని పేదలందరికీ జి+3 ఇళ్లు మంజూరు చేయాలని వైసీపీ కేంద్ర పాలక మండలి సభ్యుడు, మాజీ మంత్రి పి.సాంబశివరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తహసీల్దార్ చిన్నారావును కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పంచాయతీలో ఏళ్లుగా సొంత ఇల్లులేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఇంతవరకు ఇళ్లు మంజూరు చేయాలేదన్నారు. జి+3 ఇళ్లు నిర్మించి పేదలకు ఇస్తామని చెప్పి కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు నక్కాన వెంకటరావు యాదవ్, కంది శ్రీరాములు ఉన్నారు.

ఆధార్ అనుసంధానం చేసుకోండి

నెల్లిమర్ల: ఉపాధి వేతనదారులు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఎంపీడీవో కె.రాజ్‌కుమార్ సూచించారు. వేతన చెల్లింపుల్లో ఇబ్బందులు తొలగుతాయన్నారు. మంగళవారం నుంచి పది రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తారని, సభలకు హాజరై ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	68-00
టమోటా(హైబ్రిడ్)	60-00
వంకాయలు	27-00
బీరకాయలు	20-00
బెండకాయలు	20-00
కాకర కాయలు	23-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	28-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	11-00
బంగాళదుంపలు	13-00
అల్లం	55-00
పచ్చిమిర్చి	38-00
క్యాప్సికమ్	55-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,630-00
22 క్యారెట్లు	27,260-00
వెండి కిలో	39,900-00

ప్రసాద్ సేవలు అభినందనీయం

● ఇన్‌స్పెక్టర్లు వెంకటరత్నం, కరీముల్లా

రింగురోడ్డు: ఫుడ్ కంట్రోలర్‌గా ప్రసాద్ చేసిన సేవలు అభినందనీయమని ఆ శాఖ ఇన్‌స్పెక్టర్లు వెంకటరత్నం, కరీముల్లాలు అన్నారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని ఆహార భద్రతా, తనిఖీ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన బి.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్‌ను సోమవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫుడ్ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ వృత్తిలో అంకితభావం, ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రసాద్ పనిచేశారన్నారు. ఉన్నతాధికారుల మన్ననలు పొం దారని తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కరీముల్లా మాట్లాడుతూ ప్రసాద్‌ను మిగిలిన ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అందరికీ సహాయ సహకారాలు అందించేవారని చెప్పారు. సన్మాన గ్రహీత ప్రసాద్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో సహచర సిబ్బంది, అధికారుల సహాయ సహకారాలు మరువలేనివి తెలిపారు. అంతకుముందు ప్రసాద్‌ను అధికారులు, సహచర ఉద్యోగులు దుశ్శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.



ఫుడ్ కంట్రోలర్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న అధికారులు, సహచరులు

ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయండి

పూసపాటిరేగ: మండలంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుచేయాలని జాయింట్ డైరెక్టర్ రామకోటికి సోమవారం విశాఖలో సీఐటీయూ జాయింట్ సెక్రటరీ గోవిందరావు వినతిపత్రాన్ని అందజేసిన ట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో సుమారు 20వేల మంది కార్మికులున్నారని, అనేక పరిశ్రమలున్నాయని, వీరంతా పైడిభీమవరం వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ మండల కేంద్రంగా భోగాపురం, డెంకాడ మండలాల నుంచి అనేకమంది కార్మికులు వస్తున్నారని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే పైడిభీమవరం వెళ్లడం సమస్య అన్నారు. పూసపాటిరేగలో డిస్పెన్సరీ ఏర్పాటుచేస్తే మేలని, చర్యలు తీసుకోవాలని కోరారు.

డీలర్లను పీడీఎస్ ఉద్యోగులుగా గుర్తించండి

● ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద సమస్యల పరిష్కారంలో విఫలం ● రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు బుగత

కలెక్టరేట్:రేషన్ డిపో డీలర్లను పీడీఎస్ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విజయనగరం పట్టణంలోని పింఛనర్ల భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ డిపోలకు కేటగిరి-1 ప్రకారం మాత్రమే విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈవిషయమై కలెక్టరు దృష్టికి తీసుకువెళతామన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్లు వద్ద ఉన్న సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. పాయింట్లు వద్ద ఈ వేయింగ్ మిషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సరుకుల్లో హెచ్చుతగ్గుల వల్ల డీలర్లు నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇటీవల మృతి చెందిన డీలరు కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున అందజేశారు. అనంతరం రెండోసారి రాష్ట్ర డీలర్ల సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన బుగత వెంకటేశ్వరరావుని డీలర్లు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సముద్రపు రామారావు, నారాయణరావు, అప్పారావు, భీమారావు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న డీలర్ల సంఘం నాయకులు

బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసుల దాడి

విజయనగరం క్రైం: పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ వన్ పరిధిలోగల వీటీ అగ్రహారంలో బెల్టుషాపుపై ఎక్సైజ్ సర్కిల్ వన్ సీఐ పి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మధరావు, సిబ్బంది దాడి చేశారు. 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడు దొంతల అప్పలనర్సయ్యను అరెస్టు చేశామని సీఐ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ఈ షాపులు ఉంటే 8106336954 నెంబరుకు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. బెల్టుషాపులకు మద్యం అందించే లైసెన్సుడ్ షాపులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న చైర్మన్, తదితరులు

మొక్కలు నాటి సంరక్షించండి

విజయనగరం టౌన్: విద్యార్థులు మొక్కలు నాటడమే గాకుండా వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని చైతన్య స్కూల్లో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నదన్నారు. వనం-మనం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని చెప్పారు. విద్యార్థులు వనం-మనంపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు ఇంటి వద్ద మొక్కలు నాటేలా చూడాలని ఓరారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కొరడ రాజేష్, డైరక్టరు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రీడల్లో కోరుకొండ విద్యార్థుల ప్రతిభ

విజయనగరం రూరల్:చిత్తూరు జిల్లా కలికిరి సైనిక పాఠశాలలో ఈనెల 24నుంచి 28వ తేదీ వరకూ నిర్వహించిన సౌత్‌జోన్ క్రీడల పోటీల్లో కోరుకొండ సైనిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ కల్నల్ రుద్రాక్ష అత్రితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

4న సీవీవీ జయంత్యుత్సవం

దాసన్నపేట: భౌగోళిక ఆధ్యాత్మిక సేవాసంస్థ, జగద్గురు పీఠం విజయనగరం శాఖ ఆధ్వర్యంలో మాస్టర్ సీవీవీ 149వ జయంత్యుత్సవాన్ని ఈనెల 4న నిర్వహించనున్నట్టు పీఠం ప్రతినిధి యూవీఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. జి.నరసింగరావుతో ప్రత్యేక కార్యక్రమం, గాజులరేగ బృందంచే సంకీర్తన, మొయిద నారాయణరావు బృందంచే భక్తి సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

విజయనగరం(ఆంధ్రజ్యోతి):మండలంలోని రాకోడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ ఇంటి నిర్మాణం వివాదాస్పదమైంది. రోడ్డును ఆక్రమించేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని కాపు రామారావు, చిన్నమ్మలపై స్థానికులు రాయి సుశీల, రాయి సూర్యనారాయణ, రాయి సామాలమ్మ, రాయి అప్పన్నలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నిర్మాణదారులు పీఎస్‌కు వచ్చి తమ స్థలం వరకే నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

ఎంఆర్ టీకాపై అవగాహన

విజయనగరం కల్చరల్: గాజులరేగ నారాయణ స్కూల్‌లో ఎంఆర్ టీకాపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం మొయిద నారాయణరావు మాట్లాడుతూ 9వ నెల నుంచి 15 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు చెప్పేందుకు ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో తెలుగుభాషా సంఘం అధ్యక్షుడు ఆర్.బి.రామునాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఇసుక కొరత!

- నిలిచిన ఇళ్ల నిర్మాణాలు
- పెరిగిన ధరలతో లబ్ధిదారుల ఆందోళన
- అందరికీ ఇళ్ల పథకంపై ప్రభావం
- చోద్యం చూస్తున్న అధికారులు





ట్రాక్టర్లపై తరలిస్తున్న ఇసుక

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో గత వారం రోజులుగా ఇసుక కొరత తీవ్రంగా ఉంది. దీని ప్రభావం అందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారులపై పడింది. పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. అధిక ధరలకు ఇసుక కొనుగోలు చేయలేక, నిర్మాణాలను సగంలో నిలిపివేయలేక ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి నెలలో రథసప్తమి, భీష్మఏకాదశి వంటి మంచి రోజుల్లో ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు ప్రారంభించారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒక ట్రాక్టరు మీడియం ఇసుక రూ.1600లు కాగా, ప్లాస్టింగ్ ఇసుక రూ.1,900 ఉండేది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ఉచితమే అయినప్పటికీ, ట్రాక్టరు రవాణా చార్జీలు, డ్రైవర్, ట్రాక్టరు మెయింటెనెన్స్ చార్జీలతో కలిపి ట్రాక్టర్ ఓనర్లు ఇసుకను విక్రయించే వారు. విజయనగరం పట్టణానికి నెల్లిమర్ల, గుర్ల, డెంకాడ, గజపతినగరం మండలాల పరిధిలోని పలు గ్రామాల నుంచి ఇసుక ట్రాక్టర్లు, లారీలపై వస్తోంది.

అమాంతం పెరిగిన ధర

ఇంటి నిర్మాణదారులకు ఇసుక అవసరాన్ని గుర్తించిన ట్రాక్టరు యాజమానులు అర్ధరాత్రి, వేకువజామున ఇసుకను పట్టణానికి తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మీడియం ఇసుక ధర ప్రస్తుతం రూ.2,700 కాగా, ప్లాస్టింగ్ ఇసుక రూ.3వేలు పైబడి ఉంది. ఇంతధర పెట్టి ఇసుక కొనుగోలు చేయలేని పరిస్థితిలో లబ్ధిదారులు ఉన్నారు.

ఇటుక ధర పైపైకి..

ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక ధర కూడా బాగా పెరిగింది. మార్చి నెలాఖరు నాటికి ఒక ట్రాక్టర్ లోడు (2వేలు ఇటుక) రూ.7,500 ఉండేది. ప్రస్తుతం రూ.10వేలకు పెరిగింది. విజయనగరం పట్టణానికి రామతీర్థాలు, నెల్లిమర్ల, జమ్ము, గుర్ల మండలంతో పాటు విశాఖ జిల్లా పద్మనాభం తదితర ప్రాంతాల నుంచి ఇటుక విజయనగరం వస్తోంది. వీటి ధర పెరిగిపోవడంతో అందరికీ ఇళ్ల పథకం కింద పట్టణంలో ఇళ్లు నిర్మిస్తున్న వారిపై ప్రభావం తీవ్రంగా పడింది.

ఇసుకపైనే చర్చ...

రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణా రంగారావు కలెక్టరేట్ ఆడిటోరియంలో గత నెల అందరికీ ఇళ్లు పథకంతో పాటు మండలాల పరిధిలోని గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఇసుక ధరపై ప్రధానంగా చర్చ జరిగింది. ఇసుక ఉచితమని ప్రభుత్వం చెబుతుంటే.. ఇష్టానుసారంగా రేట్లు పెట్టి విక్రయించడమేమిటన్న ప్రశ్న వచ్చింది. దీనిపై నిఘా పెంచి, ఇంటి నిర్మాణదారులకు తక్కువ ధరకే ఇసుక లభ్యమయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి రంగారావు అధికారులకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుకను తక్కువ ధరకు సరఫరా చేయించగలిగితే, విజయనగరం పట్టణంలో ఇసుక కొరత కొంతమేరైనా తగ్గే అవకాశం ఉంది. హౌసింగ్ అధికారులు అందించిన సమాచారం ప్రకారం అందరికీ ఇళ్లు పథకం కింద ఇసుక కొరత వల్ల 300 నుంచి 400 ఇళ్లు నిలిచిపోయినట్టు సమాచారం.



రోడ్డు పక్కన నిల్వ ఉంచిన ఇసుక

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- ఎమ్మెల్యే మీసాల గీత
- బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గీత, తదితరులు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో మున్సిపల్, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డులోని బీటీ రోడ్డు పనులకు ఆమెతో పాటు మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలోనే మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు కూడా మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మున్సిపల్ సాధారణ నిధులతో పాటు, 13, 14వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహలక్ష్మీ, టీడీపీ నాయకులు ఐవీపీరాజు, ఎస్ఎన్ఎం రాజు, సైలాడ త్రినాథ్, కనకల మురళీ మోహన్, మద్దాల ముత్యాలరావు, కర్రోతు నర్సింగరావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కళాశాల హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

విజయనగరం టౌన్:పట్టణంలోని బీసీ కళాశాల హాస్టల్‌ను విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత సోమవారం సందర్శించారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇక్కడి సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, కౌన్సిలర్లు ప్రసాదుల కనకమహలక్ష్మీ, రౌతు పద్మ ఉన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: రాక్షసి
శ్రీకృష్ణ	: కావేరి
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: నిన్ను కోరి
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: శమంతకమణి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద